## విషయ సూచిక


| | |
|---|---|
| సంపాదకీయం | 1 |
| జీహాద్ పవిత్ర ఖుర్ఆన్ సూక్తుల ఆధారముగా | 2 |
| హదీస్ | 3 |
| ప్రవచనములు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం | 4 |
| హ్రజత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ (రజి) ఉపదేశాలు: | 6 |
| హ్రజత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (రజి) ఉపదేశాలు: | 7 |
| హ్రజత్ ఖలీఫతుల్ మసీహు స్సాలీస్ (రహ) ఉపదేశాలు: | 8 |
| హ్రజత్ ఖలీఫతుల్ మసీహు ర్రాబేహ్ (రహ) ఉపదేశాలు: | 9 |
| హ్రజత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ (అయ్యద)ఉపదేశాలు: | 10 |
| హ్రజత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ ప్రసంగం (శాంతి సందస్సు) | 13 |
| ఆంగ్లేయ ప్రభుత్వంతో ఖడ్గపు జీహాద్ చేయక పోవడానికి గల కారణం: | 18 |
| జీహాద్ వాస్తవికత, పవిత్ర ఖుర్ఆన్ సూక్తుల ఆధారంతో (ఉపన్యాసం : నసీర్ అహ్మద్ ఆరీఫ్, ఖాదియాన్) | 26 |
| హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీహాద్ కబీర్ రూపంలో | 30 |


**శాంతికే ప్రపంచ దూత**

**హ్జ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్- జిందాబాద్.**

ఈ ప్రత్యేక బదర్ వార పత్రిక సంచిక కొరకు మన ప్రియతమ నాయకులు సయ్యిదినా హ్రజత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు "జీహద్ వాస్తవికత హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచన గవర్నమెంట్ అంగ్రేజి మరియు జీహాద్ ఆధారంగా" అనే శీర్షికను నామకరణం చేయుటకు అనుమతించారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ విశిష్ట కార్యకలాపాల నిర్వాహణ ఉన్నప్పటికి గత సంవత్సరము వలే ఈ సంవత్సరము కూడ బదర్ పాఠకుల కోసం ఎంతో విలువైన సందేశమును మరియు తమ శుభప్రదమైన స్వహస్తాల తో సంతకం చేసిన ఫోటోను పంపించారు. ఈ వార్త మనందరికి ఎంతో ప్రోత్సాహం, సంతోషం, ఆనందమును కల్గించుటకు కారణమగు చున్నది. హుజూర్ పుర్నూర్ అయ్యదహుల్లాహు తాలా మనపై చూపిన ఈ ప్రేమానురాగాలకు, కరుణకు ఎంతో విధేయతతో కృతజ్ఞులు తెల్పుచున్నాము. అంతేగాకా నిండు మనస్సుతో వారి కొరకు దుఆలు చేయుచున్నాము. **" అల్లాహుమ్మ అయ్యద్ ఇమామనా బి రూహిల్ ఖుదుస్, వ బారిక్‌లనా ఫి ఉమ్‌రిహి వ అమ్‌రిహి".**

ఇప్పుడు ఈ భవదీయుడు మీ ముందు పై శీర్షికనుద్దేశించి జీహాద్‌ను గూర్చి సంక్షిప్తముగా వివరించి ఈ ప్రత్యేక సంచిక శీర్షిక పేరుకు న్యాయము చేకూర్చుటకు ప్రయత్నించును.

జీహాద్‌ను మూడు రకాలుగా విభజించుకోవచ్చును. (1) జీహాదే అక్బర్. అనగా మనస్సును నియంత్రించుకుంటూ ఆత్మశుద్ధి చేసుకోవడం. (2) జీహాదే కబీర్. అనగా పవిత్ర ఖుర్ఆన్ బోధనలను అన్య మతస్థులకు పరిచయం చేస్తూ వారిని ఇస్లాం ధర్మము వైపు ఆహ్వానించడం. (3) జీహాదే అస్ఘర్. అనగా తమ ఆత్మరక్షణ కొరకు, తమ ధర్మరక్షణ కొరకు చేయునట్టి ఖడ్గపు యుద్ధాలు. ఈ యుద్ధాలు పరిస్థితులను బట్టి మారుతుంటాయి. కొన్ని ఈ సార్లు ఈ యుద్ధాలు ఆధారాలు, నిదర్శనాలు, మహిమల రూపంలో, మరి కొన్ని సార్లు తమపై చేయుచున్న ఆరోపణలను వ్యాసాల ద్వారా, రచనల ద్వారా, ప్రసంగాల ద్వారా, ఉపన్యాసాల ద్వారా కూడ చేయడం జరుగుతుంది. ఆయా కాల పరిస్థితులను బట్టి అందుకు అనుగుణముగా యుద్ధాలు చేస్తుంటారు.

జీహాదే అక్బర్, ఈ జీహాద్ అన్నిటికంటే గొప్పది. ఈ జీహాద్‌ను మనం చేయకుండా మిగిలిన రెండు జీహాద్‌లను వాటి హక్కులను నెరవేర్చుతూ కొనసాగించలేము. నేడు జీహాద్‌యే అస్ఘర్ అనగా ఖడ్గాలతో, తుపాకులతో చేయు యుద్ధం రద్దు చేయబడినది. కాని ఈ జీహాద్ అనుమతించబడిన సమయంలో సహబాలు రిజ్వానుల్లాహ్ అజ్మయీన్ ఈ జీహాద్‌తో పాటు జీహాద్ అక్బర్‌ను అనగా మనస్సును సంస్కరించుకొను జీహాద్‌ను ఎంతో విజయవంతముగా పూర్తిచేశారని చరిత్ర సాక్ష్యమిస్తుంది. కాన్ని అన్నింటికన్న గొప్ప జీహాద్ మనస్సును సంస్కరించుకోవడమే కావున దీనిని అన్ని వేళలో, అన్ని పరిస్థితులలో అమలు పరుచవచ్చును. దీని తరువాత ఇస్లాం మత ప్రచారంకు సంబంధించిన జీహాద్. ఈ జీహాద్ కూడ కొన్ని అనివార్య కారణాలు, పరిస్థితుల మినహా అన్ని వేళలో అమలు చేయవచ్చును. కాని ఖడ్గపు జీహాద్ మాత్రం కొన్ని ప్రత్యేక వేళలోనే అనుమతించబడుతుంది.

అల్లాహ్ తాలా నేటి కాలపు ఇమాం సయ్యిదినా హ్రజత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని గారిని మసీహ్ మౌవూద్ మరియు మహ్ది మౌవూద్‌గా విశ్వసించు భాగ్యమును మనకు కల్పించినందుకు మనం ఎంతో అదృష్టవంతులము. ఈ అరుదైన బహుమానం ముందు ప్రపంచ విలువైన బహుమానలన్నియే సాధారణమైనవే. ఈ బహుమానం ఫలితములో భాగంగానే అల్లాహ్ తాలా మనకు ఖిలాఫత్ వ్యవస్థ అనే మరొక అనుగ్రహాన్ని ప్రసాదించెను. ఈ అనుగ్రహం ద్వారా అల్లాహ్ తాలా ప్రపంచానికి ఐక్యత, కలసికట్టు విధానపు సుందర, ఆసక్తికర దృశ్యాలను చూపుతున్నాడు. మనం ఒకే చేతి సంజ్ఞతో కూర్చుంటు న్నాము, ఒకే చేతి సంజ్ఞతో నిల్చుంటున్నాము. ఈ అదృష్టమును మనం ఒక గౌరవంగా భావించుకోవలెను.

అహ్మదియ్య జమాఅత్ నేడు ప్రపంచంలో జీహాదే కబీర్‌ను చేస్తుంది. అనగా ఇస్లాం మత ప్రచారంను నిర్వహిస్తుంది. ఒకవైపు ఇస్లాం యొక్క ఆసక్తికర, ఆకర్షిత బోధనలను ప్రపంచానికి పరిచయం చేస్తూ మరొవైపు ఇస్లాంకు ఆపాదింస్తున్న ఖడ్గపు జీహాద్ పట్ల చెడు భావాలు కల్గిన మెదడులను కూడ శుభ్రం చేస్తూ వస్తుంది. అనగా ప్రజలలో ఉన్నటువంటి తప్పుడు భావాలను, అభిప్రాయాలను దూరం చేస్తూ, ఇస్లాం కేవలం తన అందమైన, శాంతి సామరస్యతలతో కూడిన బోధనల ద్వారానే ప్రపంచ నలుమూలలకు వ్యాపించింది కాని, ఖడ్గపు బలంతో కాదని ఆధారాలతో నిరూపిస్తుంది.

కావున ఈ సందర్భమున మనం ఒక ప్రత్యేక విషయంను మీ అందరికి తెలియజేయాలని నిశ్చయించుకున్నాము. నిజమైన ఇస్లాం రూపంను ప్రపంచ ప్రజలకు తెలియజేయుటలో, ప్రపంచ శాంతి స్థాపన కోసం నిర్వి ర్వామంగా కృషి చేయుటలో, ప్రయత్నించుటలో హ్రజత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారికి ప్రపంచం మొత్తంలో ఒక ప్రత్యేక స్థానము గలదు. వారు (అయ్య) ప్రపంచ శాంతి స్థాపన ఆవశ్యకతపై కొన్ని వందల ప్రసంగాలు చేశారు. ఆ ప్రసంగాలలో వారు ప్రపంచ శాంతి ఆవశ్యకతను గూర్చి పదే పదే ప్రస్తావిస్తూ, ఖుర్ఆన్, హదీస్ మరియు ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శప్రాయమైన జీవిత ఘట్టాలను వివరిస్తూ ఇస్లాం ధర్మము శాంతి సామరస్యతల స్థాపనకు నిలువేత్తు నిదర్శనమని, ఈ ధర్మానికి ఉగ్రవాదానికి ఎలాంటి సంబంధము లేదని నిరూపిస్తూ వస్తున్నారు. ఇస్లాం యొక్క స్వచ్ఛమైన రూపంను ప్రపంచం ముందుకు తీసుకరావడంలో, ఇస్లాంపై పడిన ఉగ్రవాద కళంకమును తూడ్చివేయుటలో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా ఒక ప్రత్యేక స్థానమును, గౌరవమును కల్గి ఉన్నారు. ఈ శీర్షికపై ప్రపంచములో ఉన్నటు వంటి గొప్ప గొప్ప పార్లమెంట్ భవనాలలో, ప్రముఖ శాఖల ప్రాంగణాలలో వారు (అయ్యద) ప్రసంగాలు చేశారు. అక్టోబర్ 22, 2007లో హుజూర్ గారు బ్రిటీష్ పార్లమెంట్ " ది హౌస్ ఆఫ్ కామన్ లండన్" లో ఈ శీర్షికపై మొదటిసారి ప్రసంగించారు. (35వ పేజిలో)

**అల్లాహ్ మార్గమునందు మీతో యుద్ధము చేసిన వారితో యుద్ధము చేయుము. కాని దౌర్జన్యము చేయకుడు. నిశ్చయముగా అల్లాహ్ దుర్జనులను ప్రేమించడు.**

**జీహాద్‌ను గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులు.**

✿ وَجَاهِدُوا فِي اللّٰهِ حَقَّ جِهَادِهٖ (الحج:79)

అనువాదం: అల్లాహ్ విషయములో అతని అధికారము మేరకు ప్రయత్నించుడు. (అల్‌హజ్:79)

✿ وَالَّذِيْنَ جَاهَدُوْا فِيْنَا لَنَهْدِيَنَّهُمْ سُبُلَنَا ۚ وَاِنَّ اللّٰهَ لَمَعَ الْمُحْسِنِيْنَ

అనువాదం: మా కొరకు ప్రయత్నించు వారికి మేము తప్పక మా మార్గముల వైపు మార్గదర్శనము చేయుదుము. నిశ్చయముగా అల్లాహ్ మేలు చేయువారితో నున్నాడు. (అల్ అన్కబూత్: 70)

✿ فَلَا تُطِعِ الْكٰفِرِيْنَ وَجَاهِدْهُمْ بِهٖ جِهَادًا كَبِيْرًا (الفرقان:53)

అనువాదం: కనుక అవిశ్వాసుల ననుసరించకుము. దీని (ఖుర్‌ఆన్) ద్వారా వారితో ఒక గొప్ప ధర్మ యుద్ధము చేయుము. (అల్ ఫుర్ఖాన్:53)

✿ اِنَّ الَّذِيْنَ اٰمَنُوْا وَهَاجَرُوْا وَجٰهَدُوْا بِاَمْوَالِهِمْ وَاَنْفُسِهِمْ فِيْ سَبِيْلِ اللّٰهِ وَالَّذِيْنَ اٰوَوْا وَّنَصَرُوْٓا اُولٰٓئِكَ بَعْضُهُمْ اَوْلِيَآءُ بَعْضٍ (الانفال:73)

అనువాదం: విశ్వాసమును అవలంభించిన వారు, ప్రస్థానము చేసినవారు, తమ సంపత్తి, ప్రాణాలతో అల్లాహ్ మార్గములో యుద్ధములు చేసిన వారు, (వారికి) శరణమిచ్చి సహాయం చేసినవారు, వీరిలోనే కొందరు కొందరికి మిత్రులు. (అన్‌ఫాల్:73)

✿ اُذِنَ لِلَّذِيْنَ يُقٰتَلُوْنَ بِاَنَّهُمْ ظُلِمُوْا ۚ وَاِنَّ اللّٰهَ عَلٰى نَصْرِهِمْ لَقَدِيْرٌ ○ الَّذِيْنَ اُخْرِجُوْا مِنْ دِيَارِهِمْ بِغَيْرِ حَقٍّ اِلَّآ اَنْ يَّقُوْلُوْا رَبُّنَا اللّٰهُ ۚ وَلَوْلَا دَفْعُ اللّٰهِ النَّاسَ بَعْضَهُمْ بِبَعْضٍ لَّهُدِّمَتْ صَوَامِعُ وَبِيَعٌ وَّصَلَوٰتٌ وَّمَسٰجِدُ يُذْكَرُ فِيْهَا اسْمُ اللّٰهِ كَثِيْرًا ۚ وَلَيَنْصُرَنَّ اللّٰهُ مَنْ يَّنْصُرُهٗ ۚ اِنَّ اللّٰهَ لَقَوِيٌّ عَزِيْزٌ ○ (الحج:40-41)

అనువాదం: యుద్ధమునకు గురి చేయబడుచున్న వారికి (యుద్ధమునకు) అనుమతించ బడుచున్నది. ఎందుకనగా వారికి అన్యాయము చేయబడెను. నిశ్చయముగా అల్లాహ్ వారి సహాయమునకు పూర్తి అధికారము గలవాడు.○ వారు కేవలం అల్లాహ్ మా ప్రభువు అని అన్నందులకు వారిని వారి గృహాల నుండి అన్యాయముగా వెడల గొట్టబడెను. వారిలో కొందరిని ఇతర కొందరితో అల్లాహ్ వైపు నుండి ఢీకొనునట్లు చేయకుండినచో, సన్యాస గృహాలు, చర్చీలు, యూదుల ఆరాధనా మందిరములు, మస్జిద్‌లు తరచుగా అల్లాహ్ నామమును స్తుతించునవి నాశనము చేయబడి యుండేవి. నిశ్చయముగా అల్లాహ్ అతనికి సహాయము చేయువానికి తప్పక సహాయము చేయును. నిశ్చయముగా అల్లాహ్ గొప్ప బలవంతుడు, సర్వశక్తివంతుడు. (అల్ హజ్:40-41)

✿ لَآ اِكْرَاهَ فِي الدِّيْنِ ۙ قَدْ تَّبَيَّنَ الرُّشْدُ مِنَ الْغَيِّ ۚ فَمَنْ يَّكْفُرْ بِالطَّاغُوْتِ وَيُؤْمِنْۢ بِاللّٰهِ فَقَدِ اسْتَمْسَكَ بِالْعُرْوَةِ الْوُثْقٰى ۚ لَا انْفِصَامَ لَهَا ۚ وَاللّٰهُ سَمِيْعٌ عَلِيْمٌ ○ (البقرة:257)

అనువాదం: మతములో ఎట్టి నిర్భంధము ఉండరాదు. నిశ్చయముగా దోషము నుండి విడవడి గుణము స్పష్టముగా కనిపించుచున్నది. దుర్వినీతుల మాటలకు లోబడని వాడు, అల్లాహ్ యందు విశ్వాసమున్న వాడు నిశ్చయముగా వీడని గట్టి పట్టు పట్టుకొన్నవాడు. అల్లాహ్ సర్వ శ్రావణ సమర్థుడు, సర్వజ్ఞుడు. (బఖ్రహ్:257)

కోరినవాడు విశ్వసించవచ్చును. కోరిన వాడు నిరాకరించవచ్చును.

✿ وَقُلِ الْحَقُّ مِنْ رَّبِّكُمْ ۚ فَمَنْ شَآءَ فَلْيُؤْمِنْ وَّمَنْ شَآءَ فَلْيَكْفُرْ (الكهف:30)

అనువాదం: ఇదియనునుము. " మీ ప్రభువు వైపు నుండి యున్నచో అదే సత్యమైనది. కనుక కోరినవాడు విశ్వసించవచ్చును. కోరిన వాడు నిరాకరించవచ్చును." (కహఫ్ : 30)

**అల్లాహ్ మార్గమునందు యుద్ధము చేయుము, దౌర్జన్యము చేయకుడు.**

✿ وَقَاتِلُوْا فِيْ سَبِيْلِ اللّٰهِ الَّذِيْنَ يُقَاتِلُوْنَكُمْ وَلَا تَعْتَدُوْا ۚ اِنَّ اللّٰهَ لَا يُحِبُّ الْمُعْتَدِيْنَ (البقرة:191)

అనువాదం: అల్లాహ్ మార్గమునందు మీతో యుద్ధము చేసిన వారితో యుద్ధము చేయుము. కాని దౌర్జన్యము చేయకుడు. నిశ్చయముగా అల్లాహ్ దుర్జనులను ప్రేమించడు. (బఖ్రహ్:191)

✿ وَاقْتُلُوْهُمْ حَيْثُ ثَقِفْتُمُوْهُمْ وَاَخْرِجُوْهُمْ مِّنْ حَيْثُ اَخْرَجُوْكُمْ وَالْفِتْنَةُ اَشَدُّ مِنَ الْقَتْلِ ۚ وَلَا تُقٰتِلُوْهُمْ عِنْدَ الْمَسْجِدِ الْحَرَامِ حَتّٰى يُقٰتِلُوْكُمْ فِيْهِ ۚ فَاِنْ قٰتَلُوْكُمْ فَاقْتُلُوْهُمْ ۚ كَذٰلِكَ جَزَآءُ الْكٰفِرِيْنَ ○ فَاِنِ انْتَهَوْا فَاِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ○ (البقرة:191-192)

అనువాదం: (అన్యాయ యుద్ధమునకు తలపడిన వారు) మీకెక్కడ కనిపించినను వారిని హతమార్చుడు. మిమ్ము వెడల గొట్టిన ప్రదేశము నుండి వారిని మీరు కూడ వెడల గొట్టుడు. పీడనము హననము కంటెను నికృష్టము. పవిత్ర మస్జిద్ వద్ద వారు మీతో యుద్ధమునకు తలపడునంత వరకు మీరు వారితో యుద్ధము చేయకుడు. అప్పటికిని వారు యుద్ధము చేసినచో మీరు కూడ వారితో యుద్ధము చేయుడు. అవిశ్వాసుల ప్రతిఫలమిటులనే ఉండును.○ వారు (ఈ దుష్కృత్యమును) మానుకొనినచో నిశ్చయముగా అల్లాహ్ క్షమాగుణ ప్రపూర్ణుడు, కారుణ్యమూర్తి. (బఖ్రహ్: 192-193)

✿ وَقٰتِلُوْهُمْ حَتّٰى لَا تَكُوْنَ فِتْنَةٌ وَّيَكُوْنَ الدِّيْنُ لِلّٰهِ ۚ فَاِنِ انْتَهَوْا فَلَا عُدْوَانَ اِلَّا عَلَى الظّٰلِمِيْنَ (البقرة:194)

అనువాదం: పీడనము నశించు వరకు, మతము అల్లాహ్ పరమవునంత వరకు వారితో యుద్ధము చేయుచుండుడు. వారు మానుకొనినచో దుర్జనులకు తప్ప ఎవడితో దౌర్జన్యముతో వ్యవహరించరాదు. (బఖ్రహ్: 194)

**యుద్ధములో శత్రువులతో కూడ న్యాయబద్ధముగా వ్యవహరించవలెను.**

✿ يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُوْنُوْا قَوّٰمِيْنَ لِلّٰهِ شُهَدَآءَ بِالْقِسْطِ ۚ وَلَا يَجْرِمَنَّكُمْ شَنَاٰنُ قَوْمٍ عَلٰٓى اَلَّا تَعْدِلُوْا ۚ اِعْدِلُوْا ۚ هُوَ اَقْرَبُ لِلتَّقْوٰى ۚ وَاتَّقُوا اللّٰهَ ۚ اِنَّ اللّٰهَ خَبِيْرٌۢ بِمَا تَعْمَلُوْنَ (المائدة:9)

అనువాదం: ఓ విశ్వాసులారా! అల్లాహ్ ఆశయము కొరకు ధృఢముగా నిలువుడు. న్యాయము కొరకు సాక్షులైయుండుడు. ఒక జాతి పట్ల మీకు యున్న శత్రుత్వము వలన దానికి మీరు అన్యాయము చేయకుందురు గాక!. న్యాయము చేయుడు. అది ధర్మమునకు అత్యంత సమీపము. అల్లాహ్‌కు భయపడుడు. నిశ్చయముగా మీరు చేయునదంతయు అల్లాహ్‌కు విదితమే. (మాయెదహ్: 9)

**ఓ ప్రజలారా! శత్రువులతో యుద్ధము చేయాలని ఆశించకుము. అల్లాహ్ తాలాతో యోగక్షేమాల కోసం దుఆలు చేసుకొనుడు. అయినా కూడ శత్రువులతో యుద్ధము చేయవలసి వచ్చినచో సహనం, ఓర్పును ప్రదర్శించుము.**

**జిహాద్‌ను గూర్చి సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం శుభప్రద ఉపదేశములు**

۞ عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ مَا ضَرَبَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ شَيْئًا قَطُّ بِيَدِهِ وَلَا امْرَأَةً وَلَا خَادِمًا إِلَّا أَنْ يُجَاهِدَ فِي سَبِيلِ اللهِ وَمَا نِيلَ مِنْهُ شَيْءٌ قَطُّ فَيَنْتَقِمَ مِنْ صَاحِبِهِ إِلَّا أَنْ يُنْتَهَكَ شَيْءٌ مِنْ مَحَارِمِ اللهِ فَيَنْتَقِمَ لِلّٰهِ عَزَّ وَجَلَّ. (مسلم، کتاب الفضائل، باب مباعدتہ للآثام واختیارہ من المباح)

అనువాదం: హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎన్నడు ఎవరిని హతమార్చలేదు. ఏ మహిళను గాని, ఏ బానిసను గాని. కాని వారు (స) దైవ మార్గములో చాలా వరకు పోరాడిరి. ఎవరైన వారి(స)కి ఇబ్బంది కల్గించినను వారు (స) ఏనాడు ఎవరితోను ప్రతీకారం తీర్చుకోలేదు. కాని అల్లాహ్ వైభవమునకు భంగం కల్గించిన, అవమానించిన వారితో కేవలం అల్లాహ్ కొరకు వారు(స) ప్రతీకారం తీర్చుకునేవారు.

۞ عَنْ عَبْدِ اللهِ بْنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ سَأَلْتُ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: أَيُّ الْعَمَلِ أَحَبُّ إِلَى اللهِ تَعَالَى؟ قَالَ: اَلصَّلٰوةُ عَلٰى وَقْتِهَا: قُلْتُ ثُمَّ أَيٌّ؟ قَالَ: بِرُّ الْوَالِدَيْنِ. قُلْتُ: ثُمَّ أَيٌّ؟ قَالَ: اَلْجِهَادُ فِي سَبِيلِ اللهِ.

అనువాదం: హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. నేను ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను " ఏ సత్కార్యము అల్లాహ్‌కు ప్రీతికరమైనది" అని ప్రశ్నించాను. అందుకు హుజూర్ (స) " నమాజ్ సల్పుము" అని సమాధానమిచ్చిరి. "దాని తరువాత ఏ సత్కార్యము?" అని మరల నేను ప్రశ్నించగా, హుజూర్ (స) " తల్లి దండ్రులతో మర్యాదగా వ్యవహరించుము" అని సమాధాన మిచ్చిరి. " దాని తరువాత ఏ సత్కార్యము? " అని మరల ప్రశ్నించగా , హుజూర్ (స) " దైవ మార్గములో జిహాద్ చేయుట.'' అని సమాధాన మిచ్చిరి. అనగా దేవుని ధర్మమును వ్యాపింపజేయుటకు పూర్తి స్థాయిలో ప్రయత్నించుట.

۞ عَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: جَاهِدُوا الْمُشْرِكِينَ بِأَمْوَالِكُمْ وَأَنْفُسِكُمْ وَأَلْسِنَتِكُمْ.

అనువాదం: హజ్రత్ అనస్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. " అన్యారాధులతో తమ సంపదతో, తమ ప్రాణాలతో, తమ వాక్కులతో జిహాద్ చేయుము." అని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిరి.

۞ عَنْ مُعَاذٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: اَلْغَزْوُ غَزْوَانِ فَأَمَّا مَنِ ابْتَغَى وَجْهَ اللهِ وَأَطَاعَ الْإِمَامَ وَأَنْفَقَ الْكَرِيمَةَ وَيَاسَرَ الشَّرِيكَ وَاجْتَنَبَ الْفَسَادَ فَإِنَّ نَوْمَهُ وَنَبْهَهُ أَجْرٌ كُلُّهُ وَأَمَّا مَنْ غَزَا فَخْرًا وَرِيَاءً وَسُمْعَةً وَعَصَى الْإِمَامَ وَأَفْسَدَ فِي الْأَرْضِ فَإِنَّهُ لَمْ يَرْجِعْ بِالْكَفَافِ.

అనువాదం: హజ్రత్ మఅజ్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి. " జిహాద్ మరియు యుద్ధములో రెండు రకాల వ్యక్తులు పాల్గొంటారు. మొదటి రకం ఎవరనగా, దేవుని ప్రీతి కొరకు జిహాద్ చేయువారు, ఇమాం పట్ల విధేయత ప్రదర్శించువారు, తమ శ్రేష్ఠమైన సంపదను దైవమార్గములో ఖర్చు చేయువారు, తమ తోటివారితో సున్నితముగా వ్యవహరించు వారు, తగాదాలు, అలజడుల నుండి దూరముండు వారు. ఇలాంటి వారు పడుకున్నను, మేల్కొన్నను వారికి పుణ్యము లభించును. రెండవ రకం వారు ఎవరనగా, పేరు ప్రతిష్ఠల కొరకు, గొప్పతనంను చాటుకోవడం కొరకు జిహాద్‌లో పాల్గొనువారు, ఇమాం పట్ల అవిధేయత ప్రదర్శించువారు, భూమిపైన అల్లర్లు, అలజడులు సృష్టించువారు, ఇలాంటి వారు దురదృష్టవంతులు, దరిద్రులు. వీరికి ఎలాంటి ప్రతిఫలం లభించదు.

۞ عَنْ عَبْدِ اللهِ بْنِ أَوْفَى رَضِيَ اللهُ عَنْهُمَا أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فِي بَعْضِ أَيَّامِهِ الَّتِي لَقِيَ فِيهَا الْعَدُوَّ يَنْتَظِرُ حَتَّى إِذَا مَالَتِ الشَّمْسُ قَامَ فِيهِمْ

فَقَالَ: يَا أَيُّهَا النَّاسُ لَا تَتَمَنَّوْا لِقَاءَ الْعَدُوِّ، وَاسْأَلُوا اللهَ الْعَافِيَةَ، فَإِذَا لَقِيتُمُوهُمْ فَاصْبِرُوا، وَاعْلَمُوا أَنَّ الْجَنَّةَ تَحْتَ ظِلَالِ السُّيُوفِ. ثُمَّ قَالَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: اَللّٰهُمَّ مُنْزِلَ الْكِتَابِ وَمُجْرِيَ السَّحَابِ، وَهَازِمَ الْأَحْزَابِ اهْزِمْهُمْ وَانْصُرْنَا عَلَيْهِمْ. (مسلم، کتاب الجہاد والسیر)

అనువాదం: హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అవ్‌ఫా (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. శత్రువులతో యుద్ధము చేయుచున్న రోజులలో ఒకరోజు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సూర్యుడు అస్తమించు వరకు ఎదురుచూసి, ఆ తరువాత నిలబడి ఇట్లు హితోపదేశం చేసిరి. ఓ ప్రజలారా! శత్రువులతో యుద్ధము చేయాలని ఆశించకుము. అల్లాహ్ తాలాతో యోగక్షేమాల కోసం దుఆలు చేసుకొనుడు. అయినా కూడ శత్రువులతో యుద్ధము చేయవలసి వచ్చినచో సహనం, ఓర్పును ప్రదర్శించుము. ఖడ్గముల నీడలో స్వర్గము యున్నదని తెలుసుకొనుము. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు దుఆ చేసిరి. ఓ అల్లాహ్! నీవు శాసనాలను అవతరింపజేయు వాడవు, మేఘాలను నడుపించు వాడవు, శత్రుసమూహాన్ని నాశనం చేయువాడవు, కావున మా శత్రువులకు ఓటమిని చేకూర్చి, మాకు విజయమును అనుగ్రహించుము.

۞ عَنْ أَبِي سَعِيدٍ الْخُدْرِيِّ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: أَفْضَلُ الْجِهَادِ كَلِمَةُ عَدْلٍ عِنْدَ سُلْطَانٍ جَائِرٍ. (ترمذی۔ کتاب الفتن)

అనువాదం: హజ్రత్ అబూ సయీద్ ఖుద్రి (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి. " దౌర్జన్యపు రాజు ముందు సత్యము,న్యాయమును పలుకుట శ్రేష్ఠమైన జిహాద్ అనబడును."

۞ عَنِ ابْنِ مَسْعُودٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: مَا مِنْ نَبِيٍّ بَعَثَهُ اللهُ فِي أُمَّةٍ قَبْلِي إِلَّا كَانَ لَهُ مِنْ أُمَّتِهِ حَوَارِيُّونَ وَأَصْحَابٌ يَأْخُذُونَ بِسُنَّتِهِ وَيَقْتَدُونَ بِأَمْرِهِ ثُمَّ إِنَّهَا تَخْلُفُ مِنْ بَعْدِهِمْ خُلُوفٌ يَقُولُونَ مَا لَا يَفْعَلُونَ وَيَفْعَلُونَ مَا لَا يُؤْمَرُونَ فَمَنْ جَاهَدَهُمْ بِيَدِهِ فَهُوَ مُؤْمِنٌ وَمَنْ جَاهَدَهُمْ بِلِسَانِهِ فَهُوَ مُؤْمِنٌ وَمَنْ جَاهَدَهُمْ بِقَلْبِهِ فَهُوَ مُؤْمِنٌ وَلَيْسَ وَرَاءَ ذٰلِكَ مِنَ الْإِيمَانِ حَبَّةُ خَرْدَلٍ. (مسلم، کتاب الایمان)

అనువాదం: హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి. నా కన్న పూర్వం అల్లాహ్ తాలా అవతరింపజేసిన ప్రవక్తలందరికి కొందరు స్వచ్ఛమైన మిత్రులను అనుగ్రహించెను. వారు వారి ప్రవక్తల విధివిధానాల ప్రకారం నడుచుకునేవారు, సంపూర్ణముగా వారిని అనుసరించేవారు. వారు మృతి చెందిన తరువాత కొందరు అభాగ్యులు జన్మించారు, వారు స్వయముగా పాటించని వాటిని పాటించమనేవారు, వారికి అనుమతించని విషయాలను ఆచరించమని ఆదేశించేవారు. కావున ఇలాంటి వారు ఎదురు పడినప్పుడు వారితో చేతుల ద్వారా జిహాద్ చేయువారు స్వచ్ఛమైన విశ్వాసులనబడుదురు, వారితో మాటల ద్వారా జిహాద్ చేయువారు విశ్వాసులనబడుదురు, మనస్సు ద్వారా జిహాద్ చేయువారు అనగా దానిని తప్పుగా భావించువారు కూడ విశ్వాసులనబడుదురు. చివరికి ఇలా కూడ చేయకున్నచో వారి మనస్సులో కొంచం కూడ విశ్వాసం లేదని అర్థం.

(5వ పేజి లో చదువుము)

**ఇస్లాం తన ధర్మమును బలవంతముగా వ్యాపింప జేయుటకు ఖడ్గమును ఉపయోగించినది చేయు ఆరోపణ నిరాధార మైనది, సిగ్గుచేటైనది. పవిత్ర ఖుర్‌ఆన్, హదీస్, చారిత్రాత్మక గ్రంథాలను నిష్పక్ష పాతముగా అధ్యాయణం చేయకుండా కేవలం అబద్ధము, ఆరోపణలను ఆధారము చేసుకొని అధ్యాయణం చేసుకున్న వ్యక్తులే ఇలాంటి ఆరోపణలు చేశారు.**

## ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

" ఇస్లాం ధర్మము ఏనాడు దౌర్జన్యమును బోధించలేదు. ఒకవేళ పవిత్ర ఖుర్‌ఆన్, హదీస్ గ్రంథాలన్నింటిని, చారిత్రాత్మక పుస్తకాలన్నింటిని శ్రద్ధతో అధ్యాయనం చేసినచో, సాధ్యమైనంత వరకు మానవుడు ఆయా గ్రంథాలన్నింటి సారంను గ్రహిస్తూ పఠించి లేదా మనస్సును హత్తుకునేలా ఆ ఘట్టాలను ఆలకించి తమ సాయశక్తుల పూర్తి పరిజ్ఞాన మును పొందినచో, ఇస్లాం తన ధర్మమును బలవంతముగా వ్యాపింప జేయుటకు ఖడ్గమును ఉపయోగించినది చేయు ఆరోపణ నిరాధార మైనది, సిగ్గుచేటైనది. అని ఖచ్చితముగా నమ్మకప్రాయముగా తెలుస్తుంది. పవిత్ర ఖుర్‌ఆన్, హదీస్, చారిత్రాత్మక గ్రంథాలను నిష్పక్ష పాతముగా అధ్యాయణం చేయకుండా కేవలం అబద్ధము, ఆరోపణలను ఆధారము చేసుకొని అధ్యాయణం చేసుకున్న వ్యక్తులే ఇలాంటి ఆరోపణలు చేశారు. కాని నేను గ్రహించినదేమనగా, ఆకలి దప్పికలతో ఉన్నటువంటి సత్యాన్వేషకులు ఈ ఆరోపణల వాస్తవాన్ని గ్రహించే సమయం చాలా దగ్గరిలోనే ఉంది. لَآ إِكْرَاهَ فِي الدِّينِ అనగా ధర్మమును స్వీకరించుటలో బలవంతానికి ఏ విధమైన అనుమతిలేదని ఎంతో స్పష్టముగా పవిత్ర ఖుర్‌ఆన్ గ్రంథములో బోధించినట్టి ధర్మమునా మనం దౌర్జన్యపూరిత ధర్మమని ప్రచారం చేస్తున్నది?. దుష్టత్వము నుండి దూరముండండి, సహనంను పాటించండి అని 13 సంవత్సరాల పాటు మక్కా నగరంలో తమ మిత్రులకు ఉపదేశించినట్టి ఆ మహనీయ ప్రవక్తపై ఒత్తిడి చేశాడని మనం ఆరోపణలు చేయవచ్చునా?. హాఁ శత్రువుల ఆగడాలు హద్దులు మీరి, ఇస్లాం ధర్మమును అంతమొందించాలని జాతులన్ని ప్రయత్నించినప్పుడు ఖడ్గం చేతబట్టిన వారు ఖడ్గానికే బలి అవ్వాలని దేవుని పౌరుషం ఆపేక్షించింది. అంతేగాని పవిత్ర ఖుర్‌ఆన్ ఎక్కడ కూడ బలవంతం చేయమని బోధించలేదు. ఒకవేళ బలవంతపు బోధనలే ఉన్నచో ఆ బలవంతపు బోధనల వలన మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు పరీక్షా సమయంలో స్వచ్ఛమైన విశ్వాసుల వలే నిజాయితిని చూపేవారు కాదు. కాని మనప్రియతమ నాయకులు, మార్గదర్శకులు సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల వినమ్రత ఎంత గొప్పదనగా దానిని ప్రత్యేకముగా చెప్పవలసిన అవసరం లేదు. వారి నిజాయితి, వినమ్రతలు మరే ఇతర జాతుల వారిలో కూడ కనిపించనంత స్థాయిలో ఉన్న విషయం ఇతరులకు తెలియనిది కాదు. ఆ విధేయభరిత జాతి ఖడ్గముల ముందు కూడ తమ స్వచ్ఛతను, విధేయతను విడనాడలేదు. పైగా విశ్వాసపు తేజస్సుతో మానవజాతి హృదయము, మనస్సు ప్రకాశించనంత వరకు ప్రదర్శించని స్వచ్ఛతను మహోన్నతులు, పవిత్రులైన తమ ప్రవక్త సాన్నిహిత్యం వలన వారు ప్రదర్శించి చూపారు. మొత్తానికి ఇస్లాంకు బలవంతపు చర్యకు ఎలాంటి సంబంధం లేదు. ఇస్లామీయ యుద్ధాలు ఈ మూడు రకాల నుండి వేరుగా లేవు. 1) ఎదుర్కొను రూపంలో. అనగా తమ రక్షణ కొరకు, స్వయం ప్రతిపత్తి కొరకు చేయు యుద్ధాలు. 2) శిక్షరూపంలో. అనగా రక్తపాతానికి బదులుగా రక్తపాతం. 3) స్వతంత్రమును ఆపాధించు రూపంలో. అనగా ఇస్లాంను స్వీకరించినందుకు హత్యలు చేయుచున్న వారి బలాన్ని అంతం చేయడం కొరకు. కావున ఒక వ్యక్తిని భయభ్రాంతులకు గురి చేసి లేదా ఒత్తిడి తెచ్చి ఇస్లాంలో చేర్చుకొనుము అని ఏ పరిస్థితులలో కూడ ఇస్లాం అనుమతి నివ్వనప్పుడు ఒక రక్తపాతంను సృష్టించు మహ్ది కొరకుగాని లేదా మసీహ్ కొరకు గాని ఎదురు చూడడం నిజానికి దుశ్చర్య, దుర్మార్గమే అవుతుంది. ఎందుకనగా పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలకు విరుద్ధముగా ఒక వ్యక్తి ప్రపంచములో అవతరించి ఖడ్గమును చూపుతూ ప్రజలను ముసల్మానులను చేయడం ఏ విధముగాను సాధ్యం కాదు. ఇది అర్థం చేసుకోలేని విషయమేమి కాదు. దీనిని అర్థం చేసుకోవడం ఏ మాత్రం కష్టం కాదు. కాని అజ్ఞాన ప్రజలను మానసిక కోరికలు ఈ అభిమతం వైపు మళ్ళించాయి. అందుకు కారణం మహ్ది చేయు యుద్ధాల వలన వారికి దాచిపెట్టుకోలేనన్ని సిరి సంపదలు లభిస్తాయని అనేకమంది మౌల్వీలు భావించుకోవడం వలన ఈ తప్పిదం జరిగింది. నేటి కాలంలో ఈ దేశంలో ఉన్న మౌల్వీల ఆర్థిక పరిస్థితులు చాలా దీనముగా ఉన్నాయి. కావున వీరి ద్వారానే వారి మనోవాంచలు నెరవేరుతాయని భావించి నందువలనే వారు ఇలాంటి రక్తపాతంను సృష్టించు మహ్ది కొరకు రాత్రింభవళ్ళు ఎదురు చూస్తున్నారు. అందుకే ఇలాంటి మహ్ది ఆగమనంను తిరస్కరించి వారికి ఆ మౌల్వీలు శత్రువులుగా మారుచున్నారు. వెంటనే అట్టివారిని కాఫిర్లు అని నిర్ధారించి, ఇస్లాం పరిదిలో నుండి వెలివేయబడినవారని భావిస్తారు. ఈ కారణాల వలనే నేను కూడ వారి దృష్టిలో అవిశ్వాసుడనే. ఎందుకనగా నేను కూడ అలాంటి రక్తపాతంను సృష్టించు మహ్ది మసీహ్‌ల ఆగమనం పట్ల అభిమతంను కల్గిలేను. పైగా ఇలాంటి అర్థరహిత అభిమతాలను నేను అయిష్టపడుతాను, ద్వేషిస్తాను. వారి సిద్ధాంతమును అనగా కల్పిత మహ్ది మరియు మసీహ్‌ల ఆగమనంను తిరస్కరించినందుకే వారు నన్ను అవిశ్వాసుడిగా భావించడం లేదు. ఇదే కాకుండా ఇంజీల్ మరియు ఖుర్‌ఆన్‌లో పేర్కొనబడిన శుభవార్తల అనుసారం, హదీస్‌లలో చేయబడిన వాగ్దానాల అనుసారం ఎలాంటి ఆయుధాలు, ఖడ్గాలు లేకుండా అవతరించు నిజమైన, నిర్ధిష్టమైన మసీహ్ మౌవూద్ మరియు మహ్ది మౌవూద్‌ను నేనే అని అల్లాహ్ తాలా నుండి దైవవాణిని పొంది ప్రకటించడం కూడ మరొక కారణం. కావున రూపాంతరం లేని, అత్యంత పవిత్రుడు, అతి శాంతియుతుడు, కరుణా ప్రపూర్ణుడు, నిశితన్యాయబద్ధుడు, నిజమైన, అనాధిగా కొనసాగుచున్న దైవం వైపు మృదువుగా, సున్నితత్వం, ఓర్పు, సహనంలతో అహ్వానించమని నన్ను ఆదేశించడమైనది. "

**(మసీహ్ హిందుస్తాన్ మే, రూహాని ఖజాయిన్ 15, పుట 11)**

రక్తపాతంను సృష్టించు మహ్ది మరియు మసీహ్‌ల పట్ల గల అభిమతం ఇస్లామీయులలోని కొందరి, వహాబి అని పిలువబడే అహ్లె హదీస్ వర్గీయులలో కొందరి గుణగణాలపై, ప్రవర్తనలపై చాలా చెడు ప్రభావంను చూపుతుంది. ఈ చెడు ప్రభావం వలన వారు ఇతర జాతులతో సద్భావన, సామరస్యత, న్యాసముగా ఉండలేక పోవుచున్నారు. అంతేగాకా మరే ఇతర ప్రభుత్వాల పట్ల వారు స్వచ్ఛమైన, సంపూర్ణమైన వినయ విధేయతలను చూపలేక పోవుచున్నారు. ఇతర జాతుల వారిని బలవంతముగా లేదా ఆలోచన రహితముగా ఇస్లాంను స్వీకరించమని లేనిచో హతమార్చబడును అనే సిద్ధాంతము ఇచట అభ్యంతరకమైనదని ప్రతీ వివేక వంతుడు గ్రహించగలడు. అంతేగాకుండా ఒక వ్యక్తి ఒక ధర్మము యొక్క సత్యతను తెలుసుకోకుండానే, దాని పవిత్ర బోధనలు, విశిష్టతలను గ్రహించకుండానే కేవలం బలవంతముగా, అయిష్టముగా హత్యచేయుదుమనే భయాన్ని కల్పించి అతనిని తన ధర్మములోకి చేర్చుకోవడం ఎంతో దుర్మార్గపు విధానం అనబడుతుందని ప్రతి ఒక్కరి విజ్ఞత చాలా సులువుగా అర్థం చేసుకుంటుంది. ఇలాంటి విధానాల వలన ఆ ధర్మము అభివృద్ధి చెందకపోగా, అందుకు భిన్నముగా ప్రతి వ్యతిరేకుడికి ఆరోపణచేయు

అవకాశంను కల్పించి నష్టపరుతుంది. కావున ఇలాంటి విధానాల వలన వెలువడు అంతిమ ఫలితము మానవజాతిలో సానుభూతియే కరుమరుగు అవుతుంది. మానవత్వానికే తల మానికమైన కరుణా, న్యాయ బద్ధతలు పూర్తిగా కనుమరుగు అవుతాయి. ఫలితముగా కుట్రలు, కుతంత్రాలకు పునాదులు పడుతాయి. రాక్షసతత్వం మిగిలి పోతుంది. ఆనవాళ్ళు కూడ కనిపించనంతగా సద్గుణాలు కనుమ రుగవును. ఈ సిద్ధాంతాలు వాగ్వివాదము తరువాత పట్టుకొను నట్టి దైవానికి చెందినవి కావని బహిర్గతమవుచున్నాయి."
**(మసీహ్ హిందుస్తాన్‌మే, రూహానీ ఖజాయిన్ సంపుటి 15, పుట 7).**

### ఇది ఆత్మశుద్ధి ఉదాహరణలను కనబర్చు కాలము:-

మనం ఉన్నటువంటి ఈ కాలంలో బాహ్య యుద్ధాల ఫలితాలను చూపవలసిన అవసరం, ఆవశ్యకత ఏమాత్రం లేదు. కేవలం మనం మన అంతరంగిక శుద్ధి ఉదాహరణలను నెలకొల్పుచు, ఆధ్యాత్మిక విశిష్టతలను ప్రదర్శించవలని యున్నది. ఎందుకనగా నేడు నాస్తికత్వమును, భక్తిరహిత్యమును వ్యాపింప జేయుటకు అనేక సాధానాలను, మాధ్యమాలను కనుగొన్నారు. అందుకే వాటిని ఎదుర్కోవడానికి వాటికి తగిన సాధనములనే ఉపయోగించవలెను. ఎందుకనగా ఇది శాంతి, సామరస్యతల కాలము. మనకు అన్ని రకాల స్వేచ్ఛ, స్వాతంత్ర్యములు గలవు. ప్రతి వ్యక్తి ఎంతో స్వతంత్రముగా తన ధర్మమును గూర్చి ప్రచారం చేసుకోవచ్చును, ధర్మమును వ్యాపింప జేసుకోవచ్చును, ధర్మ సిద్ధాంతాలను అనుసరించవచ్చును. ఇక నిజమైన శాంతికి ప్రతీకైన ఇస్లాం ధర్మము, ఒక విధముగా చెప్పదలచినచో నిజమైన శాంతి, సామరస్యమును, సౌభ్రాతృత్వమును విస్తరింప జేయునదే ఇస్లాం ధర్మము. అలాంటి ఇస్లాం ధర్మము ఇలాంటి స్వేచ్ఛ, స్వాతంత్రము గల కాలములో దాని పూర్వ ఆదర్శములను చూపించాలని ఎందుకు ఆశించదు?. కావున నేటి కాలంలో కేవలం ఈ రెండవ ఆదర్శమునే చూపవలసిన ఆవశ్యకత గలదు. అనగా కృషితో కూడిన ధార్మికత. ఎందుకనగా

کہ حلوا چو یکبار خوردند و بس

### నేటి కాలంలో జీహాద్:-

మరొక విషయమేమనగా, మన పూర్వికుల ఉదాహరణలను ప్రదర్శించునప్పుడు ఒక విషయంలో జాగ్రత వహించాలి. అనగా ఆ కాలంలో ధైర్యాన్ని ప్రదర్శించడం కూడ ఒక లక్ష్యముగానే ఉండేది. ఆ సమయంలో ఆ ప్రపంచానికి దానినే అన్నిటికంటే ఇష్టమైనది ప్రీతికరమైన విశిష్టతగా భావించేవారు. కాని నేటి యుద్ధాలు కేవలం ఒక ఆటగా మారింది. ఒక వ్యక్తి దూరంగా ఉండి కూడ ఫిరంగీలను, తుపాకులను పేల్చగలడు. ఆ రోజులలో ఖడ్గముల ముందు తమ చాతీని పర్చినవాడే అసలైన శౌర్యుడిగా భావించేవారు. కాని నేటి యుద్ధాలు సైనికుల పిరికితనాన్ని కప్పినట్లు గలవు. నేడు ధీరత్వంతో ఏమాత్రం పని లేదు. ఎవరైతే నూతన ఆయుధాలను, ఫిరంగీలను కల్గి ఉంటారో, ఉపయోగిస్తుంటారో వారే విజేయులగుదురు. ఆనాటి యుద్ధాల లక్ష్యము, ఉద్దేశము విశ్వాసులలో దాగివున్న వీరత్వంను బహిర్గతపర్చడం. అల్లాహ్ కోరిన విధముగా వారి వీరత్వం ప్రపంచములో ప్రాచుర్యం పొందింది. నేడు అలాంటి యుద్ధాల అవసరమేమి లేదు. ఎందుకనగా నేడు యుద్ధాలు ఆటలుగా, కలుషితముగా, స్వార్థపూరితముగా మారాయి. నూతన అవిష్కరణలతో కూడిన ఆయుధాలు, గజిబిజిని తలపించు చర్యలు ఆ విశిష్టతలను, విలువలను మట్టిలో కలిపాయి. ఇస్లాం ప్రారంభములో ఎదురుదాడులు, శారీరక యుద్ధాల అవసరం ఎందు కొచ్చినదనగా ఆనాడు ఇస్లాం ధర్మమును ప్రచారం చేయువారికి ఆధారాలు, సత్యనిదర్శనాలతో కాకుండా ఖడ్గపు దాడులతో సమాధానము లిచ్చేవారు. అందుకే నిస్సహాయులు వారి సమాధానాలకు వీరు కూడ ఖడ్గములతోనే ప్రతి సమాధానాలను ఇచ్చేవారు. కాని నేడు ఖడ్గములతో సమాధానములివ్వడం లేదు. కలంతో, ఆరోపణలతో ఇస్లాంపై దాడులు చేయడం జరుగుతుంది. అందుకే అల్లాహ్ తాలా కూడ ఈ కాలంలో ఖడ్గముతో చేయవలసిన పనిని కలంతోనే చేయమని ఆకాక్షించెను. వ్యాసాలు వ్రాసి వ్యతిరేకులను నిస్సహాయులను చేయాలని భావించెను. అందుకే నేడు కలంతో చేయు దాడులకు ఖడ్గముతో సమాధాన మివ్వడం సమంజస మనిపించుకోదు.

گر حفظ مراتب نکنی زندیقی

### నేడు కలం ఆవశ్యకత గలదు.

నేడు ఖడ్గముతో కాకుండ కలంతో అవసరమున్నదని గ్రహించుము. మన వ్యతిరేకులు ఇస్లాం ధర్మము పట్ల అనుమాన ములను సృష్టించి అనేక సామాన్య, సాంకేతిక పరిజ్ఞానముల ద్వారా అల్లాహ్ తాలా యొక్క స్వచ్ఛమైన ధర్మముపై దాడులు చేయాలని నిశ్చయించుకున్నారు. కావున నేను కలం అనే ఆయుధాన్ని ధరించి నేటి సాంకేతిక, పరిజ్ఞాన అభివృద్ధి మైదానంలో తలపడుతూ ఇస్లాం ధర్మపు ఆధ్యాత్మిక వైభవమును, పవిత్ర శక్తుల అద్భుతాలను ప్రదర్శించాలని అల్లాహ్ తాలా నాలో శ్రద్ధను కల్పించెను. నేను ఎప్పుడు ఈ పోటికి అర్హుడనయ్యేవాడిని?. ఇది కేవలం అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహం వలన, అతని అనంత కృప వలననే సాధ్యమైనది. నాలాంటి ఒక బలహీనుడి హస్తాల ద్వారా అతని ధర్మపు గౌరవం బహిర్గతం కావాలని అతడు కోరుకొనెను. మన వ్యతిరేకులు ఇస్లాం పై చేసిన దాడులను, ఆరోపణలను నేను ఒక సందర్భమున లెక్కించాను. ఆ సంఖ్య ఆ సమయంలో నాకు గుర్తున్నంత వరకు 3వేలు అని తెలిసింది. నేటికి వాటి సంఖ్య బహుశా రెట్టింపు అయ్యి ఉండవచ్చునని నేను భావిస్తు న్నాను. అంత మాత్రమున ఇస్లాం ఇంత బలహీన సిద్ధాంతాలపై స్థిరపడిందని దానిపై 3వేల ఆరోపణలకు అవకాశం గలదని ఎవరు ఆలోచించకూడదు. కాదు అలా ఎన్నడు కాదు. ఈ ఆరోపణలు బుద్ధిహీనులు, మూర్ఖుల దృష్టిలో మాత్రమే ఆరోపణలు అనబడును. కాని నేను మీకు తెల్పు సత్యమేమనగా, ఆ ఆరోపణల అంతర్యములో అమూల్యమైన నిదర్శనపు ఆనవాళ్ళు గలవు. అవి వారికి గల అంధత్వము వలన వారికి కనిపించడం లేదు. ఇందులో వాస్తవానికి దేవుని వివేకమేమనగా, ఎక్కడైతే అంధుడు ఆరోపణలు చేస్తూ నిలిచిపోయాడో అక్కడే వాస్తవాలు, సత్యాలతో కూడిన ఖజానాలు గలవు.
(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 49-51, ప్రచురణ ఖాదియాన్ 2018)

---

(3వ పేజి తరువాత చదువుము)

۞ عَنْ كَعْبِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّهُ قَالَ لِلنَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِنَّ اللهَ تَعَالَى قَدْ أَنْزَلَ فِي الشِّعْرِ مَا أَنْزَلَ ، فَقَالَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ : إِنَّ الْمُؤْمِنَ يُجَاهِدُ بِسَيْفِهِ وَلِسَانِهِ وَالَّذِي نَفْسِي بِيَدِهِ لَكَأَنَّمَا تَرْمُوْنَهُمْ بِهِ نَضْحَ النَّبْلِ ۔ (مشکوۃ، باب البیان والشعر)

అనువాదం: హజ్రత్ కఅబ్ బిన్ మాలిక్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. నేను నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో " హుజూర్! కవులను, కవితలను గూర్చి అల్లాహ్ తాలా అవతరింపజేసిన విషయాలు మీకు కూడ తెలుసును కదా! " (అలాంటప్పుడు నేను శత్రువులను కించపరుస్తూ ఏ విధముగా కవితలు వ్రాయాలి?) అని విన్నవించుకోగా, అందుకు హుజూర్ (స) " విశ్వాసి కొన్ని సార్లు ఖడ్గాలతో జీహాద్ చేయును, కొన్ని సార్లు మాటలతో జీహాద్ చేయును. నా ప్రాణాలు ఆధీనములో ఉన్నటువంటి దైవం సాక్షిగా తెల్పుచున్నాను. నీవు ఒక విధముగా ఆ సమయంలో ( శత్రువులను అవమానించు కవితల ద్వారా) వారిని బాణాలతో గాయపర్చు వాడితో సమానం అని " సమాధానమిచ్చిరి. (సమాప్తం)

# జీహాద్‌ను గూర్చి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు తాలా అనుహు ఉపదేశాలు:

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అనుహూ బఖ్రాహ్ అధ్యాయపు 194వ సూక్తిని విశ్లేషిస్తూ ఈ విధముగా తెల్పిరి: وَقٰتِلُوْهُمْ حَتّٰى لَا تَكُوْنَ فِتْنَةٌ وَّيَكُوْنَ الدِّيْنُ لِلّٰهِ అల్లాహ్ తాలా ధర్మములను నశింపజేయాలని ఎన్నడు చూడడు అనే విషయాన్ని ఎల్లప్పుడు గుర్తుంచు కోవాలి. పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా గలదు. అల్లాహ్ కోరుకున్నచో ప్రపంచమంతయు ఒకే ధర్మము ఉండేది. فَلَوْ شَآءَ لَهَدٰىكُمْ اَجْمَعِيْنَ (అల్ అనామ్: 150) మరోక చోట ఇట్లు తెలిపెను.

لَوْلَا دَفْعُ اللّٰهِ النَّاسَ بَعْضَهُمْ بِبَعْضٍ لَّهُدِّمَتْ صَوَامِعُ وَبِيَعٌ وَّصَلَوٰتٌ وَّمَسٰجِدُ (అల్ హజ్:41) అనగా అల్లాహ్ తాలా మానవులను ఒకరి నుండి మరొకరిని నివారించనిచో క్రైస్తవుల, ముస్లింల, యూదుల, జోతిష్యాలయాలు నేలకూలిపోయేవి. కావున ధర్మముల మధ్య గల విభేదాలు అల్లాహ్ ఆకాంక్ష మేరకు గలవని దీని ద్వారా తెలియుచున్నది. అల్లాహ్ తాలా ప్రపంచములో శాంతిని నెలకొల్పుటకే ప్రవక్తలను అవతరింపజేయును. అంతేగాని ప్రజలను బలవంతముగా ముసల్మానులుగా మార్చుటకు కాదు. పైగా అతడు لَآ اِكْرَاهَ فِي الدِّيْنِ (బఖ్రాహ్: 257) ప్రకారం నడుస్తుంటాడు. ఎందుకనగా మానవుడు మనస్ఫూర్తిగా విశ్వసించనంత వరకు అల్లాహ్ దృష్టిలో విశ్వాసుడు కాజాలడు. ఆపై అతని విశ్వాసపు చిహ్నాలు అతని రోజు వారి కార్యకలాపాల వలన కూడ బహిర్గతం కావలెను. వాటిలో ఎలాంటి ఆటంకములు ఉండకూడదు.

అవిశ్వాసుల దాడుల నుండి విశ్వాసులు సురక్షితముగా ఉండునంత వరకు, విశ్వసించిన వారు ఎలాంటి భయాందోళనలు లేకుండా వారి వారి ప్రార్థనలు చేసుకొనునంత వరకు, దాంభికత్వము ను ఎంచుకోవలసిన పరిస్థితి దూరమగునంత వరకు, يَكُوْنَ الدِّيْنُ لِلّٰهِ అనగా ధర్మము స్వచ్ఛముగా అల్లాహ్‌కే చెందునంత వరకు, ఉపద్రవాలన్ని అంతమగు వరకు జీహాద్ అనుమతించదగినది. (హఖాయిఖుల్ పుర్ఖాన్, సంపుటి 1, పుట 327)

మరల హజ్ అధ్యాయపు 39-40వ సూకులను విశ్లేషిస్తూ اِنَّ اللّٰهَ يُدٰفِعُ عَنِ الَّذِيْنَ اٰمَنُوْا ؕ اِنَّ اللّٰهَ لَا يُحِبُّ كُلَّ خَوَّانٍ كَفُوْرٍ ○ అని తెల్పిరి.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు అనుహూ ఇట్లు తెల్పిరి. اِنَّ اللّٰهَ يُدٰفِعُ عَنِ الَّذِيْنَ اٰمَنُوْا అల్లాహ్ తాలా ప్రతి వస్తువుకు ఒక హద్దును నిర్దేశించెను. ఏదైన వస్తువు దాని హద్దులను మీరి పోవుచున్నచో దానిని అదుపు చేయు వస్తువును పుట్టించును. అవిశ్వాసం అమితంగా పెరిగిపోయింది. అందుకే హజ్రత్ ముహమ్మద్ (స) రసూలుల్లాహ్‌ను మరియు వారి అనుచర వర్గమును పుట్టించెను. ఎందుకనగా వారు అవిశ్వాసములను ఇష్టపడరు. అలాగే ఒక మహ్దీ వచ్చును, అతడు ప్రజలందరిని ముసల్మానులుగా మార్చును అనే ఆలోచనలు వ్యర్థమైనవి. అతడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కన్న ఎక్కువ ఆధ్యాత్మిక శక్తి సామర్థ్యములను కల్గిన వాడై ఉండునా ఏమిటి?, అతడు పవిత్ర ఖుర్‌ఆన్ కన్న గొప్ప గ్రంథమును తీసుకవచ్చునా?, అల్లాహ్ తాలా ప్రతి వస్తువును దాని హద్దులో ఉంచాలని చూస్తున్నాడు.

మరల ఇట్లు తెల్పిరి.

اُذِنَ لِلَّذِيْنَ يُقٰتَلُوْنَ بِاَنَّهُمْ ظُلِمُوْا ؕ وَاِنَّ اللّٰهَ عَلٰى نَصْرِهِمْ لَقَدِيْرُ (హజ్40) ఎవరితోనైతే పోరాటం చేసినారో వారికే పోరాడుటకు అనుమతి నివ్వడం జరిగింది. ఎందుకనగా వారు పీడితులు. అల్లాహ్ వారికి శత్రువులపై విజయాన్ని సమకూర్చు శక్తిని కల్గియున్నవాడు. ...ఇస్లాం యొక్క దేవుడు రెండు రకాల విజయాలను చూపదలిచెను. ఒక సమయంలో శత్రువులు ఇస్లాంను తుదముట్టించుటకు ఖడ్గములను ఉపయోగించిరి. ముసల్మానులను హతమార్చడం మొదలు పెట్టారు. అయినా కూడ ఇస్లాం ధర్మము ముసల్మానులకు ద్రోహం చేయకూడదని, మోసాలకు పాల్పడకూడదని ప్రోత్సహిస్తూ, మీకు కష్టముగా ఉన్న దేశాన్ని విడిచి వెళ్ళుము అని బోధించింది. అందుకే వారు గౌరవ ప్రదమైన మక్కా నగరాన్ని విడిచి వెళ్ళారు. అయినా కూడ శత్రువులకు కోపం తగ్గలేదు, పైగా వెంబడించారు. అందుకే చివరికి ఇస్లాం ధర్మము ఖడ్గములు పట్టమని ముసల్మానులకు అనుమతినిచ్చింది. వారు సఫలీకృతులైనారు.

నేడు మరల 14వందల సంవత్సరాల తరువాత కేవలం సాంకేతికతో కూడిన ఆయుధాల ద్వారా ఇస్లాంతో యుద్ధం చేయడం జరుగుతుంది. ఇస్లాం ధర్మము వలన ఏ జాతి కూడ ముసల్మానులపై ఖడ్గముతో దాడి చేయడం లేదు. అందుకే ఇస్లాం కూడ ఆధారాలు, సాంకేతిక, సంకేతముల ద్వారా పోరాడుటను ప్రారంభించినది.

విగ్రహారాధన జాతులు ఇస్లాం ధర్మముతో తలపడి ఓడిపోయి విగ్రహారాధన సిద్ధాంతము నుండి బయటికి వస్తున్నాయి. ఈ ఆంశంపై పూర్తిగా సంధి కుదుర్చుకుంటున్నాయి. ఎందుకనగా భారతదేశంలో కొందరు బ్రాహ్మణులు, కొందరు ఆర్యులు, అటు ఐరోపా, అమెరికాలలో యూనిట్రేయిన్, ఫ్రీ తింకరుల సముద్రాలు (ధర్మాలు) ఆటుపోటులకు గురవుచున్నవి. ఎంత గొప్పగా గురవుచున్నవి.... హజ్రత్ మసీహ్ (అ) దైవత్వం తునాతునకలు అవుచున్నది..... అధికులు ఇస్లాం వంటి పరిశుద్ధమైన ధర్మమును స్వీకరిస్తున్నారు. ప్రపంచములో మంచితో పాటు కొన్ని సమస్యలు కూడ ఉంటాయి. దు:ఖంతో సుఖము, సుఖముతో దు:ఖము ఉంటాయి. చివరికి పురిటి నొప్పులతో బాధపడిన తరువాత మగ బిడ్డకు జన్మనిచ్చినట్లు ఉదాహరణ ఉండును.

అనుచరులు(రజి) మక్కా ముకర్రమాలో చాలా భాధలను అనుభవించారు. (1) కొందరిని వారి ఒక కాలును ఒక ఒంటెకు రెండవ కాలున రెండవ ఒంటెకు కట్టి భిన్న దిశలకు పరిగెత్తింప జేసి వారిని నిలువుగా చీల్చేవారు. (2) కొందరు మహిళల మర్మాంగాల నుండి భర్చీని గ్రుచ్చి గొంతు నుండి బయటికి తీసేవారు. (3) బనూ హాషిమ్ వారికి మూడు సంవత్సరాల పాటు ధాన్యంను అందకుండా అడ్డుకొనిరి. (4) మరి కొందరు అనుచరులను తీవ్రముగా కాలుచున్న బండలపై పడుకోబెట్టేవారు. అయినా కూడ అనుచరులు ఎంతో సహనం, ఓర్పు, ధైర్యం, పట్టుదలతో ఆయా బాధలన్నింటిని భరించారు.

మొహర్రము మాసంలో ఇమాం హుస్సైన్ (రజి) అనుభవించిన బాధలను చెప్పుకుంటారు గాని అనుచరులను గూర్చి చెప్పుకోరు. వారు కొన్ని సందర్భాలలో అంతకన్న ఎక్కువ బాధలను భరించారు. ఈ సహనంకు ప్రతిఫలతముగానే జీహాద్‌కు అనుమతినవ్వడం జరిగింది. అంతేగాని వారు సంఖ్యా బలం కోసం చూశారనడం చాలా పెద్ద తప్పు. لَا تُكَلَّفُ اِلَّا نَفْسَكَ (నిసా: 85) ఈ ఆదేశము మరియు హునైన్ యుద్ధములో అందరు వెనుకంజ వేసినప్పుడు ఒంటరిగా నిలబడడం అందుకు సాక్ష్యం. అంతేగాని ఇస్లాం ధర్మము ఖడ్గం ద్వారా వ్యాపించింది అనడం ఖచ్చితముగా అబద్ధమే.

ఇస్లాం ధర్మము మరొక ఉపకారం చేసింది. కాని ఈ విషయాన్ని ఏ సామాజికవేత్త, సంఘ సంస్కర్త గుర్తించలేకపోయాడు. అదేమనగా,

اِنَّ اللّٰهَ يُدٰفِعُ عَنِ الَّذِيْنَ اٰمَنُوْا ؕ اِنَّ اللّٰهَ لَا يُحِبُّ كُلَّ خَوَّانٍ كَفُوْرٍ ......
لَهُدِّمَتْ صَوَامِعُ وَبِيَعٌ وَّصَلَوٰتٌ وَّمَسٰجِدُ يُذْكَرُ فِيْهَا اسْمُ اللّٰهِ كَثِيْرًا

మేము కొన్ని సందర్భాలలో స్వీయ రక్షణ చేసుకొమ్మని ఆదేశించెదము. ఇందుకు గల కారణమేమనగా ఒకవేళ ఇందుకు అనుమతించనిచో చర్చీలు కూల్చివేయబడేవి, ధర్మశాలలు, యూదుల ప్రార్థన మందిరాలు కనుమరుగయ్యేవి. అందుకే అవి నాశనం కావాలని మేము కోరుకోలేదు. ఇంతటి సువర్ణ సిద్ధాంతం మరేదేని ధార్మిక గ్రంథములో పేర్కొనబడి యున్నదా?. ఒకవేళ ఈ వాక్యము ఇంజీల్‌లో

(పేజి నెం 11 లో చదువుము.)

# జీహాద్‌ను గూర్చి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు తాలా అనుహు ఉపదేశాలు:

## పవిత్ర ఖుర్‌ఆన్‌యే మన ఆయుధం.

సయ్యిదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అనుహూ اُدۡعُ اِلٰی سَبِیۡلِ رَبِّکَ بِالۡحِکۡمَۃِ సూక్తిని విశ్లేషిస్తూ ఇట్లు తెల్పిరి:

ప్రవక్తృత్వ అర్థము దృష్ట్యా దైవ గ్రంథ సహకారముతో ప్రజలను ధర్మమువైపు ఆహ్వానించుమని భావము వచ్చును. పవిత్ర ఖుర్‌ఆన్ తెల్పినట్టి సాక్ష్యాలనే ఆధారాలుగా చూపుము. అంతేగాని మీవైపు నుండి కట్టుకథలు అల్లకూడదు. ఆ! ఒకవేళ ఈ ఆంతర్యమును ముసల్మానులు అర్థము చేసుకొని ఉంటే యూదులను, క్రైస్తవులను తమలో ఎప్పుడో కల్పుకునేవారు. పవిత్ర ఖుర్‌ఆన్‌యే మన ఆయుధం. ఈ విషయమును తెల్పుచూ అల్లాహ్ తాలా ఇట్లనెను. وَجَاهِدۡهُمۡ بِهٖ (ఫుర్ఖాన్: రుకూ5) ఈ పవిత్ర ఖుర్‌ఆన్ అనబడే ఖడ్గమును చేతబట్టుకొని జీహాద్ కొరకు వెళ్ళుము. కాని దురదృష్టకరం ఏమిటంటే నేడు ప్రపంచములోని ప్రతి వస్తువు ముసల్మానుల వద్ద గలదు. ఒకవేళ ఏదైన లేనిచో అది కేవలం ఈ ఒక్క ఖడ్గమే. దీనినే చేతబట్టుకొని నిలబడమని ఆదేశించిబడమైనది. (తఫ్సీర్ కబీర్ సంపుటి 4, పుట 273).

## فَلَا تَعۡجَلۡ عَلَیۡهِمۡ లో జీహాద్ సమస్యను ఎంతో స్పష్టముగా తెలియజేయడం జరిగింది.

సయ్యిదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అనుహు فَلَا تَعۡجَلۡ عَلَیۡهِمۡ ؕ اِنَّمَا نَعُدُّ لَهُمۡ عَدًّا సూక్తిని విశ్లేషిస్తూ ఇట్లు తెల్పిరి:

ఇక్కడ జీహాద్‌ను గూర్చి ఎంతటి స్పష్టమైన , ప్రధానమైన ఆదేశము గలదో, నేటి కాలంలో జీహాద్ విధానంను గూర్చి ప్రస్తావించిన అహ్మదియ్యా జమాఅత్ స్థాపకులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వైభవోపేతమైన ఆలోచన ధోరణిని బలపర్చడం జరిగిందో చూడండి!.

ఈ సూక్తిలో అల్లాహ్ తాలా ఈ విధముగా తెలియజేశాడు. ఒకానొక కాలంలో ముసల్మానుల ఒక వర్గం ఈ అవిశ్వాసులతో జీహాద్ చేసినప్పుడే ఇస్లాం అభివృద్ధి చెందుతుందని వాదించెదరు. ఆపై అవిశ్వాసులను తమ ఖడ్గముల ద్వారా రూపుమాపుటకు ప్రయత్నించడం జరుగును. కాని వారి ఈ ఆలోచన ధోరణి ముమ్మాటికి తప్పుగానే నిలుస్తుంది. సరైన మరియు చక్కనైన మార్గం వారి విషయంలో తొందర పడకుండా ఉండడమే మంచిది. వారి దాడులను సహనంతో భరించుము. కేవలం ఆధ్యాత్మిక విధానాలను ఎంచుకోవాలి. అనగా ఇస్లాం ప్రచారం మరియు దుఆలు వంటివి మొ॥నవి. కావున ప్రపంచ సంస్కరణ కొరకు పంపబడిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రజల ముందు ఈ విధముగా ప్రకటించడం జరిగింది.

یہ حکم سن کے بھی جو لڑائی کو جائے گا
وہ کافروں سے سخت ہزیمت اٹھائے گا

వారు (అ) మరల ఇట్లనిరి. ముసల్మానుల వద్ద ఎలాంటి అధికారాలు, శక్తి సామర్థ్యాలు లేనప్పుడు వారిపై ఖడ్గపు జీహాద్ ఎలా విధి గావించబతుంది?. ఒకవేళ అలాంటి పరిస్థితియే ఎదురైనచో అల్లాహ్‌కు నచ్చిన విధానంలో వారికి వ్యతిరేకముగా అల్లాహ్ తాలా ముసల్మానులకు సహాయం అందించును. మొత్తానికి వారు (అ) జీహాద్ పట్ల నేటి కాలంలో ఉన్నటువంటి ఆలోచనలను ఖండించారు.ఈ వాస్తవాన్నే అల్లాహ్ తాలా لَا تَعۡجَلۡ లో వివరించాడు.

ముఖ్యవిషమేమనగా ఈ అధ్యాయములో క్రైస్తవుల అభివృద్ధిని గూర్చి పేర్కొన్న అంశాలన్ని అవి రాబోవు కాలంలో పూర్తికావలసినవి. పైగా పవిత్ర ఖుర్‌ఆన్ మరియు అహదీస్‌లలో ఈ అంశాలను ప్రళయ దినపు చిహ్నాలుగా కూడ పేర్కొనడం జరిగింది. కావున ఇక్కడ لَا تَعۡجَلۡ అనగా ఆ॥ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాకుండా ప్రపంచ చివరి రోజులలో అవతరించునట్టి ఒక ముసల్మాను పురుషుడిని గూర్చి శుభవార్తనివ్వడం జరిగింది. వారు ఒక సమయంలో క్రైస్తవుల అభివృద్ధిని చూసి వారితో జీహాద్ చేయాలనే ఆకాంక్షను కల్గియుండునని కూడ తెలుపడమైనది. కావున ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయమేమనగా, ముసల్మానుల వేటగా క్రైస్తవులు ఉన్నంత కాలం, ముసల్మానులకు అన్ని రకాల శక్తులు ఉన్నప్పటికి వారు క్రైస్తవులను ఏ మాత్రం పట్టించు కోకుండా ఉన్నారు. ఆ తరువాత కాలంలో క్రైస్తవులు ప్రపంచములో వ్యాపించినప్పుడు వారితో జీహాద్ చేయాలనే ఆలోచనల ముసల్మా నులకు వచ్చింది. కాని అప్పటికే نَعُدُّ لَهُمۡ عَدًّا ఆదేశంతో కూడిన దైవా కాంక్ష వెలుగులోకి వచ్చింది. ఆ విషయం తెలుసుకున్న ముసల్మానులు తమ నిర్లక్ష్యంపై అస్తాఘ్‌ఫార్లు చేయుటకు బదులు, రాబోవు కాలంలో ఈ విపత్తునుండి ముసల్మానులను కాపాడమని దుఆలో నిమగ్నమై తమ నిర్లక్ష్యానికి ప్రాయశ్చితముగా, పవిత్ర ఖుర్‌ఆన్ శుభములతో క్రైస్తవుల శక్తి పటాపంచలు చేయుటకు పవిత్ర ఖుర్‌ఆన్ అనే ఖడ్గమును చేతపట్టుకొని జీహాద్ చేయుటకు బదులు, ఖడ్గపు జీహాద్‌ను అసందర్భములో తెరపైకి తెచ్చి, ఇస్లాంకు వ్యతిరేకముగా ఆరోపణలు చేయు అవకాశమును క్రైస్తవులకు కల్పించారు. ఆ ఆరోపణల ఫలితముగా కొన్ని వేల మంది ముసల్మానులు క్రైస్తవంలోకి చేరినారు. اناللہوانااليہراجعون. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక్కరే ఈ తప్పిదము వైపు ముసల్మా నులకు శ్రద్ధను కల్పించిరి. ఈ కారణంచేత వారి (అ)పై అవిశ్వాసుడనే ఫత్వాలను జారి చేయించారు. అంతేగాకా ఈ వ్యక్తి ఇస్లామీయ అభివృద్ధికి శత్రువని ప్రచారం చేశారు. వాస్తవానికి ఆ కాలంలో ఇస్లాం అభివృద్ధికి ఉన్నటువంటి ఏకైక మార్గం ఇస్లాం బోధనలను ప్రపంచములో వ్యాపింపజేయడమే. తద్వారా క్రైస్తవులలోని ఒక వర్గంపై విజయమును సాధించి మరొక వర్గంలో ఉన్నటు వంటి ఆపోహలను, అనుమానాలను దూరం చేయవలసి ఉండెను. కాని విచారమేమనగా, ఈ సేవ చేసినందుకు ముసల్మానులు వారి (అ)ని ఏ అవతార పురుషున్ని తిట్టనన్ని తిట్లు తిట్టారు, సహించలేని విధముగా అవమానించారు........ఈ దౌర్జన్యానికి ప్రతీకారం మనం ప్రళయ దినము ఆ॥ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సహాయంతో వారిపై తీర్చుకోవచ్చును. స్వయముగా హుజూర్ (స) ఈ దౌర్జ్యనులపై తమ కోపాన్ని ప్రదర్శించెదరు, మన హృదయ గాయాలు మానిపోవుటకు మందు వ్రాసెదరు. ఇన్షా అల్లాహ్. మొత్తానికి فَلَا تَعۡجَلۡ عَلَیۡهِمۡ లో జీహాద్ సమస్యను ఎంతో స్పష్టముగా తెలియజేయడం జరిగింది. మేము వారి కొరకు ఒక సమయాన్ని నిర్ధారించాము, మేము వారి నాశనానికి ఘడియలను లెక్కిస్తున్నాము. ఆ సమయము వచ్చినప్పుడు మేము వారిని పట్టుకొంటాము అని అల్లాహ్‌తాలా తెలిపెను. (తఫ్సీరే కబీర్ సంపుటి 5, పుట 365).

సయ్యిదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అనుహు మరల فَلَا تُطِعِ الۡکٰفِرِیۡنَ وَجَاهِدۡهُمۡ بِهٖ جِهَادًا کَبِیۡرًا అను సూక్తిని విశ్లేషిస్తూ తఫ్సీరే కబీర్‌లో ఈ విధముగా తెల్పిరి.

అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో جَاهِدۡهُمۡ بِهٖ جِهَادًا کَبِیۡرًا అని తెలిపెను. అనగా ఓ ముహమ్మద్ రసూలుల్లాహ్! (సల్లల్లాహు అలైహి వసల్లం) నీవు యుద్ధాలు చేయవలసి వచ్చును. కాని ఆ యుద్ధాలు నీ జీవిత లక్ష్యము కాదు. అవి కేవలం నీ జీవిత లక్ష్యములో ఒక చిన్న పాత్రను పోషించును. నీ జీవిత లక్ష్యమేమనగా పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారా నీవు నీ జాతి వారితో యుద్ధంచేయుము. ఈ యుద్ధమే అన్నిటికంటే గొప్ప యుద్ధం. ఈ యుద్ధం ముందు ఖడ్గపు యుద్ధం చాల చిన్న యుద్ధం అనబడును.

ఈ భవిష్యవాణి ఏ స్థాయిలో పూర్తి అయినదో చూడండి.

మక్కా వారికి నిస్సందేహముగా కొన్ని అరబ్ తెగల వారితో యుద్ధాలు చేయవలసి వచ్చింది. కాని ఆ తెగలు కూడ చాలా చిన్నవి.

(పేజి నెం 11 లో చదువుము.)

# జీహాద్‌ను గూర్చి హజ్రత్ ఖలీఫతుల్ మసీహ సాలీస్ రహ్మల్లాహు తాలా ఉపదేశాలు:

## నీ బలంతో. నీ శౌర్యంతో. నీ సామర్థ్యములన్నింటితో అల్లాహ్ మార్గములో జీహాద్ చేయుము.

పూర్వ గ్రంథాలలో ఉన్నటువంటి ఇబ్రాహీం దుఆలు మరియు భవిష్యవాణుల కనుగుణముగా అల్లాహ్ తాలా నబీయేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఒక ముస్లిం సమాజంను ఏర్పాటు చేసెను. ఈ విషయం పవిత్ర ఖుర్ఆన్‌లోని అల్ హజ్ అధ్యాయములో గలదు.

وَجَاهِدُوْا فِي اللّٰهِ حَقَّ جِهَادِهٖ هُوَ اجْتَبٰكُمْ وَمَا جَعَلَ عَلَيْكُمْ فِي الدِّيْنِ مِنْ حَرَجٍ مِلَّةَ اَبِيْكُمْ اِبْرَاهِيْمَ هُوَ سَمّٰكُمُ الْمُسْلِمِيْنَ مِنْ قَبْلُ وَفِيْ هٰذَا لِيَكُوْنَ الرَّسُوْلُ شَهِيْدًا عَلَيْكُمْ وَتَكُوْنُوْا شُهَدَاۗءَ عَلَى النَّاسِ فَاَقِيْمُوا الصَّلٰوةَ وَاٰتُوا الزَّكٰوةَ وَاعْتَصِمُوْا بِاللّٰهِ هُوَ مَوْلٰكُمْ فَنِعْمَ الْمَوْلٰى وَنِعْمَ النَّصِيْرُ (سورة الحج:79)

అల్లాహ్ తాలా ఇక్కడ ఈ విధముగా తెలిపెను. నీ బలంతో. నీ శౌర్యంతో. నీ సామర్థ్యములన్నింటితో అల్లాహ్ మార్గములో జీహాద్ చేయుము. ఆ ప్రయత్నమును, ఆ జీహాద్‌ను వాటి శిఖర స్థాయికి చేర్చుము. (حَقَّ جِهَادِهٖ) దాని హక్కును నెరవేర్చుము. ఎందుకనగా అతడే మిమ్ములను ఎంచుకొనెను. అతడే మీకు గౌరవాన్ని ప్రసాదించెను. మరియు సంపూర్ణ ధర్మమును అనుగ్రహించెను. మీకోసం ఎంతో ప్రయోజనకరమైన ఆదేశాలను అవతరింపజేసెను. ఆ ఆదేశాలను అనుసరించడానికి కావలసిన శక్తి సామర్థ్యాలను, తెలివి తేటలను అతడు మీలో కల్పించెను. అందుకే మీరు ఆ ఆదేశాలను అనుసరించడం వలన మీపై ఎలాంటి భారం పడదు. మీరు మీ తండ్రి ఇబ్రాహీం సమాజికులు. అల్లాహ్ తాలా మీకు اَلْمُسْلِمِيْنَ అని నామకరణం చేశాడు. ముస్లిం సమాజం అని నిర్ధారించాడు. మీకు చేసిన ఈ నామకరణంను గూర్చి పూర్వ గ్రంథాలలో కూడ భవిష్యవాణులు గలవు. పవిత్ర ఖుర్ఆన్ కూడ మీమ్ము اُمَّةً مُّسْلِمَةً-اَلْمُسْلِمِيْنَ అనే నామముతో గుర్తు చేస్తుంది. ఒక ముస్లిం సమాజంను ప్రపంచములో స్థాపించుము, (ప్రవక్తలందరిలో గొప్పవాడైన ప్రవక్త అవతరణతో), వారి సంతానం కూడ ముస్లిం సమాజంలోనే పరిగణించబడాలని హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం చేసిన దుఆల ఫలితముగా మీకు ఈ నామకరణం చేయడం జరిగింది. కావున ఖానా కాబా ఉద్దేశమును తెలియజేయు సూక్తులలో وَمِنْ ذُرِّيَّتِنَا اُمَّةً مُّسْلِمَةً لَّكَ అనే దుఆ కూడ గలదు. కావున ఆ దుఆ ఆమోదించబడిందని, పూర్వ గ్రంథాలలో చేసిన భవిష్యవాణులు పూర్తిగావింపబడు సమయం ఆసన్నమైందని, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించారని, ముస్లిం సమాజం ఏర్పడిందని, అది కూడ మానవునిలో ఉన్నటువంటి ఆధ్యాత్మిక, సామాజిక గుణగణాలు, శక్తి సామర్థ్యాలు, బలబలాలు మొ॥వన్ని వాటి సామర్థ్యంను బహిర్గత పర్చు సమయం ఆసన్నమైందని ఇకపై మానవుడు తన సంరక్షకుని మార్గంలో ఆ శక్తులను ఏ విధముగా ఖర్చు చేస్తాడో ప్రపంచం మొత్తం చూస్తుందని, వారు తమ సామర్థ్య ములను వాటి శిఖర స్థాయికి ఏ విధముగా చేరుస్తారో ప్రపంచం చూస్తుందని పవిత్ర ఖుర్ఆన్‌లోని హజ్ అధ్యాయమునకు చెందిన ఈ సూక్తిలో తెలుపడం జరిగింది. (ఖుత్బాతే నాసిర్ సంపుటి1, పుట 732, జుమా ప్రసంగం జూన్ 9, 1967).

## ప్రపంచంలో ఉన్నటు వంటి పరమాణు బాంబులు, హైడ్రోజన్ బాంబులన్ని కలసిన ఏ ఒక్కరి మనస్సును మార్చలేవు.

అల్లాహ్ తాలా ఖిలాఫతే సాలిసా (మూడవ ఖలీఫా) కాలంలో ఆధారాలు, ఆకాశ సంకేతములతో ఇస్లాం విజయంకు కావలసిన ఎంతో సామాగ్రిని సృష్టిస్తున్నాడు, ఇక ముందు కూడ సృష్టించును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ ఉద్దేశంలో భాగమైన "అంతిమ విజయం ఇస్లాంకే లభించును" అను భవిష్యవాణి పూర్తి కానంత వరకు మరియు మానవ జాతియంతయు ఇస్లాం ధర్మమును స్వీకరించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అభిమానులుగా మారనంత వరకు మనం ఖడ్గముతో జీహాద్ మాత్రము చేయకూడదు. ఎందుకనగా నేడు ఇస్లాంకు వ్యతిరేకముగా ఖడ్గములను గాని, ఇస్లాం ధర్మమును అంతమొందించుటకు పరమాణు బాంబులను ఉపయో గించడం లేదు.

సాధారణయుద్ధాలలో శత్రుజాతులను నాశనం చేయుటకు పరమాణు బాంబులనే ఉపయోగిస్తారు. ఎందుకనగా ఆ బాంబుల ప్రభావం శరీరంపై పడుతుంది. కాని ధార్మిక యుద్ధాలలో ఈ పరమాణు బాంబులను ఉపయోగించరు, ఉపయోగించడం కుదరదు. ఎందుకనగా ప్రపంచంలో ఉన్నటు వంటి పరమాణు బాంబులు, హైడ్రోజన్ బాంబు లన్నింటిని కలసిన ఏ ఒక్కరి మనస్సును మార్చలేవనే విషయాన్ని నేను యురోపియన్ ప్రజలకు ముందే తెలిపాను, అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ తెల్పినారు. వీటి ద్వారా లక్షలు, కోట్లాది మందిని నాశనం చేయవచ్చును. ఇందులో ఎలాంటి సంశయం లేదు. కాని వాటి ద్వారా ఒక మనస్సును కూడ మార్చలేము. అల్లాహ్ తాలా అనుగ్రహము వలనే మనస్సులో మార్పు కల్గుతుంది. ఆ అనుగ్రహమును అల్లాహ్ తాలా మనకు ప్రసాదించెను. మనం అతనిని స్తుతించుచున్నాము. వాస్తవానికి మనం అతనిని స్తుతించలేము. మనం చాలా బలహీనులం. అయినా కూడ చాలా అనుగ్రహాలను మనపై కురిపిస్తున్నాడు. (ఖుత్బాతే నాసిర్ సంపుటి 3, పుట 247, జుమా ప్రసంగం జులై 31, 1970)

## మనస్సును సంస్కరించుకొను జీహాద్ మరియు పవిత్ర ఖుర్ఆన్ వెలుగుల ద్వారా ప్రపంచంలో ఉన్న షైతాన్ అంధాకారాలను దూరం చేయుటకు చేయు జీహాద్‌లు ఒక దానితో మరొకటి మమేకమై యుండును.

జీహాద్ విషయము కొచ్చినచో దానిని మూడు రకాలుగా విభజించారు. మొదటి జీహాద్ ప్రాథమికముగా మనస్సుకు వ్యతిరేక ముగా చేయునట్టి జీహాద్. అనగా మానవ స్వభావానికి, దైవ ప్రీతికి విరుద్ధమైన కోరికలు, ఆలోచనలకు వ్యతిరేకముగా చేయు ప్రయత్నం. వాటిని అదుపుచేసుకోవడం, వాటికి బానిస కాకపోవడం. అంతకు మించి చెప్పుకోవలసిన దేమనగా ఆ ప్రయత్నంను తమ శక్తి సామర్థ్యములో నుండి ఒక ఉన్నత శిఖర స్థాయికి చేర్చుకొని అనంతమైన అల్లాహ్ ప్రీతి పాత్రులను పొందడం. ఇదే ఒక ప్రాథమిక జీహాద్. దీనినే జీహాదే అక్బర్ (గొప్ప జీహాద్) అని అంటారు. ఇక్కడి నుండే జీహాద్ పరంపర ప్రారంభమవుతుంది. దీనిపైనే మరో రెండు రకాల జీహాద్‌లు ఆధారపడి ఉంటాయి. ఎప్పటి వరకైతే మనస్సుతో చేయు జీహాద్‌లో విజయం సాధించరో అప్పటి వరకు ఇతర రెండు జీహాద్‌లు చేయడం సాధ్యం కాదని వివేకం చెబుతుంది. కావున మనస్సుతో మానవుడు చేయు జీహాద్ అనగా దుష్ట కోరికలు, దుర్మార్గాపు ఆలోచనలకు వ్యతిరేకముగా చేయు జీహాద్‌లో విజయం సాధించి మనస్సును సంస్కరించుకున్నప్పుడే ఇతర జీహాద్‌లు చేయగలము. ఎందుకనగా ఇదే అన్నిటి కన్న గొప్ప జీహాద్. ఇతర రెండు జీహాద్‌లు దీనిని ఆధారం చేసుకొనియే చేయబడును. కావున ఈ ప్రాథమిక జీహాద్‌లోనే మనం సఫలీకృతులం కాకపోయినచో ఇతర జీహాద్‌లలో కూడ సఫలీకృతులం కావడం సాధ్యం కాదు. అందుకే ముందుగా మన మనస్సును సంస్కరించుకోవడం చాలా ముఖ్యం.

రెండవ జీహాద్ పవిత్ర ఖుర్ఆన్‌తో చేయునది. అనగా దాని బోధనలను ప్రపంచములో విస్తరింపజేయడం. దీనిని కూడ జీహాద్ అంటారు. దీని పేరు జీహాదే కబీర్. (పెద్ద జీహాద్). ఈ జీహాద్ కబీర్, జీహాదే అక్బర్ అనగా మనస్సుకు వ్యతిరేకముగా చేయు జీహాద్ ద్వారానే వెలుగులోకి వస్తుంది. (పేజి నెం 12 లో చదువుము.)

## జీహాద్‌ను గూర్చి హజ్రత్ ఖలీఫతుల్ మసీహు ర్రాబేహ్ రహ్మాల్లాహు తాలా ఉపదేశాలు:

ప్రపంచములో ఉన్నటువంటి అన్ని ధర్మాలపై ఇస్లాం ధర్మమును విజయవంతము చేయుటకే ఇస్లాంను సృష్టించడం జరిగిందని తెల్పినప్పుడు ఖడ్గము చేతిలో పట్టుకొని తిరుగమని దాని అర్థం కాదు. అనగా మీరు చేతిలో ఖడ్గమును తీసుకొని ప్రపంచములో ఇస్లాంను వ్యతిరేకిస్తున్న వారందరి తలలు నరకమని, ఎవరైతే ఇస్లాం ధర్మమును స్వీకరిస్తారో, తమ శిరస్సును విధేయతతో వంచుతారో వారికే అభయమును కల్పించుము మిగిలిన వారందరితో మీరు యుద్ధమును ప్రకటించి అశాంతిని సృష్టించమని ముసల్మానులకు ఎక్కడ బోధించ లేదు. ఈ విషయాన్ని వివేకం అంగీకరించదు, ప్రపంచములో ఇలాంటి ఆచరణలు ఎక్కడ జరగలేదు. ఇలా ఎన్నడు జరుగలేదు. కావున అహ్మదియ్య జమాఅత్ సభ్యులందరు ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, మనం ఎప్పుడు పోరాటం లేదా జీహాద్‌ను గూర్చి మరియు ప్రపంచ ప్రజలందరిపై ఇస్లాంను విజయవంతం చేయు విషయమును మాట్లాడినప్పుడు కేవలం పవిత్ర ఖుర్ఆన్ మరియు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనల అనుసారమే మాట్లాడుము. ప్రాపంచిక విధానాలతో వీటికి ఎలాంటి సంబంధం లేదు. ఈ కారణం చేతనే, ఈ పరీక్షా సమయంలో ఈ వాస్తవాన్ని అర్థం చేసుకోలేని ముసల్మానులు ఒక విధముగా వారు అర్థం కూడ చేసుకోలేరు. ఎందుకనగా వారి మార్గదర్శకులు వారికి తప్పుడు బోధనలు చేయుచున్నారు. కావున వారు అన్ని చోట్ల తమనుతాము ఇబ్బందులకు గురి కావడంను చూసుకుంటున్నారు. రోజు రోజుకు వారి పరిస్థితి దిగజారిపోతుంది. అనేక దేశాలలో బలహీన వర్గాల వారు ఉన్నారు. ఇస్లాం బోధనలను తప్పుడు విధానాలలో బోధించడం వలన వారు తమను తాము చక్కదిద్దుకొని సన్మార్గంలో నడవలేక పోవుచున్నారు. తప్పుడు మార్గాలలో నడిపిస్తున్నారు, ఆయా మార్గాలలో నడవడం వారికి సాధ్యం కాదు. అందువలన వారు చాల పెద్ద పెద్ద నష్టాలను ఎదుర్కొనుచున్నారు. ఇస్లాంకు ఇంకా తలవంపులు తెచ్చిన వారవుతున్నారు. (ఖుత్బాతే తాహిర్, సంపుటి 10, పుట 56, జుమా ప్రసంగం జనవరి 25, 1991)

### ఈ మూడు సిద్ధాంతాల ఫలితముగా బాహ్య ప్రపంచములో ఇస్లాం రూపురేఖలు దౌర్జన్యానికి గురై చిత్రహీనముగా కనిపిస్తున్నాయి.

ఇస్లాం ప్రపంచంలో అతి భయంకరమైన విషయాలు అమలులో ఉన్నాయి. అవి ఇస్లాం పట్ల ద్రోహపు విధానమును కల్గియున్నాయు. న్యాబద్ధమైన ఇస్లాం బోధనలను అర్థం చేసుకొని, వాటిని ఆచరిస్తూ ఇస్లామీయ ప్రపంచము ముందు ప్రవేశపెట్టుటకు బదులు న్యాయబద్ధతకే ఎలాంటి సంబంధంలేని ధర్మముగా ఇస్లాంను ప్రపంచం ముందు ప్రవేశపెట్టుచున్నారు. ఇందుకు అందరికన్న ఎక్కువ కారకులు ముల్లాలు, రాజకీయ నాయకులు. ఈ ఇరువురి కలయికల వలన ఇస్లాం యొక్క న్యాయ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తమవడం ప్రారంభించింది. వీరు ఇస్లాంపేరున మూడు సిద్ధాంతాలను ప్రవేశపెట్టుచున్నారు. వీటి ఫలితముగా బాహ్య ప్రపంచములో ఇస్లాం రూపురేఖలు దౌర్జన్యానికి గురై చిత్రహీనముగా కనిపిస్తున్నాయి. ముస్లిం దేశాలన్నింటిలో శాంతియుత వాతవరణం కనుమరుగవుతుంది.

మొదటి సిద్ధాంతమేమనగా, సిద్ధాంతాలకు ప్రాచుర్యం కల్పించుటకు ఖడ్గము ఉపయోగించడం సమంజసమే గాకుండా ఖడ్గబలంతో సిద్ధాంతాలను మార్చునదే ఇస్లామీయ జీహాద్ అని ప్రచారం చేయడం. దీనికి తోడుగా ఈ హక్కు కేవలం ముసల్మానులకే ఉందని, క్రైస్తవులకు, యూదులకు, హైందవులకు, బౌద్ధులకు ఇలా బలవంత ముగా ముసల్మానుల సిద్ధాంతాన్ని మార్చేహక్కు లేదని, అల్లాహ్ తాలా ఈ హక్కును కేవలం ముసల్మానులకే కల్పించాడని కూడ వాది స్తుంటారు. ఇది ఎంతటి అధర్మమైన, మూర్ఖత్యపు సిద్ధాంతము. అయినా కూడ దీనిని ఇస్లాం పేరుతో ప్రపంచ దేశాలన్నింటిలో వ్యాపింప జేస్తున్నారు.

రెండవ సిద్ధాంతమేమనగా, ఒకవేళ ఎవరైన ముస్లిమేతరులు ఇస్లాంను స్వీకరించినచో అతనికి మరణ శిక్ష విధించే హక్కు ఎవరికి ఉండదు. ప్రపంచములో ఎవరైన ఎక్కడి దేశానికి చెందినవారైన వారు తమ తమ మతాలను వీడి ఇస్లాం మతమును స్వీకరించవచ్చును, కావున అలాంటి వారికి వారి మతం వీడినందుకు మరణ శిక్ష విధించే హక్కు ప్రపంచములో ఏ మతానికి లేదు. కాని ఒక ముసల్మానుడు మరొక మతమును స్వీకరించినచో ప్రపంచములో ఉన్న ప్రతి ముసల్మానుడికి అతనికి మరణశిక్ష విధించే హక్కు ఉంటుంది. ఇది ఇస్లాం ధర్మము రెండవ అతి పెద్ద సిద్ధాంతమని, ఇస్లాం రక్షకులైన అల్లాహ్ మరియు పవిత్ర ఖుర్ఆన్‌ల పేరుతో ప్రపంచము ముందు ప్రవేశపెట్టుచున్నారు.

మూడవ సిద్ధాంతమేమనగా, ఇస్లాంను స్వీకరించని ముస్లిం దేశాల ప్రజలపై ఇస్లామీయ ధర్మశాస్త్రమును బలవంతముగా అమలు చేయు అధికారము ముస్లిం దేశాలకు ఉంటుంది. కాని ఇతర మతాలకు చెందిన దేశాలు ముస్లింలపై వారి వారి చట్టాలను బలవంతముగా అమలు చేయించుటకు హక్కులేదు. ఈ సిద్ధాంతము ప్రకారం తాల్‌మోద్‌లో తెల్పినట్లుగా యూదులు ముస్లింలతో వ్యవహరించే హక్కును కల్గిలేరు. హిందువులు కూడ మనస్మృతి ప్రకారం ముసల్మానులతో వ్యవహరించే హక్కులేదు. ఈ మూడవ సిద్ధాంతం న్యాయబద్ధమా?. కేవలం ఇవి మూడు ఉదాహరణలు మాత్రమే. కాని వాస్తవానికి క్షుణ్ణముగా పరిశీలించి చూసినచో నేడు ఈ మౌల్వీలు ప్రవేశపెట్టుచున్న ఇస్లాం ముఖచిత్రములో పవిత్రఖుర్ఆన్ ఆదేశాలకు వ్యతిరేకముగా ఎన్నో విషయాలు గలవని అర్థమవుతుంది. ఇవన్నియు రద్దు చేయబడునవి. నేడు ప్రపంచములో ఇస్లాం వ్యతిరేకముగా ఉపయోగించే ఆయుధాలు ఈ మూడు సిద్ధాంతాలే. వీటి ఫ్యాక్టరీలు ముస్లిం దేశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మూడు సిద్ధాంతా లను వీటిని نعوذ باللہ من ذالك మౌల్వీలు రూపకల్పన చేసిన ఇస్లామీయ సూత్రాలని చెప్పుకోవాలి. కావున వీటిని అందరి కన్న ఎక్కువగా యూదులు ఇస్లాంకు వ్యతిరేకముగా పశ్చిమ దేశాలలో, ఇతర దేశాలలో ఎంతో విజయవంతముగా ప్రవేశపెట్టుచు, ఇలాంటి వారితో మీకు ఎలా న్యాయము జరుగుతుంది? అని ప్రశ్నించెదరు. వీరి న్యాయ శాస్త్రము ఈ విధముగా, పిచ్చిగా ఉన్నప్పుడు, ఇందులో ఎలాంటి వివేకము కనిపించనప్పుడు, ముసల్మానులకు ఒక విధమైన హక్కులు, ఇతరులకు మరో విధమైన హక్కులా?. హక్కులన్ని ప్రపంచములో రాజ్యమేలే ముసల్మానులకేనా?. ఇతరులందరు ఆ హక్కులను వదులు కోవలసిందేనా?. వీరి ద్వారా మనకు న్యాయము జరుగుతుందని, మనం ప్రశాంతముగా ఉండగలమనని ఎలా భావించగలము? అని ప్రశ్నించెదరు. ఒకవేళ نعوذ باللہ من ذالك ఇవే పవిత్ర ఖుర్ఆన్ సిద్ధాంతాలైనచో ప్రపంచమంత ఈ సిద్ధాంతాలను తప్పకుండా వ్యతిరేకించెదరు. ప్రపంచ శాంతికి ముసల్మానులను విఘాతంగా భావించెదరు.

మరొక విచిత్రమైన విషయమేమనగా, జీహాద్‌లను ప్రకటణలు చేస్తుంటారు, వాగ్దానాలు చేస్తుంటారు. పైగా ముల్లాలు రూపొందించిన ఈ మూడు సిద్ధాంతాలను కూడ విశ్వాసముగానే భావిస్తుంటారు. ఇది రాజకీయ నాయకుల రెండవ నేరం. ఇస్లాం న్యాయ వ్యవస్థ ఇలాంటి యుద్ధాలను ప్రోత్సహించదని, ముల్లాలు జీహాద్‌గా పేర్కొన్నటు వంటి యుద్ధాలను ఇస్లాం వ్యవస్థ ఏ మాత్రం అనుమతించదని తెలిసి, దేశం ఏదేని చిక్కులలో చిక్కుకున్నప్పుడు లేదా రాజకీయ ప్రత్యర్థుల పోరును ఎదుర్కోవలసి వచ్చినప్పుడు ముల్లాలతో చెప్పించి, వారితో పాటు గొంతులు కలిపి జీహాద్ పేరున ప్రజలను తిరుగుబాటుకు పిలువడం జరుగుతుంది.

(పేజి నెం 12 లో చదువుము.)

# జీహాద్‌ను గూర్చి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఉపదేశాలు:

ధార్మిక యుద్ధాలలో అల్లాహ్ తాలా పీడిత ప్రజానికానికి, సత్యముపై నిలుచువారికి తప్పకుండా సహకరించును. నాటి కాలంలో అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత కాలంలో కొనసాగిన మక్కావారి దౌర్జన్యము చివరి స్థాయిలనే అధిగమించినది. మక్కాలో ముసల్మానుల దుస్థితిని చూసినచో అది వారిపై ఎల్లప్పుడు కొనసాగుతూనే ఉండేది. ప్రస్థానం చేసిన తరువాత కూడ ఒకవేళ ధార్మిక యుద్ధాలు ఎవరితోనైన చేయుచున్నచో అది కేవలం ముసల్మా నులతో మాత్రమే. అందుకే అల్లాహ్ తాలా తన వాగ్దానం ప్రకారం తన బలము మరియు శక్తికి నిదర్శనమిచ్చెను. నిస్సహాయులు, అల్ప సంఖ్యాకులు, అనుభవ రహితులైనను ఇకపై యుద్ధము చేయండి అని ముసల్మానులకు ఆదేశమిచ్చెను. ఆ యుద్ధాలలో తన సహకారమును అందించెను. ముసల్మానులకు సహకరించుటకై దేవదూతలను కూడ పంపెను. కావున దీని ద్వారా అల్లాహ్ తాలా కేవలం ఎదురుదాడి చేయుటకు మరియు శాంతియుత వాతవరణంను నెలకొల్పడం కొరకు మాత్రమే యుద్ధానికి అనుమతినిచ్చినట్లు తెలుస్తుంది. ధార్మికులపై దాడిచేసిన వారికి వ్యతిరేకముగా చేయు యుద్ధమునే జీహాద్ అంటారు. ఇతర యుద్ధాలన్ని అనగా ముసల్మానులు ముసల్మాను దేశాలతో చేసినవైనను లేదా ముసల్మానులు ముస్లిమేతర దేశాలతో చేసినవైనను అవి కేవలం రాజకీయ, జాతీయత కొరకు చేసిన యుద్ధాలే అనబడుతాయి. ప్రస్తుతం కొనసాగుచున్న యుద్ధాలను కూడ మనం రాజకీయ, జాతీయత పూరిత యుద్ధాలేగాని జీహాద్ మాత్రము కాదని చెప్పుకోవచ్చును.

మరల అల్లాహ్ తాలా తాను బలశాలినని ప్రకటిస్తూ ఈ విధముగా తెలిపెను. ధర్మముపై దాడులు చేయువారికి వ్యతిరేకముగా నేను ధర్మమును అనుసరించు వారికి సహకరించెదను ఎందుకనగా అల్లాహ్ తాలా ప్రకటన ప్రకారం నేడు చివరి మరియు సంపూర్ణ ధర్మము కేవలం ఇస్లాం మాత్రమే. అందుకోసమే అల్లాహ్ తాలా ముసల్మానులకు సహకరిస్తానని వాగ్దానము చేసెను. మరియు ఇన్నల్లాహ ఖవియ్యున్ అజీజ్ అని అనగా అల్లాహ్ తాలా చాలా బలవంతుడు, పూర్తి ఆధిక్యత గలవాడని తెలుపుతూ " ఒకవేళ ముసల్మానులకు వ్యతిరేకముగా ధార్మిక యుద్ధము జరిగినచో నేను సహకరించెదను" అని ప్రకటన చేశాడు. కావున నేడు కొనసాగుచున్న దాడులు, అల్లరులు, యుద్ధాలలో ముసల్మానులు విజయం సాధించకుండా అపజయాలకు, అవమానాలకు గురి అవుచున్నారు. ఇది కూడ వీరు చేయుచున్నది జీహాద్ కాదని, అల్లాహ్ తాలా దృష్టిలో ధార్మిక యుద్ధము అంతకన్న కాదని సాక్ష్యము, ఆధారము. అందుకోసమే వీరికి అల్లాహ్ తాలా సహాయము లభించడం లేదు. (ఖుత్బాతే మస్రూర్, సంపుటి 7, పుట 478, జుమా ప్రసంగం అక్టోబర్ 9, 2009).

కొన్ని రోజుల క్రితం ఇక్కడి వార్త పత్రికల వారు ఒక కాలంలో ఈ విధముగా వ్రాసారు, అదే విధముగా ఒక ఆస్ట్రేలియన్ రాజకీయ నాయకుడు కూడ ఇదే విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. ఆ విషయమేమనగా, ఇస్లాం బోధనలలో జీహాద్ మరియు ఇతర కొన్ని ఆదేశాలు గలవు. వాటి వలనే ముసల్మానులు తీవ్రవాదులుగా మారుతున్నారు....... ప్రస్తుతం ఇస్లాం పేరుతో ఇరాక్ మరియు సిరియా దేశాలలో తీవ్రవాదుల బృందాలు కొన్ని ప్రాంతాలను ఆధీనపర్చుకొని తమ అధికారాన్ని కొనసాగిస్తున్నాయి. వారు పాశ్చిమ దేశాల ప్రజలను హెచ్చరించడమే గాకుండా కొన్ని చోట్ల దాడులు చేసి అమాయకులను అతి క్రూరముగా చంపివేశారు.... ఈ విషయాలే సాధారణ ప్రజానికానికి భయాందోళనకు గురి చేయడమే కాకుండా కొన్ని దేశాల నాయకులకు వారి అజ్ఞానం లేదా ఇస్లాం వ్యతిరేక ఆలోచనల వలన ఇస్లాంకు వ్యతిరేకముగా మాట్లాడు అవకాశంను కల్పించారు. ప్రస్తావించు వారు, వ్రాసేవారు వ్రాస్తూ ఇలా అన్నారు. " సరే మంచిది, ఇతర మతాల బోధనలలో కూడ కఠినత్వం గలదు. కొన్ని ఆదేశాలు కఠినముగానే ఉన్నాయి. కాని ఆయా మతాలను విశ్వసించువారు నేడు వాటిని అనుసరించడం లేదు లేదా వారు కాలానుకూల పరిస్థితుల వలన వాటిలో మార్పులు చేసుకున్నారు. కాలాను కూలముగా వారి బోధనలను మార్చుకున్నారు. కావున పవిత్ర ఖుర్ఆన్ బోధనలను కూడ నేటి పరిస్థితులకు అనుకూలముగా మార్చుకోవలసిన అవసరం ఎంతైన గలదు అనే విషయాన్నే పదే పదే ప్రస్తావించారు.

....... కొన్ని ముస్లిం సంఘాలు ఇస్లాం పేరుతో చెడు కార్యకలాపాలకు పాల్పడి ఇస్లాంను చెడు పేరు తెచ్చారని మేము కూడ నమ్ముతాము. కాని వాళ్ళ చర్యల వలన పవిత్ర ఖుర్ఆన్ బోధనలను కించపరుస్తూ, హద్దులు దాటడం, ఇస్లాంకు వ్యతిరేకముగా మనస్సులో కుట్రలు కుతంత్రాలను ఏర్పర్చుకోవడం, నేడు అమెరికా అధ్యక్షపదవికి పోటి చేయు ఒక వ్యక్తి కూడ ఇస్లాం మరియు ముస్లింలకు వ్యతిరేకముగా తీవ్ర విమర్శలు చేయడం సరికాదు. మొత్తానికి వీరు ఇస్లాంకు వ్యతిరేకముగా ఇష్టం వచ్చినట్లు వ్యవహరించనివ్వండి. కాని ఇస్లాం సహజసిద్ధమైన బోధనలకు ప్రతీకగా ఏ ధర్మము తమ బోధనలను ప్రవేశపెట్టలేదు, ఈ వ్యతిరేకులు తయారు చేసుకున్న చట్టాలు కూడ ప్రతీకగా నిలువలేవు అనునది సత్యం.

కొన్ని రోజుల క్రితం ఇక్కడి బ్రిటీష్ పార్లమెంట్‌లో గ్లాస్కోకు చెందిన ఒక పార్లమెంట్ సభ్యుడు అహ్మదియ్య జమాఅత్‌ను ఆధారం చేసుకొని ఇస్లాం వాస్తవాన్ని తెల్పుచూ ఇస్లాం యొక్క శాంతియుత, సామరస్య బోధనలను ఆచరించువారు కేవలం అహ్మదియ్య జమాఅత్ సభ్యులే అని, గ్లాస్కోలో అహ్మదియ్యులు నిర్వహించిన శాంతి సదసుసలో నేను పాల్గొన్నాను అని వారు సభాముఖముగా వివరించిరి. జమాఅత్‌ను చాలా ప్రశంసించారు. అప్పుడు అక్కడే కూర్చున్న విదేశి వ్యవహారాల మంత్రి, హోం సెక్రటరి గారు కూడ తీవ్రవాద సంస్థలతో ముడిపడి యున్న ముస్లిం సంఘాలు ప్రవేశపెట్టు ఇస్లాంకు అహ్మదియ్య జమాఅత్ ప్రవేశపెట్టు ఇస్లాం నిజానికి చాలా వ్యత్యాసం గలదు. అహ్మదీయులు శాంతిస్వభావం గలవారు అని కొనియాడడం జరిగింది. వాస్తవానికి అహ్మదీయులు నూతన ఇస్లాం బోధనలను పరిచయం చేయడం లేదు. అహ్మదీయులు కేవలం పవిత్ర ఖుర్ఆన్ స్వచ్ఛమైన బోధనలను మాత్రమే ప్రపంచానికి పరిచయం చేస్తుంటారు. కాని ఇది జరిగిన తరువాత నిశబ్దం వహించినచో ఇదొక సంఘటన వలే మిగిలిపోతుంది. తరువాత తరాలు వారు బ్రిటీష్ పార్లమెంట్‌లో ఇస్లాంను గూర్చి ఒక సమస్య ను లేవనెత్తడం జరిగింది. కాని త్వరలోనే అది కనుమరుగైందని ప్రజలు చెప్పుకుంటారు.కావున ఇస్లాం బోధనలు ఏమిటి? అనే అంశాన్ని ఎల్లప్పుడు కొనసాగింపజేయాలి. ప్రెస్ వారు ఒకసారి వార్తను ప్రచురించారని మనం మౌనంగా ఉండకూడదు. తీవ్రవాదులు ఏ చిన్న చర్యకు పాల్పడినను పెద్ద పెద్ద అక్షరాలతో పత్రికలలో ప్రచురిస్తుంటారు. ఫలితముగా ఇస్లాం వ్యతిరేక శక్తులకు ఇస్లాంకు వ్యతిరేకముగా మాట్లాడు అవకాశం లభిస్తుంది.

కొన్ని రోజుల క్రితం నేను జర్మని పర్యటనకు వెళ్ళినప్పుడు అక్కడి విద్యావంతులు ప్రత్యేకించి ఒక క్రైస్తవ ఫాద్రి కూడ ఇలాంటి అభిప్రాయాన్నే వ్యక్తపర్చారు. అనగా " మీరు ఇస్లాం బోధనలను పవిత్ర ఖుర్ఆన్‌ను ఆధారం చేసుకొని తెల్పుచున్నారు. ఈ బోధనలను గూర్చి తెలుసుకోవలసిన అవసరం జపానీయులకు చాలా గలదు. ఒక విధముగా ప్రపంచానికి కూడ అవసరమే." మరల వారిట్లనిరి. " మీరు బోధిస్తున్న ఈ బోధనలను కేవలం ఈ కార్యక్రమము వరకే పరిమితం చేయకుండా జపాన్‌లోని వివిధ ప్రాంతాలలో అనేక కార్యక్రమాలు చేపట్టి ఈ బోధనలను ప్రజానికి తెలియజేసినప్పుడే వీటి నుండి ప్రయోజనం చేకూరును." కావున న్యాయబద్ధులైన ముస్లిమేతరులు కూడ మీరు మౌనంగా ఉండకూడదని,

వివిధ కార్యక్రమాల ద్వారా ఈ బోధనలను ప్రజలందరికి పరిచయం చేయాలని ప్రోత్సహిస్తున్నారు.

ఇస్లాం ధర్మము యొక్క ప్రత్యేకతలను ఇతరులకు పరిచయం చేయడం కోసం ముందు పవిత్ర ఖుర్ఆన్ బోధనలను స్వయముగా నేర్చుకోవలసిన బాధ్యత ప్రతి అహ్మదీయుడిపై గలదు. ఆ తరువాత తమ మంచి నడవడిక ద్వారా ప్రపంచీకులను తమ వైపు ఆకర్షించు కోవడం కోసం ప్రయత్నించాలి. ఈ విజ్ఞానం మరియు ఆచరణలతోనే ఈ కాలములో మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శిష్యరికంలో చేరి పవిత్ర ఖుర్ఆన్ మరియు ఇస్లాం రక్షణ కార్యములో భాగస్వాములము కాగలము. అప్పుడే మనం ప్రపంచానికి ప్రపంచములో శాంతిని స్థాపించ దలచినచో అది కేవలం పవిత్ర ఖుర్ఆన్ బోధనల ద్వారానే సాధ్యమని చాటి చెప్పగలము.

నిజానికి ఇస్లాం బోధనలు స్నేహాన్ని పెంపొందించు బోధనలు. శాంతియుత సమాజాన్ని ఏర్పాటుచేయు బోధనలు. ప్రేమాభిమానాలను విస్తరింపజేయు బోధనలు. కొన్ని ముస్లిం సంఘాలు ఈ బోధనలను అనుసరించక పోయినచో ఇది వారి దురదృష్టం. పవిత్ర ఖుర్ఆన్ వాస్తవరూపంలో పదాలలో వారి వద్ద ఉన్నది, కాని వారు అందుకు అనుగుణముగా ఆచరించడం లేదు. పవిత్ర ఖుర్ఆన్ బోధనలను, ఆదేశాలను వారు తమ ఆచరణల ద్వారా రక్షించాలి కాని, వారు రక్షించడం లేదు. కావున ఆ రక్షణ చర్యలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు వారి జమాఅత్ సభ్యులే చేపట్టాలి. ప్రపంచ శాంతి, సామరస్యాలకు విఘాతం ఇస్లాం ధర్మముతో కలుగదని, ఇస్లాంకు వ్యతిరేకముగా నడుచుకునే వారితో కలుగుతుందని మనం మన పరిజ్ఞానం, నడవడికల ద్వారా ప్రపంచీకులకు తెలియజేయాలి. ..... ఇస్లాంకు తలవంపులు తెచ్చువారు అబద్ధం, అధర్మమును అనుసరి స్తున్నారు. వారి ఈ అబద్ధము, అధర్మము ప్రపంచాన్ని భయాందోళనలోకి నెట్టివేస్తుంది. వీరు తమ స్వప్రయోజనాల కోసం, భూగోళంలో తమ కంటూ ఒక దేశాన్ని ఏర్పాటు చేసుకోవడం కోసం, రాజకీయ సుస్థిరత కోసం అల్లర్లు, అలజడులు సృష్టిస్తున్నారు. ముస్లిం దేశాలలో చెలరేగుచున్న అల్లర్లకు అగ్రరాజ్యాలు కూడ ఒక కారణం. ఇరాక్ మరియు సిరియా దేశాలతో జరిగిన యుద్ధాల తరువాత ఏర్పడిన ఈ ముస్లిం తీవ్రవాద సంస్థల వలనే మా ప్రభుత్వాలకు సుస్థిరత ఏర్పడుతుందని నేడు పాశ్యాత్య మీడియాలో ఈ అగ్రరాజ్యాల అధికారులే నిర్మొహమాటంగా తెల్పుచున్నారు. ముస్లింలను మరియు ఇస్లాంకు వ్యతిరేకముగా నడుచుకొంటూ తీవ్రవాదులుగా ముద్రించ బడిన వారిని, ఇస్లాం బోధనలను తప్పుపట్టు విధముగా నడుచుకొను వారిని ఈ ప్రకటణకు కారకులు కాదని నేను తెలుపడం లేదు. మొత్తానికి ఈ మంట రాజుకోవడానికి అగ్రరాజ్యాలు ఆజ్యం పోస్తున్నాయని ఖచ్చితముగా చెప్పగలము. న్యాయబద్ధముగా నడుచుకోక పోవడం మరొక ముఖ్య కారణం. అందుకే ఇవన్ని జరుగుచున్నాయి. (జుమా ప్రసంగం డిసెంబర్ 11, 2015, బదర్ జనవరి 7-14, 2016).

✡✡✡✡✡

(పేజి నెం 6 తరువాత చదువుము.)

ఉన్నచో క్రైస్తవులు తమ శత్రువులతో వ్యవహరించినట్లు ఎన్నడు వ్యవహరించి ఉండేవారు కాదు. మథాలోజి చదివినచో క్రైస్తవులకు పూర్వము ఎన్ని ప్రార్థన మందిరాలు ఉండేవో తెలుస్తుంది. కాని నేడు వాటి అనవాళ్ళు కూడ ఎక్కడ కనిపించవు. ఉదా॥ కు పడామవుల వైభవంతమైన ప్రార్థన మందిరం ఉండేది. ఆ మందిరాన్ని ప్రదక్షణలు చేసుకొనుటకు అలెగ్జాండర్ కాలి నడకన వెళ్ళేవాడు. కాని నేడు ఆ మందిరం ఎక్కడ ఉండేది అనే విషయాన్ని ఎవరు కూడ చెప్పలేరు.

ప్రార్థన మందిరాలను కూల్చివేయునట్టి ఇంతటి కుంచిత మనస్థత్వమును, మొండివైఖరిని, ఈర్ష్యను, మూర్ఖత్వమును ఇస్లాం ధర్మము ఏ మాత్రం ఇష్టపడదు. ముసల్మానులు 800ల సంవత్సరాలు, 1000 సంవత్సరాలు, 1200ల సంవత్సరాలు పరిపాలించిన దేశాలలో నేటికి గుళు ళ్ళ గోపురాలు మనకు కనిపిస్తూనే ఉన్నాయి. వాటిని కూల్చి వేయలేదు. కాని ఎంతో విజ్ఞాన వంతులమని ప్రచారం చేసుకునే జాతిని పడామాలో ఉండే మందిరం ఎక్కడ ఉన్నది? అని అడిగినచో వారు సమాధాన మివ్వలేరు. అనవాళ్ళను కూడ చెరిపి వేశారు. అంతేగాకా బైబిల్ పవిత్రమైన నగరంగా పేర్కొనబడిన యెరూషలెంను కూడా నాశనం చేశారు. అక్కడ పందులను బలిచ్చారు. పందులు అపవిత్రం కావని ఎవరైన చెప్పగలరా?. కాని బైబిల్‌ను పఠించినచో అందుకు భిన్నముగా వీరి వ్యవహారములుండును.

అందుకు భిన్నముగా స్పేయిన్ మరియు ఫాలస్తీన్‌లలో ఎంతటి వైభవంతో ఇస్లాం పరిపాలన కొనసాగిందో చూడండి. అతి పురాతన మైన ప్రార్థనా మందిరాలలో ఏ ఒక్క దానిని కూడ చెడగొట్టలేదు. పైగా ఫారూఖ్ (రజి) తమ ఖిలాఫత్ కాలంలో ఒకసారి జెరూసలేంకు పర్యవేక్షనకు వెళ్ళినప్పుడు అక్కడి భిషప్ మా చర్చిలో నమాజ్ చేసుకోండి అని కోరెను. అందుకు ఫారుఖ్ (రజి) " చూడడానికి నీవు ముందు చూపు లేని వాడివిగా కనిపిస్తున్నావు. ఒకవేళ నేను ఇక్కడ నమాజ్ సల్పినచో ముసల్మానులు దీనిని మస్జిద్‌గా మార్చెదరు" అని సమాధాన మిచ్చిరి. మా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒకసారి నజ్రానుకు చెందిన కొందరు క్రైస్తవులు ఆదివారం రోజున వచ్చిరి. హుజూర్ (స) మా మస్జిద్‌లో మీ ప్రార్థనలు చేసుకొమ్మని అనుమతి నిచ్చిరి. బహుశా వారు రోమన్ కేథలిక్ వారు అయి ఉండవచ్చును. ఎంతో ప్రోత్సహాంతో వారికి అనుమతినివ్వడం జరిగింది. దీని ద్వారా వారు (స) ఎక్కడైతే ఉపకారమును సాధారణముగా చేసేవారో అక్కడ ధార్మిక పరిరక్షణ కూడ వారి సిద్ధాంతమనే విషయం తెలుస్తున్నది. భారత దేశానికి ఇస్లాం మొదటి శతకంలోనే అరబ్‌లు వచ్చారు. సుమారుగా 1100ల సంవత్సరాల వరకు ఇస్లామీయ పాలనను ఇక్కడి వారికి అందించారు.... ఇంతటి సుదీర్ఘ పరిపాలనలో భారతదేశ మందిరాలపైన ఇస్లామీయ ప్రభుత్వం ప్రభావం ఏ విధముగా ఉన్నది?. ఆ మందిరాలే ప్రత్యక్ష సాక్షాలుగా నిలుస్తున్నాయి. (హఖాయిఖుల్ ఫుర్ఖాన్, సంపుటి 3, పుట 154-157). ✡✡✡✡✡

(పేజి నెం 7 తరువాత చదువుము.)

అందుకే ఆ యుద్ధాల ఫలితాలు కూడ చిన్నవిగానే ఉండెను. కాని పవిత్ర ఖుర్ఆన్‌తో చేయవలసి వచ్చిన ఆ యుద్ధం మాత్రం అరబ్ వారితో, ఈరాన్ వారితో, తరువాత కాలంలో ప్రపంచం మొత్తంతో చేయవలసి వచ్చింది. ఇప్పటికి జరుగుతున్నాయి. ఏ రోజున ఈ యుద్ధం ముగిసి ప్రతిఫలము లభించునో ఆ రోజున ప్రపంచీకులందరి హృదయాలు ఇస్లాం కొరకు తెరుచుకొనును. అప్పుడు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రాజ్యాధికారం మైదానాలు, సముద్రాలను దాటుతూ ప్రపంచపు నలుమూలలకు విస్తరించును. అందుకు భిన్నముగా ఈ ఖడ్గపు యుద్ధాలను చూసినచో వాటి ప్రతి ఫలములు చాలా చిన్నవిగా ఉండును. ఇక్కడ అశ్చర్యకర విషయమే మనగా, ఇన్ని స్పష్టమైన సూక్తులు ఉన్నప్పటికి పాశ్చాత్య దేశస్థులు మాత్రం నేటికి ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధాల ద్వారానే తమ శత్రువులను జయించారని ఆరోపణలు చేస్తున్నారు. ఒకవేళ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాధించిన విజయాలన్ని యుద్ధాలపైనే ఆధారపడి యున్నచో మరి పవిత్ర ఖుర్ఆన్ ఆ యుద్ధాలను చిన్న యుద్ధాలుగా, పవిత్ర ఖుర్ఆన్ ద్వారా చేయు యుద్ధాన్నే గొప్ప యుద్ధముగా ఎందుకు ప్రకటించింది?. అల్లాహ్ తాలా ఎందుకు جَاهِدْهُمْ بِهٖ جِهَادًا كَبِيْرًا అని ఆదేశించాడు?. అనగా ఓ ముహమ్మద్ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం నీవు పవిత్ర ఖుర్ఆన్ అనే ఆయుధంతోనే యుద్ధం చేయుము. నీవు నీ శత్రువులపై ఈ ఆయుధంతోనే దాడి చేయుము. ఈ యుద్ధమే గొప్ప యుద్ధం.

మరొక విచిత్రమైన విషయమేమనగా, ఖడ్గముతో చేయు యుద్ధం చిన్నదని, ఆధారాలు, నిదర్శనాలతో చేయు యుద్ధమే గొప్ప యుద్ధమని రెండు యుద్ధాలను గూర్చి తెల్పునట్టి ఈ సూక్తి ఫుర్ఖాన్ అధ్యాయములో గలదు. ఈ అధ్యాయము మక్కాలో అవతరించింది. అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలోనే ఉన్నారు. అప్పటికి సైన్యమే లేకుండెను.

పైగా నీవు నీ శత్రువులతో రెండు విధాలుగా యుద్ధం చేయుదువు, ఒకటి ఖడ్గముతో మరొకటి పవిత్ర్ ఖుర్ఆన్ ఆధారాలతో, కాని ఖడ్గంతో చేయు యుద్ధం చిన్నది, పవిత్ర ఖుర్ఆన్‌తో చేయు యుద్ధమే గొప్పది అని అల్లాహ్ తాలా హుజూర్ (స)కు తెలుపుటకు వారి (స) ఆధీనములో ఏ రాజ్యం కూడ లేకుండెను. స్వయముగా రసూలుల్లాహ్ సల్లలాలహు అలైహి వసల్లం కూడ ఈ భేదాన్ని رَجَعْنَامِنَ الْجِهَادِ الْاَصْغَرِ اِلَى الْجِهَادِ الْاَكْبَرِ (రద్దల్ ముఖ్తార్ అలా దరుల్ ముఖ్తార్, సంపుటి 3, పుట 235) అను పదాల ద్వారా తెలిపిరి. అనగా మనం ఒక చిన్న యుద్ధం నుండి గొప్ప యుద్ధం వైపు వెళ్ళుచున్నాము. అనగా ఆధారాలు, నిదర్శనాలతో చేయు యుద్ధం. పవిత్ర ఖుర్ఆన్ బోధనలను వ్యాపింపజేయు నట్టి యుద్ధం. కావున దీని ద్వారా తెలియునదేమనగా పవిత్ర ఖుర్ఆన్ తెల్పిన ఆధారాలు, నిదర్శనాల ద్వారా చేయు యుద్ధమే గొప్ప యుద్ధమని, ఖడ్గము ద్వారా చేయు యుద్ధం చిన్న యుద్ధమని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారే నిర్ధారించిరి. (తఫ్సీరే కబీర్ సంపుటి 7, పుట 471)

✡✡✡✡✡

(పేజి నెం 8 తరువాత చదువుము.)

వీటి మధ్య అవినాభావ సంబంధం గలదు. ఎందుకనగా పవిత్ర ఖుర్ఆన్ బోధనలు, పవిత్ర ఖుర్ఆన్ తేజస్సుల సహాయ సహకారములు లేకుండా మనస్సుకు వ్యతిరేకముగా జీహాద్ చేయడం సాధ్యముకాదు. అయినా కూడ మనస్సుకు వ్యతిరేకముగా చేయునట్టి జీహాద్‌కే మొదటి ప్రాధాన్యత లభిస్తుంది. అలా కానిచో స్వయముగా ఆచరించకుండా ఇతరులకు ఆదేశించినట్లు అవుతుంది. అందుకే పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలనుసారం జ్ఞానేంద్రియాలకు వ్యతిరేకముగా చేయు జీహాద్ అనగా మనస్సును సంస్కరించుకొను జీహాద్ మరియు పవిత్ర ఖుర్ఆన్ వెలుగుల ద్వారా ప్రపంచంలో ఉన్న షైతాన్ అంధాకారాలను దూరం చేయుటకు చేయు జీహాద్‌లు ఒక దానితో మరొకటి మమేకమై యుండును.

మానవుని కోరికలు, షైతాన్ భ్రమలు మానవుని మనస్సును చుట్టు ముట్టుటకు ప్రయత్నించి, అతనికి మరియు అతని సృష్టికర్తకు మధ్యలో దూరాన్ని పెంచుటకు ప్రయత్నించినచో వాటి నుండి రక్షించుకొనుటకు అనగా మనస్సును సంస్కరించుకొనుటకు మానవుడు పవిత్ర ఖుర్ఆన్‌ను మాధ్యమముగా చేసుకొనును. ఆ తరువాత పవిత్ర ఖుర్ఆన్ వెలుగులను వ్యాపింప జేయుటకు పవిత్ర ఖుర్ఆన్ వెలుగు లతోనే సాధ్యమగును. అందుకే ఇలా తెలుపడం జరిగింది.

محمد ہست برہانِ محمد

అదే విధముగా మరొక వాస్తవమేమనగా, (అల్లాహ్ తాలా కోరుకున్నట్లుగా) ఖుర్ఆన్ వెలుగులను వ్యాపింపజేయడం మరియు పవిత్ర ఖుర్ఆన్ రాజ్యమును సుస్థిర పర్చడం ఖుర్ఆన్ వెలుగులు లేకుండా సాధ్యము కాదు. అందుకే ముందుగా తమ మనస్సు ఈ వెలుగులను అంతర్లీనం చేసుకున్నచో తిరిగి ఆ వెలుగుల సహాయము తోనే ప్రపంచ సంస్కరణ చర్యలు చేవట్టుటకు బయటికి వెళ్ళవచ్చును. తద్వారా పవిత్ర ఖుర్ఆన్ బోధనలను విస్తరింప జేయవచ్చును. ఇది రెండవ రకమైన జీహాద్. అనగా మనస్సును సంస్కరించుకొని, మానవ జాతిని పవిత్ర ఖుర్ఆన్ బోధనల ద్వారా ప్రకాశితులను చేయడం.

మూడవ రకమైన జీహాద్ ఏమిటనగా, షైతాన్ తన ఖడ్గమును తన ఒరలోనుండి బయటికి తీసి ప్రాపంచిక, ఆర్థిక బలాబలాలతో ఆధ్యాత్మిక పరంపరను అణగద్రొక్కుటకు ప్రయత్నించినచో, దేవుని అభయమును పొందుతూ, దుఆలతో అతని అనుగ్రహాన్ని సంపాదిస్తూ ఆ ఖడ్గమును ముక్కలు ముక్కలు చేయడం, దానిని నిర్వీర్యం చేయడమే ఈ మూడవ రకమైన జీహాద్. ఇది అన్నింటికన్న చిన్న జీహాద్. అందుకే దీనిని జీహాదే అస్గర్ అని అంటారు.

........ మొత్తానికి అల్లాహ్ తాలా మనకు జీహాద్ చేయుటకు అనుమతినిచ్చాడు. ఇది మనపై, మన సమాజంపై ఆధిక్యతను సంతరించుకుంది. జీహాద్ అనే ఈ ఆదేశ స్ఫూర్తితో కేవలం ప్రయత్నించుము, కృషి చేయుమని అల్లాహ్ తాలా మనలను ఆదేశించకుండా పూర్తి స్థాయిలో ప్రయత్నించుము, పూర్తి స్థాయిలో కృషిచేయుమని సూచించెను. ఒకవేళ ఏ వ్యక్తి ప్రయత్నము, కృషి వాటి శిఖర స్థాయికి చేరనిచో అతని జీహాద్ జీహాద్‌యే అనబడదు. మనం చేయు ప్రతి సత్కార్యము, మన ప్రయత్నము, కృషి వలన దాని శిఖర స్థాయికి చేరుకున్నచో అది ఇస్లాం భావరీత్య జీహాద్ అనబడును. అనగా దేవుని ప్రీతినిపొందుటకు మాధ్యమమగును. కాని ఒకవేళ మనం తలపెట్టిన కార్యము నిర్లక్ష్యము, జాప్యం, నత్తనడకగా కొనసాగుచున్నచో ఆపై మనలను కేవలం ప్రయత్నించుము, కృషిచేయుమని ఆదేశించకుండా పూర్తి స్థాయిలో ప్రయత్నించుము, కృషిచేయుము అని ఆదేశించిన విషయం మన మేదస్సులో లేనిచో అప్పుడు అది ఇస్లాం రీత్య జీహాద్ అనబడదు. (ఖుత్బాతే నాసిర్, సంపుటి 4, పుట 295, జుమా ప్రసంగం జులై 21, 1972).

✡✡✡✡✡

(పేజి నెం 9 తరువాత చదువుము.)

వీటి ఫలితముగా ప్రపంచ దేశాలు ముసల్మానులను ఇంకా చిన్న చూపుతో చూస్తున్నాయి. ఆపై వారి హృదయాలలో ఈ ముస్లిం దేశాల నాయకులు బహిరంగముగా ఇస్లామీ జీహాద్ అంటే ఖడ్గపు బలంతో ఇతరుల సిద్ధాంతాలను మార్చడం కాదని, అన్ని పోరాటలలో అల్లాహ్ పేరును ఉపయోగించరాదని తెల్పుతూనే వారికి అవసరం వచ్చిన ప్రతిసారి ఈ ఆలోచనలతోనే సహాయంను పొందుతుంటారు అనే నమ్మకంను కుదుర్చుకుంటారు. అన్ని చోట్ల ఈ విధముగానే జరుగుతుంది. జరుగుతూ వస్తుంది. (ఖుత్బాతే తాహిర్, సంపుటి 10, పుట 178, జుమా ప్రసంగం మార్చి 1, 1991).

## నిజమైన, ప్రథమమైన, గొప్పదైన జీహాద్ అనగా దైవ ప్రాణులను తమ సృష్టికర్తవైపు ఆహ్వానించడం.

اُدْعُ اِلٰى سَبِيْلِ رَبِّكَ بِالْحِكْمَةِ وَالْمَوْعِظَةِ الْحَسَنَةِ وَجَادِلْهُمْ بِالَّتِيْ هِيَ اَحْسَنُ ۚ اِنَّ رَبَّكَ هُوَ اَعْلَمُ بِمَنْ ضَلَّ عَنْ سَبِيْلِهٖ وَهُوَ اَعْلَمُ بِالْمُهْتَدِيْنَ ○ (النحل:126)

నేను పఠించిన ఈ సూక్తి అల్లాహ్ మార్గములో చేయు జీహాద్ అంశంను గూర్చి వివరముగా తెల్పుతుంది. ఇది నిజమైన, ప్రథమమైన, గొప్పదైన జీహాద్ అనబడుతుంది. అనగా దైవ ప్రాణులను తమ సృష్టికర్తవైపు ఆహ్వానించడం. ఈ జీహాద్ ఏ విధముగా చేయబడు తుంది?, ఇందుకు ఏ ఆయుధాలను ఉపయోగిస్తారు?. ఈ ప్రశ్నలకు اُدْعُ اِلٰى سَبِيْلِ رَبِّكَ بِالْحِكْمَةِ అను ఈ సూక్తియే సమాధాన మిస్తుంది. అనగా మీ సృష్టి కర్త మార్గమువైపు వివేకముతో అతని ప్రాణులను ఆహ్వానించుము. అంతేగానికి ఖడ్గాలతోగాని, బాణాలతో గాని, భయబ్రాంతులకు గురి చేసిగాని, ప్రలోభాలకు గురి చేసి గాని ఆహ్వానించకుము. కేవలం విజ్ఞతతో ఆహ్వానించుము. అంతేగాకుండా وَالْمَوْعِظَةِ الْحَسَنَةِతో అనగా మనస్సును తమవైపు ఆకర్షించునట్లుగా, మంచి ఉపదేశముల ద్వారా ఆహ్వానించండి. ఆ తరువాత ఒకవేళ వారితో పోరాడవలసి వచ్చినచో وَجَادِلْهُمْ بِالَّتِيْ هِيَ اَحْسَنُ ప్రకారము గా అనగా శ్రేష్టమైన విధముగా పోరాడుము, ఆమోదయోగ్యమైన ఆధారాలను ప్రవేశపెట్టుము. శ్రేష్టమైన విధముగా అనగా మనస్సుకు హత్తుకునే విధముగా ఆధారాలను వినిపించుము. ఎందుకనగా మనస్సును జయించడమే ఉద్దేశం. అంతేగాని మనషులను ఓడించడం ఉద్దేశం కాదు. ఈ మొదటి మరియు ప్రాధాన్యత గల జీహాద్ వైపుకే పవిత్ర ఖుర్ఆన్ ప్రతి విశ్వాసున్ని ఆహ్వానిస్తుంది. ఈ జీహాద్ చేయు విధానమును గూర్చి ఎంతో స్పష్టముగా తెలుపడం జరిగింది. ఈ జీహాద్‌లో ఉపయోగించే ఆయుధాలను గూర్చి కూడ తెలిపింది.

(ఖుత్బాతే తాహిర్, సంపుటి 10, పుట 869, జుమా ప్రసంగం నవంబర్ 8, 1991).

అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ప్రతి సంవత్సరము శాంతి సమావేశాలను నిర్వహిస్తుంది. ఆయా సమావేశాలలో ప్రస్తుతం ప్రపంచములో నెలకొన్న పరిస్థితులు, ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి చర్చించుకోవడం జరుగుతుంది. వాటిని ఇస్లామీయ బోధనల అనుసారం నేను పరిష్కారమార్గలను తెలుపుతుంటాను.

నేడు ప్రపంచ శాంతి భద్రతలకు విఘాతం కల్పించే యుద్ధాలను, తగాదలను నిర్మూలించి, ఒక శాంతి యుత సమాజాన్ని నిర్మించాలని, అందులో ప్రతి జాతి ఇతర జాతుల హక్కులను చెల్లించు విధముగా పరస్పరం కలసి మెలసి ఉండాలని మీరు కూడ ఖచ్చితముగా కోరుకుంటున్నట్లుగా నేను భావిస్తున్నాను. కాని చాలా విచారకరమైన అంశమేమనగా, యుద్ధాలు, ఇరు దేశాల తగాదల నుండి తమను తాము దూరంగా ఉండుటకు బదులు ప్రతి సంవత్సరం అందుకు భిన్నముగా వ్యవహరిస్తున్నట్లు కనిపించడం చాలా బాధాకరం. శత్రుత్వములు తీవ్రమవుచున్నాయి.

ప్రపంచ పరిస్థితులు చాలా వేగంగా మారిపోతున్నాయి.... పాశ్చాత్యా దేశాలు అనేక వర్గాలుగా విడిపోయాయి. గత 70 సంవత్సరాలలో వెలువడని ఒక ప్రత్యేక మార్పు నేడు వెలువడింది. అదేమిటనగా, గతంలో మనం అమెరికాను ఒక మార్గదర్శక దేశంగా చూసేవారము, కాని నేడు మనం స్వయం ప్రతిపత్తి కొరకు ఐరోపా దేశాలను యుద్ధం చేయడంను చూస్తున్నాము.

వలస వాదుల సమస్యలకు సుదీర్ఘ పరిష్కారం ఏమిటనగా, యుద్ధాల వలన భయాందోళనలు తలెత్తిన దేశాలలో శాంతియుత వాతవరణంను నెలకొల్పుటకు ప్రయత్నించాలి. అక్కడ నిస్సహాయ స్థితిలో జీవనం కొనసాగిస్తున్న ప్రజలు భయాందోళనలతో, పేదరికంతో తప్పని పరిస్థితితో జీవనం జీవించేలా కాకుండా వారికి సహకరించుటకు ప్రయత్నించాలి. తద్వారా ప్రజలు వారి పాదాలపై వారు నిలబడి ప్రశాంతమైన జీవనాన్ని జీవించెదరు.

శాంతి స్థాపనకు ఏర్పాటు చేయబడిన అంతర్జాతీయ సంస్థలు, ప్రత్యేకించి మానవ హక్కుల సంఘాలు వంటివి చట్ట పరిదిలో ఉంటూ శాంతిని ఆకాక్షించు ప్రజల హక్కులను కాపాడుటకు, సమాజంలో న్యాయము, ధర్మములను నెలకొల్పుటకు న్యాయబద్ధమైన, సమంజసమైన ఒత్తిడిని ఆయా ప్రభుత్వాలపై తీసుకరావలెను.

మానవ హక్కుల సంఘాలు అన్ని దేశాలలో ఒకే విధానాన్ని పాటించాలి. అంతేగాని సమస్యలను పరిష్కరించుటలో అగ్రరాజ్యాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఒకే వైపు మొగ్గు చూపకూడదు. శాంతి స్థాపనకు ఇది ముఖ్యమైన సూత్రము. ఈ సూత్రమును ఆచరించినప్పుడే మనం ప్రపంచంలో శాంతిని స్థాపించగలము. మానవజాతిని అతి భయంకరమైన వినాశనం నుండి కాపాడు మార్గం ఇదొక్కటే.

దివి:మార్చి 9, 2019లో అహ్మదియ్య జమాఅత్ ఇంగ్లాండ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 16వ జాతీయ శాంతి సదస్సులో సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ప్రసంగం ఉర్దు అనువాదంలో....

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం.

గౌరవనీయులైన అతిథులకు........

అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర కాతహు.

అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ప్రతి సంవత్సరము శాంతి సమావేశాలను నిర్వహిస్తుంది. ఆయా సమావేశాలలో ప్రస్తుతం ప్రపంచములో నెలకొన్న పరిస్థితులు, ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి చర్చించుకోవడం జరుగుతుంది. వాటిని ఇస్లామీయ బోధనల అనుసారం నేను పరిష్కారమార్గలను తెలుపుతుంటాను. ఈ సమావేశం వలన అంతర్జాతీయ స్థాయిలో ఎలాంటి మార్పులు కల్గుతున్నాయి అనే విషయానికి వచ్చినచో నేను ముందుగానే తెల్పినాను. అట్టి మార్పులను గూర్చి నాకు ఏమి తెలియదు. కావున మనం ఇతర దేశాలపై, ఇతరులపై ఈ సమావేశం ఎలాంటి ప్రభావం చూపుతుంది అనే విషయాలను ప్రక్కన పెట్టి కేవలం శాంతి, సమన్యాయముల స్థాపనకు మనవంతుగా మనం ప్రయత్నంచేస్తూ ముందుకు వెళ్ళినచో తప్పక సత్ఫలితాలు వచ్చును. మా వలే మీరందరు కూడ ప్రపంచంలో నిజమైన శాంతిని నెలకొలపాలని ఆశిస్తున్నారని భావిస్తున్నాను.

నేడు ప్రపంచ శాంతి భద్రతలకు విఘాతం కల్పించే యుద్ధాలను, తగాదలను నిర్మూలించి, ఒక శాంతి యుత సమాజాన్ని నిర్మించాలని, అందులో ప్రతి జాతి ఇతర జాతుల హక్కులను చెల్లించు విధముగా పరస్పరం కలసి మెలసి ఉండాలని మీరు కూడ ఖచ్చితముగా కోరుకుంటున్నట్లుగా నేను భావిస్తున్నాను. కాని చాలా విచారకరమైన అంశమేమనగా, యుద్ధాలు, ఇరు దేశాల తగాదల నుండి తమను తాము దూరంగా ఉండుటకు బదులు ప్రతి సంవత్సరం అందుకు భిన్నముగా వ్యవహరిస్తున్నట్లు కనిపించడం చాలా బాధాకరం. శత్రుత్వములు తీవ్రమవుచున్నాయి. యుద్ధం కోసం క్రొత్త క్రొత్త కారణాలను అన్వేషిస్తున్నారు. గతంలో ఉన్నటువంటి శత్రుత్వాలు అంతమవుతాయని చూస్తుంటే అది కూడ జరగడం లేదు.

మొత్తానికి మనందరికి దిగజారుతున్న ప్రపంచ పరిస్థితులను గూర్చి అవగాహన ఉంది. కాని కొంత మందికి కొన్ని దేశాల మధ్య ఏర్పడుచున్న విభేదాలను గూర్చి, ఆ విభేదాలు ఎంతటి భయంకరమైన పరిణామాలను సృష్టిస్తాయి అనే విషయాలను గూర్చిన కనీస అవగాహన కూడ లేదు. ఉదా॥ బ్లోమ్‌బెర్గ్ బిజినెస్ వీక్ గత సంచికలో పీటర్ కాయి అనే రచయిత ఒక ఆర్టికల్‌ను ఈ విధముగా వ్రాసారు: "నేడు ప్రపంచములో కొన్ని గంటలలోన్నే భూమిపై నుండి మానవ నాగరికతను నాశనం చేయునన్ని పరమాణు ఆయుధాలు ఉన్నప్పటికి ఈ పరమాణు యుద్ధాలను గూర్చి ప్రజలకు ఎలాంటి పట్టింపు లేకపోవడం చాలా శోచనీయం....... ప్రస్తుతం అమెరికా మరియు రష్యాల మధ్య పరమాణు ఆయుధాలను విక్రయించకూడదనే ఒప్పందం రద్దు అయి పోయింది. కావున ఈ విషయంపై చాలా శ్రద్ధను కనబర్చవలసిన అవసరం ఉంది. పరమాణు ఆయుధాల పోటా పోటీల ఒక నూతన యుగం ప్రారంభమవుతుందని ఒక విధముగా భావించవచ్చును. కావున ఇలాంటి సమయంలో సాధారణ మానవుడు ఏమి చేయగలడనే ప్రశ్న తలెత్తుతుంది. అందుకు సమాధానమేమనగా, ఆయుధాలను విక్రయించకూడదనే అంశం ప్రజల ఒత్తడివలనే ఆచరణలోకి వచ్చును. అనగా మానవత్వం అనే నినాదం ముందు ఆయుధాల వ్యాపారాలు, ఎల్లప్పుడు యుద్ధం కోసం వేచి చూడడం వంటి ప్రపంచ అధికారుల ఆలోచనలు అణిగిపోతాయి."

వ్యాసకర్త తన వ్యాసంలో మిడ్డిల్ బర్రి ఆఫ్ ఇంటర్నేషనల్ స్టడీస్‌తో

అనుసంధానమైన నికోలాయి సోకోవ్ నుండి వెలువడిన ఒక హెచ్చరికను కూడ జోడించెను. ఆ హెచ్చరిక ఇలా గలదు: "సంకేతాలన్నింటిని చూసినచో యురోపియన్ దేశాలన్ని భయంకర స్థాయిలో పరమాణు ఆయుధాలను, సాధారణ యుద్ధ పరికరాలను విక్రయించే విషయంలో ఒకదేశం మరొక దేశంతో పోటిపడుటకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తుంది."

ఈ వ్యాసంలోని ఒక భాగంలో ప్రపంచ వ్యాప్తముగా ఆయుధాల విక్రయం అనే ఒక పోటితత్వం ప్రారంభమైనది. కావున పరమాణు యుద్ధ పరిణామాలను సాధారణ పరిణామాలుగా భావించకూడదనే విషయంపై ప్రత్యేక శ్రద్ధను చూపించడం జరిగింది.

భారత మరియు పాకిస్తాన్ దేశాలలో ఒక్కసారిగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు ప్రపంచం ముందు గలవు. ఈ రెండు దేశాలు కూడ పరమాణు దేశాలే. ఈ రెండు దేశాలు కొన్ని ఇతర దేశాలతో బహిరంగముగా, రాహస్యపూరిత స్నేహపూరిత ఒప్పందాలు చేసుకున్నాయి. కావున ఆ రెండు దేశాల మధ్య ఏ కారణం చేతనైన యుద్ధం ప్రారంభమైనచో వాటి ఒప్పందాల వలన ప్రపంచములో చాలా భయంకర వినాశనం జరగవచ్చును.

పరమాణు శక్తి గల కొన్ని అగ్రరాజ్యాలు పరమాణు ఆయుధాలను ఉపయోగించడం కోసం అనుక్షణం వేచిచూస్తున్నాయని నేను అనేక సందర్భాలలో తెలియపర్చడం జరిగింది. దీని బట్టి చూసినచో వాటిని పరమాణు ఆయుధాల వినాశనకర దుష్ఫలితాలను గుర్చి అవగాహనలేదని అనిపిస్తుంది. ఈ ఆయుధాలను ఏ శత్రుదేశాలపైన అవి ఉపయోగించాలని చూస్తున్నాయో ఆయా దేశాలు పూర్తిగా వినాశం కావడంతో పాటు వాటి వినియోగం వలన ప్రపంచ శాంతి భద్రతలకు విఘాతం కల్గును. కావున అన్ని దేశాల పాలకులు కేవలం వారి వారి దేశ ప్రయోజనాలను మాత్రమే పరిగణలోకి తీసుకోకుండ ప్రపంచ ప్రజల ప్రయోజనాలను కూడ పరిగణలోకి తీసుకోవాలి. శాంతి భద్రతలను విస్తరించుటకు ఇతర దేశాలతో, జాతులతో చర్చలు జరుపుటకు చాలా ప్రాధాన్యత నివ్వాలి. ప్రతి జాతి సహన స్ఫూర్తిని కల్గి ప్రపంచములో శాంతి విస్తరణ వంటి ముఖ్యమైన అంశాల అమలుకు ప్రయత్నించాలి.

స్పేగల్ ఆన్‌లైన్‌కు కొన్ని రోజుల క్రితం ఇంటర్వ్యూ ఇచ్చినటు వంటి జర్మని మాజి వ్యవహారల శాఖ మంత్రిగారు " నేటి భౌగోళిక రాజకీయాల వలన వెలువడే దుష్పరిణామాలను ప్రపంచీకులు లెక్క చేయడం లేదని వారు హెచ్చరించారు. మరల వారు 1945 నుండి 1989 వరకు గల ప్రపంచ పరిస్థితులను అధ్యాయణం చేసి ఇలా తెల్పిరి. " ప్రపంచ పరిస్థితులు చాలా వేగంగా మారిపోతున్నాయి.... పాశ్చాత్యా దేశాలు అనేక వర్గాలుగా విడిపోయాయి. గత 70 సంవత్సరాలలో వెలువడని ఒక ప్రత్యేక మార్పు నేడు వెలువడింది. అదేమిటనగా, గతంలో మనం అమెరికాను ఒక మార్గదర్శక దేశంగా చూసేవారము, కాని నేడు మనం స్వయం ప్రతిపత్తి కొరకు ఐరోపా దేశాలను యుద్ధం చేయడంను చూస్తున్నాము."

అదే విధముగా న్యూయార్క్ టైమ్స్‌కు చెందిన ఒక ఆర్టికల్‌లో రష్యా మాజి మార్గదర్శకులు మిక్‌హిల్ గోర్‌బచివ్ గారు ఇలా తెల్పిరి. అమెరికా మరియు రష్యా దేశాల మధ్య కొన్ని రోజుల క్రితమే ట్రేటీ ఐ.ఎన్.ఎఫ్ ఒప్పందం ముగిసిపోయినందున ప్రపంచంలో పరమాణు ఆయుధాల ఒక నూతన యుగం అవిష్కరణ ప్రారంభమైందని చెప్పుకోవచ్చును. మరల వారిట్లు వ్రాసిరి: "ఆయుధాల పోటిలో ఒక క్రొత్తదనం చోటుచేసుకుంది. ట్రేటి ఐ.ఎన్.ఎఫ్ (ఆయుధాలు విక్రయించ కూడదు అనే ఒప్పందం) ముగిసిపోవడం వలన ప్రపంచంలో బలవంతముగా ఎదగవలసిన సైనికీకరణలో ఎలాంటి క్రొత్తదనం చోటు చేసుకోలేదు. గతంలో అనగా 2002లో అమెరికా ఆంటి బల్లాస్టిక్ మిసైల్ ఒప్పందాన్ని తిరస్కరించింది. ఈ సంవత్సరము ఈరాన్‌తో చేసుకోవలసిన న్యూక్లియర్ ఆయుధాల ఒప్పందం నుండి దూరము ఒడడం కూడ ఆ ఆలోచనల ధోరణిగానే చెప్పుకోవచ్చును. సైనిక వ్యయం ఆకాశానంటుకుంది. అయినా కూడ రోజు రోజుకు ఈ ఖర్చు పెరుగుతూనే ఉంది. "

ఈ పరమాణు యుద్ధం దుష్పరిణామాలను గూర్చి తెల్పుచూ గోర్బా చూవ్ గారిట్లనిరి. " అందరు కలసి తమకు వ్యతిరేకముగా తామే చేయు యుద్ధంలో ఎవరు విజయం సాధించలేరు. ప్రత్యేకించి వారు పరమాణు యుద్ధానికి సన్నహాలు చేసుకుంటున్నచో. అడ్డగోలు ఆయుధాల విక్రయం, అంతర్జాతీయ స్థాయిలో విభేధాలు, అంతర్జాతీయ స్థాయిలో శత్రుత్వాలు, విశ్వాస ఘాతకం వంటివి రగిలే మంటకు ఆజ్యాం పోస్తున్నట్లు ఉండును అనే ఆలోచనను ఎవరు కూడ ఖండించలేరు."

కావున అనుభవజ్ఞులైన పరిశీలకులు, రాజకీయ నాయకులు పరమాణు యుద్ధం జరగడం సాధ్యం కానిది కాదని, రోజు రోజుకు యుద్ధ వాతవరణం నెలకొంటుందని, దీనిని తక్కువ చూపుగా చూడలేమనే ఫలితానికి చేరుకున్నారు.

ఒకవేళ మనం నేటి ప్రపంచంలోని ధరల పెరుగదలనే తీసుకున్నచో ప్రపంచం వినాశనం వైపు పరుగెత్తుచున్నదనే విషయం చాలా స్పష్టముగా అర్థమవుతుంది. గత సంవత్సరం అమెరికా ఉత్తర కొరియాతో ఒక చారిత్రాత్మక శాంతి ఒప్పందను చేసుకోబోతుందని ఎంతో నమ్మకముగా ప్రకటణ చేసింది. కాని అందులో దానికి ఎలాంటి సఫలత లభించలేదని ఈ ఘటనల ద్వారా మనకు స్పష్టముగా తెలుస్తుంది.

ఇవియే గాకుండా మధ్య ఆసియాలో కూడ ఈ తగాదలు రోజు రోజుకు తీవ్రమవుచున్నాయి. గత 10 సంవత్సరాలుగా సిరియా దేశంలో రక్తపాతం కొనసాగుతుంది. దేశ వ్యవస్థ అంత అస్తవ్యస్తమైంది. వర్గాపోరాటాలు చివరి దశకు చేరుకున్నాయని వివరణలు ఇస్తున్నారు. కాని గత 10 సంవత్సరాలలో చూసుకున్నచో కొన్ని లక్షల మంది చంపడం, మరి కొన్ని లక్షల మంది నిరాశ్రయులను చేయడం మినహా వారు ఏమి సాధించారు?. వారు చేసిన ఈ చర్యల వలన ఒక్క మంచి ప్రయోజనాన్ని చూపలేక పోయారు. నేటికి కూడ భవిష్యత్తు అగమ్య గోచరముగా, ఆందోళన కరంగానే ఉంది. ఎందుకనగా భవిష్యత్తులో సిరియా నుండి స్వీయ ప్రయోజనాలను పొందాలనుకున్న దేశాలలో విభేదాలు పెరిగిపోతున్నాయి. ఒకవైపు రష్యా, టర్కి ఐక్యతను ప్రకటిస్తున్నాయి. మరోవైపు అమెరికా, సౌది అరబ్‌లు ఈరాన్‌పై ఒత్తిడి పెంచుతున్నాయి. అంతటితో ఆగకుండా ఆ దేశంపై నిబంధనలు విధిస్తున్నాయి. కాని రాజకీయ నిపుణులు మాత్రం ఈ ఇరుదేశాలు మధ్య ఆసియాలో తమ ఆధిపత్యం కోసం ఇలా వ్యవహరిస్తున్నాయని తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

మరొక భయంకరమైన విషయమేమనగా టర్కి మరియు కుర్ద్ ప్రజల మధ్య పెరుగుచున్న విభేదాలు. కుర్ద్ ప్రజలు స్వయం ప్రతిపత్తిని సాధించుకొనుటకు ప్రయత్నిస్తుంది.

కావున ప్రపంచం ఎంతటి ఘోరమైన దుస్థితిలో చిక్కుకున్నదనగా ఒక సమస్య మరొక సమస్య తలెత్తుటకు కారణమవుతుంది. ఎందుకనగా పరస్పర శత్రుత్వాలు, విరోధాలు గతంలో కంటే ఎక్కువగా పెరిగి పోవుచున్నాయి. ఈ సమస్యలు మనలను చివరికి ఎక్కడికి చేర్చుతాయి, వాటి పరిణామాలు ఎంత భయంకరముగా ఉంటాయి అనే విషయం ఎవరికి అర్థం కావడం లేదు. ఇవన్ని కేవలం నేను అంచన వేసుకోవడానికే ప్రస్తావించాను. ఇవి గాకుండా ప్రపంచ శాంతి సామరస్యతలకు ఎంతో విఘాతం కల్గునట్టి అనేక సమస్యాత్మక అంశాలు కూడ గలవు.

ఉదాహరణకు ఉగ్రవాద సంస్థ అయినా దాఇష్ నేడు అంతమొందు దశలో ఉందని, వారి పేరు మోసిన ఖిలాఫత్ నామరూపాలు లేకుండా అయింది అని అంటూ ఉంటారు. కాని కొందరు విశ్లేషకులు దాఇష్ తన ప్రాంతములో అధికారమును కోల్పోయిందని, కాని దాని తీవ్రవాద సిద్ధాంతాలు అక్కడి ప్రజల నరనరాలలో జీర్ణించుకపోయాయని, దాని సభ్యులలో కొందరు ప్రాణాలతో భయటపడి ప్రపంచంలోని వివిధ దేశాలలో తలదాచు కున్నారని, ఏదో ఒకరోజు మరల శక్తిని కూడగట్టుకొని యూరప్ లేదా ఇతర దేశాలపై ఒక్కసారిగా దాడి చేయవచ్చునని వాదిస్తుంటారు. మొత్తానికి పాశ్చాత్య దేశాలలో జాతివాదం అనే దెయ్యం మరల తలకెక్కింది. అందుకే కుడివైపు దేశాలతో సంబంధములు పెట్టుకుని ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు పెట్టుకొనుచున్నారు.

ఈ పార్టీలకు నిశ్చయముగా స్పష్టమైన రాజకీయ అండదండలు లేవు. కాని సమాజంలో అన్నిచోట్ల సమన్యాయము కొనసాగనంత వరకు ఇలాంటి పార్టీలు ఆమోదింపబడుతాయి. వారు ఆమోదింప బడుటకు గల ప్రాథమిక, ముఖ్య కారణం వలస వాదుల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోవడం. ఫలితముగా ప్రజలలో ఆందోళన కూడ పెరుగుతుంది. ఫలితముగా వారి దేశ వనరుల దేశవాసులకు ఖర్చు చేయుటకు బదులు వలస వచ్చిన వారిపై ఖర్చు చేస్తున్నారనే ఆలోచనలు వారిలో కల్గుతున్నాయి. నేను ఇంతకు ముందు కూడ ఈ విషయంపై ఎంతో వివరణాత్మకమైన ప్రసంగాన్ని చేశాను. వాటిని ఇక్కడ మరల ప్రస్తావించను. ఒకవేళ శాంతి స్థాపనకోసం నిజమైన ప్రయత్నం చేసినచో దేశ ప్రజలందరు అభివృద్ధి చెందుటకు తగిన ప్రణాళికలు రూపొందించినచో ప్రజలు తమ గృహాలను వీడి ఇతర దేశాలలో తల దాచుకోవలసిన పరిస్థితి ఆలోచనలు తప్పని పరిస్థితులు ఏర్పడవు.

ప్రజలు కేవలం వారి కుటుంబాలను పోషించుకొను సామర్థ్యం లభించినచో చాలని భావిస్తున్నారు. కాని వారి తలుపులనే మూసి వేసినప్పుడు వారు తమ ఉన్నతమైన జీవనోపాది కొరకు ఇతర దేశాలకు వలస వెళ్ళాలని చూస్తుంటారు. కావున వలస వాదుల సమస్యలకు సుదీర్ఘ పరిష్కారం ఏమిటనగా, యుద్ధాల వలన భయాందోళనలు తలెత్తిన దేశాలలో శాంతియుత వాతవరణంను నెలకొల్పుటకు ప్రయత్నించాలి. అక్కడ నిస్సహాయ స్థితిలో జీవనం కొనసాగిస్తున్న ప్రజలు భయాందోళనలతో, పేదరికంతో తప్పని పరిస్థితితో జీవనం జీవించేలా కాకుండా వారికి సహకరించుటకు ప్రయత్నించాలి. తద్వారా ప్రజలు వారి పాదాలపై వారు నిలబడి ప్రశాంతమైన జీవనాన్ని జీవించెదరు.

సంక్షిప్తముగా తెలుపదలచినచో వలసవాదులు, రాజకీయంగా తల దాచుకునే వారు తమ దేశంలోని రాజకీయ, ధార్మిక పరిస్థితుల వలన పాశ్చాత్య దేశాల వైపు వలస వెళ్ళుటకు సిద్ధముగా ఉన్నచో అక్కడి పాలకులు వలసవాదులకు గౌరవమైన జీవనాన్ని కల్పించుటకు వారు చేసే సహాయ సహాకారముల సమయంలో ప్రాంతీయ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా తగు జాగ్రతలు తీసుకోవాలి.

ఆపై వలస వాదులకు సాధ్యమైనంత త్వరగా తమ జీవనోపాదికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించాలి. అక్కడి ప్రభుత్వాలు కల్పించే వసతులు, సౌకర్యాలను చాలా కాలం వరకు ఉపయోగించుకునే బదులు స్వయముగా వారే తమ జీవనోపాదికి తగిన పనిని చూసుకోవాలి. వారు కష్టపడుతూ తమ కాళ్ళపై తాము నిలబడుటకు ప్రయత్నించాలి. ఆ దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుటకు అనుకూలముగా తమను తాము మలుచుకోవాలి. అలా కాకుండా చాలా కాలం వరకు వారు పన్నులు చెల్లించువారి పన్నులతో ఆర్థిక సహాయము పొందాలని చూసినచో దాని ద్వారా తప్పకుండా తిరుగుబాటు ప్రారంభమవుతుంది.

ఆర్థిక, సామాజిక లోటు సమాజంలో విద్వేషాన్ని ఆందోళనను సృష్టించుటలో ముఖ్య పాత్రను పోషిస్తాయని నేను భావిస్తున్నాను. అట్టి పరిస్థితులలో కొన్ని వర్గాల వారు అట్టి ఆందోళన కర పరిస్థితులతో స్వార్థ ప్రయోజనాలను పొందుటకు వలసవాదులను లేదా వారికి సహాయమును అందించు వారిని దోషులుగా ప్రచారం చేసి, వారికి వ్యతిరేకముగా విద్వేషాన్ని వ్యాపింపజేయుటకు ప్రయత్నిస్తుంటారు.

కావున యూరప్ ప్రజలలో ఆసియా వాసులు, ఆఫ్రికా వాసులు ప్రత్యేకించి వలస వాదులైన ముస్లింల వలన వారి సమాజానికి నష్టము వాటిల్లుననే అభిప్రాయాలు వారిలో కలుగడం ప్రారంభమయ్యాయి. అమెరికా ప్రజలలో కూడ మెక్సీకో ద్వారా వారి దేశంలోకి ప్రవేశించే ముసల్మానులు మరియు హిస్పానీయుల వలన వారి దేశానికే ప్రమాదం పొంచిఉందని భావిస్తున్నారు. మొత్తానికి నా విశ్వాసమే మనగా ఒకవేళ అగ్రరాజ్యాల నాయకులు తమ వ్యక్తి గత ప్రయోజ నాలను విడిచి పెట్టి, స్వచ్ఛతతో పేద దేశాల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయుటకు నిస్వార్థముగా ప్రయత్నించినచో మరియు వారి పట్ల సానుభూతి చూపుతూ, వారితో గౌరవ మర్యాదలతో వ్యవహరించినచో ఇలాంటి సమస్యలే తలెత్తవు.

ఇక్కడి గ్రేట్ బ్రిటన్‌లో కూడ బ్రెగ్జిట్ మరియు ఐరోపా యూనియన్‌లతో గల సత్సంబంధాలు కూడ భవిష్యత్తులో సక్రమముగా కొనసాగుతాయనే నమ్మకం కూడ లేదు. 2012లో నేను ఐరోపా దేశాల పార్లమెంట్‌లో ఈ విషయాన్ని ఎంతో స్పష్టముగా అర్థమయ్యేలా తెలిపాను. వారికి ఇలా సూచించాను. " మీరు ప్రజలలో ఒకరు మరొకరి హక్కులను గౌరవించే విధముగా ప్రోత్సహిస్తూ వారిలో ఐక్యతను స్థిరపర్చుటకు అన్ని విధాలుగా ప్రయత్నించాలి. ప్రజానికంలో ఉన్నటు వంటి భయాందోళనలను, ఆవేదనలను ఏ విధముగానైన సరే దూరం చేయుటకు ప్రయత్నించాలి."

వారితో ఐరోపా దేశాల పటిష్టత వాటి ఐక్యతలోనే ఉందని, ఈ ఐక్యత వలన కేవలం ఐరోపా దేశాలలోనే ప్రయోజనాన్ని చేకూర్చుకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడ ఈ కూటమి ఈ ఖండ శక్తిసామర్థ్యము, ప్రభావమును, గౌరవమును నిలుపుకొనుటలో సహకరించునని నేను ఆ సమయంలోనే వారికి నచ్చజెప్పాను.

7 సంవత్సరాల పూర్వమే నేను నా ప్రసంగంలో ప్రజలలో ఇమిగ్రేషన్ విషయంలో ఉన్నటువంటి భయాందోళనలను దూరం చేయవలసిన అవసరంను, మరియు ఐరోపా దేశాల ఐక్యమత్య ప్రయోజనాలను గూర్చి ఎంతో బలమైన వాదనలు వినిపించాను.

కాని ప్రజల భయాందోళనను దూరం చేయుటలో పాలకులు ఎలాంటి శ్రద్ధను చూపించలేదు. ఈ కారణం చేతనే యూరోపియన్ ప్రజలు యూరోపియన్ యూనియన్ ప్రయోజనాలను గూర్చి ప్రశ్నించు చున్నారు. అందుకు అతినీచ ఉదాహరణ బ్రెగ్జిట్. కొన్ని యురోపియన్ దేశాలు ఉదా॥ ఇటలీ, స్పేన్, చివరికి జర్మనిలో కూడ మతతత్వ పార్టీలు ప్రజల మన్ననలు పొందుతున్నాయి. రాజకీయ పరంగా కూడ స్థానాలను కైవసం చేసుకుంటున్నారు. ఈ కారణం చేత వారు యురోపియన్ యూనియన్‌ను మరింత బలహీనం చేయడంతో పాటు ఇమిగ్రేషన్ వ్యతిరేక ఎజెండాను విస్తరింపజేస్తుంది.

యూరప్ తమ దేశాల కూటమిని మరింత బలోపేతం చేయదానికి ప్రయత్నిస్తుందని నేను భావించాను. కాని గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ విభేదాలు, వాటి వలన ఉద్భవించే అలజడులే ఆధిక్యతను సాధించుచున్నట్లు కనిపిస్తుంది. ఇలాంటి ఆవేదనలు, ఆందోళనలు ఎందుకు కల్గుతున్నాయి. ఈ ఆందోళనలు కొన్ని ఆర్థిక బలహీనతల వలన, మరికొన్ని అందోళనలు ప్రభుత్వం ప్రజల పట్ల న్యాయబద్ధముగా జవాబుదారి తనంగా నడుచుకోకపోవడం వలన, తమ దేశ ప్రజల హక్కులను కాపాడలేక పోవడం వలన ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయి. నా దృష్టిలో అంతర్జాతీయ స్థాయిలో ఉ

న్నత రీతిలో సంబంధాలను కొనసాగించడం వలనే సత్ఫలితాలు వెలువడుతాయి, కూటమికూడ బలపడుతుంది. ఈ అంచనాలను దృష్టిలో పెట్టుకొనే నేను యూరోపియన్ పార్లమెంట్‌లో “ఇస్లామీయ సిద్ధాంతాల దృష్ట్యా మనం ప్రపంచం మొత్తాన్ని ఒకే కూటమిగా తయారు చేయుటకు ప్రయత్నించాలి. కరెన్సీ ప్రకారంగా కూడ ప్రపంచమంతట ఒకే విధానాన్ని అనుసరించాలి. అదే విధముగా వ్యాపార రంగంలో, ఉద్యోగరీత్య కూడ ఒకే రకమైన విధానాలను అమలు పరుచాలి. ఆ తరువాత ప్రతి ఒక్కరు స్వతంత్రముగా ఒకదేశం నుండి మరొక దేశానికి వెళ్ళుటకు తగిన ఏర్పాట్లును, ప్రామాణికాలను సిద్ధం చేసుకోవాలి. ఇమిగ్రేషన్ దృష్ట్యా కూడ ఆచరణకు యోగ్యమైన ఫాలసీలను రూపొందించుకోవాలి. ఫలితముగా ప్రపంచమంత ఒకే దేశములా మారుతుంది. ” అని తెలిపాను.

కావున ఇస్లామీయ సిద్ధాంతాల ప్రకారం కూటమి నిర్మాణమే శాంతి స్థాపనకు దోహదపడుతుంది. కాని మనం ఐక్యమత్యముగా కలిసిపోవుటకు బదులు వర్గాలుగా విడిపోవుట వైపే మ్రొగ్గు చూపు తున్నాము. ప్రపంచ ప్రయోజనాలపై మన స్వీయ ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తున్నాము. ఇలాంటి ఫాలసీలు రాబోవు కాలంలో ఒక విధముగా చూసినచో నేటి కాలంలో కూడ శాంతి సామరస్యతలను బలహీనపర్చుటకు కారణమవుచున్నాయని నేను విశ్వసిస్తున్నాను. ఇస్లామీయ బోధనల దృష్ట్యా ఒక జాతి మరొక జాతి పట్ల న్యాయ బద్ధముగా, నీతివంతముగా వ్యవహరించినప్పుడే శాంతి స్థాపన జరుగుతుంది.

ఒకవేళ కొన్ని దేశాలు ఏవేని సమస్యలలో చిక్కుకున్నచో ఇతర దేశాల వారు నిస్వార్థముగా ఆయా దేశాల సమస్యలను తీర్చుటకు సహాయము నందించాలి. తమ స్వప్రయోజనాలను వదలిపెట్టాలి. ఉ దా॥ పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా గలదు. ఒకవేళ రెండు వర్గాల మధ్య యుద్ధం గాని విభేదాలు గాని తలెత్తినచో ఇతర జాతుల వారు ఏ వర్గానికి పక్షపాతం వహించకుండా మధ్యవర్తిత్వంను వహించాలి. ఆ సమస్యలకు శాంతిపూర్వకమైన పరిష్కారాన్ని అన్వేషించాలి. హాఁ ఒకవేళ ఏదేని వర్గం వారు అన్యాయముగా వ్యవహరించుచున్నచో, శాంతిపూర్వక చర్చలను స్వీకరించనిచో ఇతర జాతుల వారు అట్టి దౌర్జన్యపు వర్గం తన దౌర్జన్యం నుండి వైదొలుగునంత వరకు కూటమిగా ఏర్పాడాలి. ఒకవేళ అట్టి దౌర్జన్యపు వర్గం తన దౌర్జన్యం నుండి తప్పు కున్నచో ఆ వర్గంపై అన్యాయమైన నిబంధనలు విధిస్తూ, దాని సంపదను కొల్లగొట్టుటకు, ప్రతీకారం తీర్చుకొనుటకు ప్రయత్నించ వద్దని ఇస్లాం ఎంతో స్పష్టముగా ఆదేశిస్తుంది.

కాని కొన్ని దేశాల ఉదాహరణలు ఏ విధముగా ఉన్నాయంటే, కొన్ని దేశలు ఒకవైపు యుద్ధం వలన నష్టపోయిన దేశాలలో జోక్యం చేసుకొని శాంతి స్థాపన పేరుతో ఆ నిస్సహాయ దేశవాసులకు సహాయాన్ని అందిస్తూ మరోవైపు అనేక కారణాలు చూపుతూ వారి సంపదను కొల్లగొట్టుటకు ప్రయత్నిస్తున్నాయి. అగ్రరాజ్యాలు తమ శక్తి సామర్థ్యాలను, సంపదను, వనరులను చూసి మురిసిపోవుటకు బదులు తమ బల ప్రదర్శనతో పేద దేశాలను తమ ఆధీనంలోకి తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నాయి.

అహ్మదియ్య జమాఅత్ సభ్యులందరికి
126వ జల్సా సాలాన ఖాదియాన్
“ శుభాకాంక్షాలు ”
దుఆలు కోరు వారు:
షేఖ్ సయీద్ అహ్మద్, సదర్ జమాఅత్
కాసర్లపహాడ్, సూర్యాపేట్, (తెలంగాణ).

నేను ముందుగా తెల్పినట్లుగా ఈ ఆందోళనలు, వీటి వలన తలెత్తున్న దుష్పరిణామాలకు ముఖ్య కారణం, అవి తూర్పు దేశాలైన, పశ్చిమ దేశాలైన అవి చూపించే అర్థిక అసమానతలు. అందుకోసమే జాతుల మధ్య, దేశాల మధ్య గల ఆర్థిక అసమానతలను దూరం చేయుటకు ఒక పటిష్ట నిబంధనలను రూపొందించుకొనుటకు ప్రయత్నించాలి. అదే విధముగా అన్ని రకాల దుర్మార్గాలను, అసూయలను అవి మతపరమైనవే గావచ్చును, జాతిపరమైనవే కావచ్చును, మరే విధమైనవి కావచ్చును వాటన్నింటిని రూపుమాపుటకు మనందరం కలసికట్టుగా ప్రయత్నించాలి.

ఫలాన దేశ ప్రజలు కష్టాలలో ఉన్నారని, వారి ప్రభుత్వాలు వారి హక్కులను కాపాడడం లేదని ఏయే దేశాల గురించి మనకు స్పష్టముగా తెలుస్తుందో ఆయా దేశాలలో శాంతి స్థాపనకు ఏర్పాటు చేయబడిన అంతర్జాతీయ సంస్థలు, ప్రత్యేకించి మానవ హక్కుల సంఘాలు వంటివి చట్ట పరిదిలో ఉంటూ శాంతిని ఆకాక్షించు ప్రజల హక్కులను కాపాడుటకు, సమాజంలో న్యాయము, ధర్మములను నెలకొల్పుటకు న్యాయబద్ధమైన, సమంజసమైన ఒత్తిడిని ఆయా ప్రభుత్వాలపై తీసుకరావలెను.

ఇక ఇస్లాం విషయానికి వచ్చినచో ముస్లిం దేశాలే చాలా కాలంగా విభేదాలను సృష్టించుకొనుచు, పటిష్టతరహితకు కారణ మగుచున్న వేళ శాంతి స్థాపన ను గూర్చి ఇస్లాం మాకు నేర్పుతుంది? అనే ప్రశ్న ఎవరిలోనైన ఉత్పన్నమవచ్చును. ఇందుకు సమాధానమే మనగా, ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనలను ఆచరించకపోవడం వలనే నేడు ముస్లిం దేశాలలో ఈ దుస్థితి నెలకొన్నది.

కావున ఇస్లాం బోధనల అనుసారం ఏర్పాటు చేయబడిన ప్రభుత్వంను, అధికారంల నిజమైన రూపములను, వాటి వాస్తవములను తెలుసుకోదలచినచో మనం ఇస్లాం స్థాపకులు హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం శుభప్రదమైన కాలంను అధ్యాయణం చేయవలెను. మదీనాకు ప్రస్థానం చేసిన తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం యూదులతో ఒక ఒప్పందంను కుదుర్చుకొనిరి. దానిని అనుసరించియే ముసల్మానులు, యూదులు నగరంలో పరస్పరం కలసి మెలసి, ప్రశాంత వాతవరణంలో ఒకరికొకరు సహకరించు కుంటూ, సానుభూతిని, సామరస్యతను, సమానత్వంల స్ఫూర్తిని స్థిరపర్చుకొని ఉండుటకు ప్రధాన్యమిచ్చిరి.

ఈ ఒప్పందం మానవ హక్కుల పరిరక్షణకు, న్యాయ బద్ధమైన పరిపాలనకు ఒక గొప్ప ప్రజ్వలమైన నిదర్శనముగా నిలిచింది. ఆ పాలన మదీనాలో ఉన్నటువంటి వివిధ జాతుల మధ్య శాంతిభావనకు సుస్థిరత్వం కల్పించింది. ఆ ఒప్పంద నిబంధనల మేరకు ప్రజలందరు వారి వారి ధర్మాశాస్త్రాలకు అనుగుణముగా, జాతీయతకు అనుగుణముగా గాకుండా ఒకరు మరొకరి హక్కులను గూర్చి ఆలోచించడం తప్పనిసరి చేసుకున్నారు. మతస్వాతంత్రము, వ్యక్తిగత స్వాతంత్రము ఈ ఒప్పందానికి పునాది రాయి వంటివి.

ఐకమత్యమునే ఈ ఒప్పందానికి పునాదిగా చేసుకోవడం జరిగింది. ఎందుకనగా ఆ ఒప్పందం ప్రకారం మదీనాపై ఒకవేళ దాడి జరిగినచో ముసల్మానులు, యూదులు కలసికట్టుగా ఆ దాడులను

అహ్మదియ్య జమాఅత్ సభ్యులందరికి
126వ జల్సా సాలాన ఖాదియాన్
“ శుభాకాంక్షాలు ”
దుఆలు కోరు వారు:
ముహమ్మద్ రంజాన్ సాబ్ ముఅల్లిమ్, అతియతుల్ కరీం,
స్వాలిహ్ రంజాన్, జమాఅత్ అహ్మదియ్య రామవరం.
జిల్లా: వరంగల్, (తెలంగాణ).

తప్పకుండా ఎదుర్కొవాలి. ఇవియే గాకుండా ప్రతి తెగవారికి వారి వారి కట్టుబాట్లు, సాంప్రదాయం ప్రకారం వారి వారి సమస్యలను పరిష్కరించుకునే పూర్తి హక్కు కల్పించడం జరిగింది. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పై నిబంధనలన్నింటిని పూర్తి స్థాయిలో అమలు పరిచారని చారిత్ర సాక్ష్యమిస్తుంది.

వలసవాదుల రూపంలో ముసల్మానులు అక్కడి నూతన సమాజ అభివృద్ధి తమ వంతుగా ఎనలేని కృషిచేశారు, మదీనా నగర ప్రజల హక్కులను పూర్తిగా చెల్లించారు. అందుకే ఈ సమాజం వివిధ జాతుల ఐక్యతకు, త్యాగాలకు, జీవనోపాదికి ఎంతో ఆదర్శవంతమైన ఉదాహరణ. మదీనా ఒప్పందం వాస్తవానికి పవిత్ర ఖుర్ఆన్ బోధనలకు ఆదేశాలకు అనుగుణముగా ఉండెను. ఉదా॥ పవిత్ర ఖుర్ఆన్‌లోని అన్నమల్ అధ్యాయపు 91వ సూక్తిలో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. "నిశ్చయముగా అల్లాహ్ తాలా న్యాయబద్ధత, ఉపకారము, సమీపులపై చేయు ఖర్చు వలే అనుగ్రహించు ఆదేశమునిచ్చును."

ఈ విధముగా చూసినచో పవిత్ర ఖుర్ఆన్ సభ్యసమాజంతో, వివిధ జాతులతో వ్యవహరించుటకు, జీవించుటకు మూడు స్థాయిలను కేటాయించింది.

మొదటిది అన్నిటి కంటే ఉత్తమమైనది, న్యాయము, ధర్మము. ఈ క్రమంలోనే పవిత్ర ఖుర్ఆన్ ప్రతి ఒక్కరితో సామరస్యత, సమన్యాయములతో వ్యవహరించుటకు దిశా నిర్దేశం చేసింది. న్యాయము, ధర్మమును గూర్చిన ప్రామాణికమును గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లోని అన్నిసా అధ్యాయపు 136వ సూక్తిలో తెలుపబడింది.

అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెను. " ఓ విశ్వాసులారా! మీకు, మీ తల్లిదండ్రులకు, మీ బంధు మిత్రులకు గాని విరుద్ధముగానైనా పరిపూర్ణముగా న్యాయమును పాటించుము. అల్లాహ్‌కు సాక్ష్యులుగా ఉండుడు. (ఎవరినుద్దేశించి సాక్ష్యమునివ్వబడినదో) వారు కలవారైనను, లేని వారనైను, వారిరువురి ఉత్తమ హితోషి అల్లాహ్. (తుచ్ఛ) కోరికలను అనుసరించుచున్నంత వరకు మీరు న్యాయ సమ్మతముగా ప్రవర్తించలేరు. మీరు (సాక్ష్యమును)దాచి (సత్యప్రకటనమునకు) అవరోధము కలిగించినచో మీరు చేయుచున్న దంతయు అల్లాహ్ నిశ్చయముగా బాగుగా తెలుసుకొనగలడు."

కావున పవిత్ర ఖుర్ఆన్ ప్రకారం ధర్మమేమనగా, ఒక వ్యక్తి సాక్ష్యమిచ్చుటకు సిద్ధముగా ఉన్నప్పుడు ప్రత్యర్థి స్వయముగా తానే అయినను, తనకు వ్యతిరేకముగా, లేదా అతని బంధువుమిత్రులైనను న్యాయము జయింపబడుటకు తప్పక సాక్ష్యమునివ్వవలెను.

సమాజపు రెండవ స్థాయిని గూర్చి పవిత్ర ఖుర్ఆన్ ఈ విధముగా తెల్పింది. ఒక వ్యక్తి కేవలం న్యాయబద్ధుడే అయినచో సరిపోదు. కావున అంతకు మించి ఇతరుల పట్ల మృదుస్వభావంతో, ఉపకార దృక్పథంతో వ్యవహరించవలెను. ఈ విషయంలో నేను ముందుగా తెల్పినట్లు పవిత్ర ఖుర్ఆన్ ఈవిధముగా బోధిస్తుంది. నీవు ఒక పీడనం ఉత్పన్నం చేయు జాతిని పీడనం నుండి అడ్డుకోవడంలో విజయం సాధించినచో ఎటువంటి ప్రతీకార చర్యకు పాల్పడకుము. దానిపై భారముపడునట్టి నిబంధనలు విధించకుము.

ఆ సమయంలో మీరు చేయవలసింది వారి ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చుటకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించుటలో సహకరించుము. ఎక్కడైతే ఈ చర్య వారికి ప్రయోజనం చేకూర్చునో అక్కడే భవిష్యత్తులో మీకు కూడ దాని ద్వారా ప్రయోజనం చేకూరుతుంది. ఒకవేళ ఆ దేశాలు యుద్ధాలను గాని విభేధాలను గాని ఎదుర్కొంటున్నచో వారికి ఆర్థికసుస్థిరత కల్పించినచో వారు నిరాశ, నిస్పృహలతో తమలో ఇతర దేశాలపై ద్వేషమును పెంచుకోరు, అక్కడి నుండి ఇతర దేశాలకు వలసలు వెళ్ళాలనే ఆలోచనలు రానివ్వరు.

ప్రాథమికముగా న్యాయము, ధర్మమును స్థిరపర్చిన తరువాత వారిపై ఉపకారంను అందిస్తూ మృధుస్వభావంతో వ్యవహరించాలనే విజ్ఞత ఇస్లామీయ బోధనలో దాగియున్నది.

సమాజ నిర్మాణం కొరకు కావలసిన మూడవ విధానంను గూర్చి పవిత్ర ఖుర్ఆన్ ఈ విధముగా తెల్పుతుంది. " తల్లి తన పిల్లల విషయంలో ఏ విధముగా సహజమైన స్వభావంతో అప్యాయతను కురిపిస్తుందో అదే విధముగా మీరు కూడ ఇతరులపై అంతే ఆప్యాయతను కురిపించండి. ఈ నిస్వార్థమైన, స్వచ్ఛమైన ఆప్యాయతను ఎలాంటి ప్రతిఫలంను అశించకుండా కురిపించాలి. ఇతరుల పట్ల ఒక తల్లి వలే నిస్వార్థమైన ఆప్యాయతను, ఉపకారపు సంకల్పంతో కురిపించడం సాధరణ విషయం కాదు. కాని ఈ ప్రామాణికము ఎల్లప్పుడు మన ముందు ఉండాలి.

మొత్తానికి ముస్లిం దేశాలలోనైన, అంతర్జాతీయ స్థాయిలోనైన శాంతి స్థాపనకు ప్రభుత్వాలు కనీసం న్యాయ ప్రామాణికాలను పూర్తి చేయునవిగా తప్పక ఉండాలి. తద్వారా ప్రజలందరికి వారి వారి హక్కులు సమానంగా అందును. స్వప్రయోజనాలను వీడి, న్యాయమును, ధర్మమును సుస్థిరపర్చవచ్చును. అంతేగాకా అంతర్జాతీయ స్థాయి సంస్థలు ఉదాహరణకు మానవ హక్కుల సంఘాలు అన్ని దేశాలలో ఒకే విధానాన్ని పాటించాలి. అంతేగాని సమస్యలను పరిష్కరించుటలో అగ్రరాజ్యాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఒకే వైపు మ్రొగ్గు చూపకూడదు. శాంతి స్థాపనకు ఇది ముఖ్యమైన సూత్రము. ఈ సూత్రమును ఆచరించినప్పుడే మనం ప్రపంచంలో శాంతిని స్థాపించగలము. మానవజాతిని అతి భయంకరమైన వినాశనం నుండి కాపాడు మార్గం ఇదొక్కటే.

ఈ కొన్ని విషయాలను ప్రస్తావించిన తరువాత నేను ప్రార్థించునదేమనగా, అల్లాహ్ తాలా నిజమైన సామరస్యతను ప్రపంచంలో స్థాపించుగాకా!, మన తలలపై కదిలాడుతున్న యుద్ధ, తగాదల వాతవరణంను శష్యశామల, ప్రశాంత వాతవరణంగా మార్చుగాకా!, అసంఖ్యాక ప్రజానికాన్ని ఇబ్బందులకు గురి చేయుచున్న నిరాశ, నిస్పృహలు, ప్రపంచం భయంకరమైన యుద్ధపు వాతవరణంలో చిక్కుకొను కారణాలు కూడ అంతమవ్వాలని మరల నేను దుఆ చేయుచున్నాను.

అదే విధముగా అనవసరంగా ఇతరులపై ఆధిపత్యం చెలాయించాలనే ధోరణిని, కేవలం తమ హక్కులను కాపాడుకోవాలనే ఆలోచనలలపై దృష్టి కేంద్రీకరించడాన్ని మానుకొని, ప్రభుత్వాలు మరియు పాలకులు ఒకరు మరొకరి హక్కులను చెల్లించుకోవడం వల్ల కలుగే ప్రయోజనాలపైనే దృష్టి సారించాలని దుఆ చేయుచున్నాను.

(34వ పేజిలో చదువుము)

అహ్మదియ్య జమాఅత్ సభ్యులందరికి
126వ జల్సా సాలాన ఖాదియాన్
" శుభాకాంక్షాలు "
దుఆలు కోరు వారు:
షేఖ్ దర్గా గారు, తండ్రి: క్రీ॥శే॥ షేక్ మీరా గారు, తల్లి: షేక్ ముమ్తాజ్ భేగం గారు, విశాఖ పట్నం, (ఆంధ్ర ప్రదేశ్).

అహ్మదియ్య జమాఅత్ సభ్యులందరికి
126వ జల్సా సాలాన ఖాదియాన్
" శుభాకాంక్షాలు "
దుఆలు కోరు వారు:
షేఖ్ మీరా మొహియొద్దిన్ మరియు కుటుంబసభ్యులు, సింగవరం, తూర్పు గోదావరి జిల్లా, (ఆంధ్ర ప్రదేశ్).

# " ఆంగ్లేయ ప్రభుత్వంతో ఖడ్గపు జీహాద్ చేయకపోవడానికి గల కారణం "

వ్యాస కర్త: హజ్రత్ మౌలానా జలాలొద్దీన్ శంష్ రజియల్లాహు అనుహు.

ఈ సంచిక 22మే, 1900 సం॥లో ప్రచురించబడింది. ఈ సంచికలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీహాద్ వాస్తవికత, జీహాద్ తత్వంమును గూర్చి వివరించడం జరిగింది. పవిత్ర ఖుర్ఆన్, హదీస్ మరియు చారిత్రాత్మక ఘట్టాల ద్వారా జీహాద్‌ను గూర్చి వివరిస్తూ ఇస్లాం ప్రారంభదశలో ముసల్మానులకు తప్పని పరిస్థితులలో యుద్ధం చేయవలసి వచ్చింది. అవి కేవలం తాత్కాలికమైనవి, ప్రత్యర్థి దాడులకు ప్రతి దాడులవి, తమ స్వాతంత్రము కొరకు చేసిన యుద్ధాలు అవి. అంతేగాని ఇస్లాంను మించిన మరొక శాంతి సామరస్యతలను, సోధరభావమును పెంపొందించు ధర్మమే లేదు. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ అనేక రచనలలో జీహాద్‌ను గూర్చి ఎంతో స్పష్టముగా వివరించడం జరిగింది. ఇందుకు గల కారణమేమనగా, ప్రపంచములో ఉన్నటువంటి వివిధ ధర్మాలపై ఆధారాలు, నిదర్శనాల రీత్య వాగ్వివాదములను సంపూర్ణము చేస్తూ, ఇస్లాంకు ఆధిక్యతను చేకూర్చుడమే హుజూర్ (అ) అవతరణ ఉద్దేశము. ఇస్లాం ధర్మము ఖడ్గ బలముతో వ్యాపించింది. అంతేగాకా మతపరంగా కఠినత్వమును, హింసను ప్రోత్సహిస్తుందని పాశ్చాత్య తత్వవేత్తలు, అన్యారాధ ఉలమాలు అన్నింటికన్న పెద్ద ఆరోపణ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఫాద్రి మెలికం మీకాల్ లండన్ గారు " ది ట్వంటీంత్ సెంచరి" అనే 1877 నాటి ఆంగ్ల సంచికలో పుట 832లో ఈ విధముగా వ్రాసాడు:

"ఖుర్ఆన్ ప్రపంచాన్ని రెండు భాగాలు విభజిస్తుంది. దారుల్ ఇస్లాం అనగా ముస్లిం దేశాలు, దారుల్ హర్బ్ అనగా శత్రువుల దేశాలు. ఇస్లాంను స్వీకరించని వ్యక్తులందరు ఇస్లాంకు వ్యతిరేకులుగా భావిస్తుంది. కావున అవిశ్వాసులు ఇస్లాంను స్వీకరించే వరకు లేదా హతులైపోయే వరకు అవిశ్వాసులతో యుద్ధం చేయడం ఒక స్వచ్ఛమైన విశ్వాసి విధి. దీనినే జీహాద్ లేదా పవిత్ర యుద్ధం అని పిలుస్తుంటారు. ప్రపంచములో ఉన్నటువంటి ప్రజలందరు ఇస్లాంను స్వీకరించడం లేదా అవిశ్వాసులందరు హతులవడం ద్వారా దీనికి ముగింపు పడుతుంది. అందుకే సమయం దొరికినపుడు ముస్లిమేతర ప్రపంచంపై జీహాద్ చేయడం ఇస్లాం ఖలీఫా యొక్క పవిత్ర విధి. "

(ఆంగ్లము నుండి అనువాదించబడింది.)

సర్ విలియం మయూర్ 1887లో లండన్‌లో ప్రచురించిన " లైఫ్ ఆఫ్ ముహమ్మద్"లోని పుట 533లో ఈ విధముగా వ్రాసాడు:

"మదీనా చేరుకున్న తరువాత వారికి అధికారం లభించినప్పుడు

"Intolerance quickly took the place of freedom, force of Persuasion ....... Slay the unbelievers wheresoever ye find them; was now the watchword of Islam."

అనగా " మత స్వాతంత్రమును మత అవరోధము, ప్రోత్సాహం చోట బలవంతము చోటు చేసుకున్నాయి. ముసల్మానుల ప్రత్యేక గుర్తింపుకు దొరికినచోట అవిశ్వాసలను హతమార్చుము అనునదే వారి కలిమా గా మారిపోయింది. "

మరల మేజర్ అస్‌బ్రాన్ తమ గ్రంథము "ఇస్లాం అండర్ దా అరబ్ రూల్" లో జీహాద్ అనే అంశంను గూర్చి ఈ విధముగా వ్రాసాడు:

"వారిని ఇబ్బందులకు గురి చేసినప్పుడు, వారు ఎంచుకున్న కొన్ని నియమాలలో ఒక నియమము ధర్మములో ఎలాంటి బలవంతములు ఉండకూడదు....... కాని విజయం అనే మైకం వారి ఎన్నో ఉన్నతమైన ఆలోచనల హక్కులను కూడ చాలా కాలం ముందే గొంతునలిపి వేశాయి. వారు వెంటనే యుద్ధము అనే ఒక ఆదేశాన్ని అమలు పర్చడం ప్రారంభించారు, (దాని ఫలితముగా) అరబ్ ప్రజలు ఒక చేతిలో పవిత్ర ఖుర్ఆన్‌ను మరొక చేతిలో ఖడ్గమును చేత పట్టుకొని పరస్పరం యుద్ధాలు చేసుకుంటున్న నగరాలు, అస్తవ్యస్తమైన కుటుంబ వ్యవస్థలతో దిక్కుతోచని స్థితిలో ఉన్న జనాల మధ్యలో చేరి తమ ధర్మమును వ్యాపింపజేసుకున్నారు. " (ఆంగ్లంను అనువాదించబడింది).

( "ఇస్లాం అండర్ ది అరబ్ రూల్" ప్రకాశకులు లాంగ్ మేన్ గ్రేయిన్ అండ్ కంపెని లండన్ పుట 46).

పాశ్చాత్య దేశీయులు జీహాద్ వాస్తవికతను అర్థం చేసుకోక పోవడం వలన ఇస్లాం రూపాన్ని చాలా భయంకరముగా ప్రదర్శించడం జరిగింది. అందు కోసమే హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ అసంఖ్యాక రచనలలో జీహాద్‌ను గూర్చి చర్చించి, ఆపై జీహాద్ వాస్తవికతను గూర్చి తెలియపరిచారు. ఇవియే గాకుండా ఈ అంశంపై పదే పదే రచనలు చేయుటకు ఇతర కారణాలు కూడ గలవు. అవి:

1) వారు (అ) మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ అని వాగ్దానం చేశారు. కావున మసీహ్ మౌవూద్ మరియు మహ్ది మౌవూద్ అవతరించి అవిశ్వాసులతో యుద్ధం చేయుదురు. ఖడ్గంను చేత బట్టుకొని ఇస్లాం ప్రచారం చేయుదురని ముసల్మానులు భావించ సాగిరి. ఈ క్రమంలోనే ఇమాం నూవి హదీస్ యజుల్ జిజయత్ హదీస్‌ను ఇలా విశ్లేషించిరి :

"واما قوله صلى الله عليه
وسلم يضع الجزية و الصواب فى معناه
انه لا يقبلها و لايقبلها من الكفار الّا
الاسلام، و من بذل منهم الجزية لم
يكف عنه بها بل لايقبل الّا الاسلام
او القتل هٰكذا قال الامام ابو سليمان
الخطابى وغيره من العلماء"

(షరఅ అన్నూవి మఅ సహీ ముస్లిం సంపుటి 1, పుట 87, ప్రచురణ అసహుల్ ముతాబిఅ దిల్లి)

" అనగా రసూలుల్లాహ్ సల్లల్లహు అలైహి వసల్లం గారి ఈ ఆదేశం అనగా హజ్రత్ ఈసా (అ) జిజ్‌యాను రద్దు చేయును. దాని సరైన అర్థమేమనగా, వారు జిజ్‌యా (జుట్టుపన్ను)ను స్వీకరించరు. కేవలం వారు అవిశ్వాసులు ఇస్లాంను స్వీకరించడమునే ఆమోదించెదరు. వారిలో ఎవరైన తనను తాను జిజ్‌యా చెల్లించుకొని ఇస్లాం నుండి దూరముగా ఉండాలని భావించుకొన్నచో దానిని వారు అంగీకరించరు. ఒకవేళ ఎవరైన ఇస్లాంను స్వీకరించనిచో వారిని హతమార్చుదురు. ఇమాం అబూ సులైమాన్ అల్ ఖత్తాబి మొ॥లగు ఉలమాలు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ ఆదేశమునకు అనగా

యజ ఉల్ జిజ్‌యతు నకు ఈ విధముగానే అనువాదం చేశారు. ”

(ఫతహుల్ భారి షరహ్ సహి బుఖారి లి ఇబ్నే ఉస్కాలాని సంపుటి 2, పుట 315 కూడ చూడవచ్చును).

అదే విధముగా నవాబ్ మౌల్వీ సిద్దీఖ్ హసన్ ఖాన్ భూపాల్ గారి గ్రంథము “ హజజుల్ కరామా” ప్రచురణ మత్బ ఏ షహ్‌జహానీ, వాఖిఅ బల్ద భూపాల్‌లోని పుట 374లో, మరియు వారి కుమారులు నవాబ్ మౌల్వీ నూరుల్ హసన్ ఖాన్ గారు తమ పుస్తకము “ ఇఖ్తరబ అస్సహఅతు” లో మహ్ది మౌవూద్ చేయు యుద్ధములను గూర్చి ఈ విధముగా వ్రాసారు:

“భూమండలంపై ఉన్నటువంటి చక్రవర్తులందరు విధేయతను ప్రదర్శించెదరు. మహ్ది తన సైన్యంలో ఒక భాగాన్ని హిందుస్తాన్‌కు పంపును. అక్కడి రాజుల గొలుసులతో బంధించబడిన మెడలతో మహ్ది ముందు ప్రవేశ పెట్టబడుదురు. హిందుస్తాన్ సంపదనంతయు బైతుల్ ముఖద్దస్ (ఫలస్తీన్) చేరవేయబడును. ఆ కాలంలో బైతుల్ ముఖద్దస్ ఖజానాల స్థావరంగా మారును. చాలా సంవత్సరాల వరకు మహ్ది ఈ విధముగానే పరిపాలన కొనసాగించును.”(ఇఖ్తరబ తిస్సఅత్, పుట 80, ప్రచురణ 1309 హిజ్రి, సయీదుల్ ముతాబిఉ బనారస్)

కావున మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ ఖడ్గంతో అవిశ్వాసులను ముసల్మానులుగా మార్చును లేదా వారిని హతమార్చును అనే ముసల్మానుల ఈ విశ్వాసం వలన మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్‌గా వాగ్దానం చేసిన అహ్మదియ్యా జమాఅత్ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ గారిని కూడ నాటి ఆంగ్లేయ ప్రభుత్వం అనుమాన దృష్టితో చూడసాగింది.

2) రెండవ కారణమేమనగా, వీరు (అ) మహ్దిగా వాగ్దానము చేయుటకు కొన్ని సంవత్సరాల ముందు (1871-1882) సూడాన్ నుండి ఒకరు మహ్దినని ప్రకటణ చేసెను. సూడాన్‌లో జీహాద్‌ను ప్రకటించి, ఆంగ్లేయులతో యుద్ధంను ప్రారంభించి రక్తపాతమును సృష్టించెను. చివరికి 1882లో ఓటమికి గురయ్యెను. కావున ఈ ఘటనను ఆంగ్లేయులు ఇంకా మరిచిపోలేదు. అందుకే మహ్దిగా ప్రకటణ చేయువారిని ఆంగ్లేయ ప్రభుత్వం మంచి దృష్టితో చూసేది కాదు. పైగా మహ్ది వ్యక్తిత్వంనే అయిష్టపడేది.

3) మూడవ కారణమేమనగా, కొందరు ఉలమాలు వీరి(అ)కి వ్యతిరేకముగా ఆంగ్లేయ ప్రభుత్వం వద్ద చాడీలు చెప్పుచుండిరి. ఆపై సూడాన్‌లో ప్రకటణ చేసిన మహ్ది ఘటనను ప్రభుత్వానికి గుర్తు చేస్తూ వారి(అ)కి వ్యతిరేకముగా ప్రభుత్వంను రెచ్చగొట్టుచుండిరి. మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ ఈ పనిలోనే లీనమైపోయెను. అందుకే తన సంచిక “ ఇషాఅత్ సనా”లో ఈ విధముగా వ్రాసెను: “ ప్రభుత్వం అతనిని అంతగా నమ్మడం మంచిది కాదు. అతని పట్ల అప్రమత్తముగా ఉండడం చాలా ముఖ్యం. లేనిచో ఈ ఖాదియాన్‌కు చెందిన మహ్దితో సూడాన్‌కు చెందిన మహ్ది కంటే ఎక్కువ నష్టము వాటిల్లే అవకాశము గలదు.” (ఇషాఅతు సనా, సంపుటి 16, సంఖ్య 6, అనుబంధ పుట 168, 1893).

4) నాలుగవ కారణమేమనగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఆధారాలతో పోటి పడలేని ఫాద్రీలు తమ ఓటమికి సులువుగా ప్రతీకారంను తీర్చుకొనుటకు తమ మిత్ర మతస్థులైన ఆంగ్లేయ ప్రభుత్వానికి వారి (అ) పట్ల దురభిప్రాయంను కల్పించి, వారి (అ)ని బంధింపజేయుటకు లేదా ఇస్లాంను గూర్చి ప్రచారం చేయకూడదనే నిబంధనను వారి (అ)పై నియమింప జేయుటకు ప్రయత్నించు చుండిరి. ఈ క్రమములోనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు వ్యతిరేకంగా ఫాద్రీలందరు కలసి కట్టుగా ఒక హత్యనేరారోపణను మోపి అందుకు ఫాద్రీ మార్టన్ క్లర్క్‌ను సాక్షిగా నిలబెట్టడం జరిగింది. కావున అతడు ఈ విధముగా తన సాక్ష్యము నిచ్చెను:

“ మిర్జా గారి గురించి నా అభిప్రాయమేమనగా, వారొక చెడు మనస్థత్వంను, అలజడులను సృష్టించు స్వభావికులు. వారు భయంకరమైన వ్యక్తిత్వం గలవారు, ఏ మాత్రం మంచివారు కాదు.”

(రూహాని ఖజాయిన్ సంపుటి 13, పుట 200)

ఫాద్రి హెనరి మార్టన్ క్లార్క్ ఆంగ్లేయ అధికారులతో బాహ్యాముగానే కలిసి తిరిగేవాడు, వారితో పాటు కలసి భోజనాలు చేసేవాడు, వారితోనే కూర్చునేవాడు. ఆంగ్లేయ ప్రభుత్వ అధికారులకు వారి(అ)ను గూర్చి చెడుగా చెప్పేవాడు. అదే విధముగా ఇతరల ఫాద్రీలు కూడ వ్యవహరించేవారు. ఉదా॥ ఫాద్రి అమాదొద్దీన్ మొ॥వారు తమ తమ రచనలలో కూడ వారి (అ) ఇలాంటి ఆరోపణలు చేసేవారు.

5) ఐదవ కారణమేమనగా, వారు (అ) ప్రకటణ చేసిన కాలం కంటే కొన్ని సంవత్సాల పూర్వమే అనగా 1857లో సిపాయిల తిరుగుబాటు ప్రారంభమైంది. ఆ తిరుగుబాటులో హిందువులు ముస్లింములు కూడ పాల్గొన్నారు. కాని తరువాత కాలంలో హిందువులు ముస్లింలు కేవలం తమ పూర్వవైభవంను పొందుటకే ఇలాంటి అల్లరులు సృష్టిస్తున్నారని ఆరోపణలు చేస్తూ ముస్లింల నుండి వేరుపడినారు. ఆ తరువాత కాలంలో హజ్రత్ అఖ్దస్ మిర్జాగులాం అహ్మద్ ఖాదియాని దైవాదేశం మేరకు మహ్దినని ప్రకటణ చేసిరి. ఆంగ్లేయుల దృష్టిలో ఈ వాగ్దాన అర్థం కేవలం తిరుగుబాటు మినహా మరేమి లేకుండెను. రెండవ వైపు వీరు(అ) మొఘల్ వంశానికి చెందినవారు. పైగా 1857లో ఆంగ్లేయుల చేతిలో మొఘల్ సామ్రాజ్యం అంతమైన చక్రవర్తి కుటుంబం మరియు వీరి (అ) కుటుంబం ఒక్కటే. అందుకే ఆంగ్లేయులు కూడ వీరి (అ) వాగ్దానం వలన, వీరు (అ) కేవలం తమ పూర్వికులు కోల్పోయినా గౌరవాన్ని, సామ్రాజ్యాన్ని తిరిగి దక్కించుకోవడం కోసమే ఇలా మహ్దిగా ప్రకటణ చేసినారని ఆంగ్లేయ ప్రభుత్వం కూడ భావించ సాగింది. ప్రత్యేకించి మౌల్వీలు, ఫాద్రీలు రాత్రింభవళ్ళు వారి (అ)కి వ్యతిరేకముగా ప్రభుత్వానికి చాడీలు చెప్పడం, రహస్య నివేదికలు సమర్పించడం, వారి (అ) పట్ల దురభిప్రాయాన్ని కల్గించుటకు ప్రయత్నించడం వంటివి చేసేవారు. ఈ కారణాల వలనే హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బిక్రతిన్ వ మర్రతిన్ అనగా ఒకే విషయాన్ని పదే పదే ప్రస్తావించడం జరిగింది. అంతే గాకా తమ రచనలలో జీహాద్‌ను గూర్చి ముసల్మానులలో ఉన్నటువంటి తప్పుడు అభిప్రాయాలను దూరం చేసి, జీహాద్ వాస్తవికతను తెలియపర్చుతూ ప్రభుత్వం పట్ల తమకు ఉన్నటు వంటి అభిప్రాయాన్ని వ్యక్తపర్చడం కోసం ఒక ప్రత్యేక సంచికను ప్రచురించవలసిన అవసరం ఏర్పడింది. ఆ సంచికలో 1857లో జరిగిన తిరుగుబాటు ఉధ్యమంలో తమ పూర్వీకులు ప్రభుత్వానికి ఏ విధముగా సహాయమును అందించారనే విషయాన్ని పదే పదే ప్రస్తావించారు. అంతేగాకుండా ఒకవేళ నేను మహ్దిగా ప్రకటణ చేయడం కేవలం మా పూర్వికులు కోల్పోయినా పూర్వ వైభవాలను పొందడమే లక్ష్యమైనచో మరి 1857నాటి తిరుగు బాటులో ఆంగ్లేయులకు చెమటలు పట్టినప్పుడు వారికి మా పూర్వికులు ఎందుకు సహాయం చేశారు అనే విషయాన్ని కూడ వారికి అర్థమయ్యే విధముగా తెలపాలనే ఉద్దేశంతోనే వారు (అ) రచించిరి.

### ఆంగ్లేయ ప్రభుత్వంతో ఖడ్గపు యుద్ధం చేయకపోవడానికి గల కారణం:

వారు (అ) ఆంగ్లేయులతో యుద్ధం చేయకపోవడానికి గల ముఖ్య కారణమేమనగా, ఇస్లామీయ ధర్మశాస్త్రము ప్రకారము శాంతి

సామరస్యములను నెలకొల్పునట్టి మరియు పూర్తి మత స్వాతంత్ర్యమును కల్పిస్తూ ముసల్మానుల ధన ప్రాణ ఆస్థులను కాపాడునట్టి ప్రభుత్వంతో యుద్ధం చేయడం నిషేదించడమైనది. ఈ కారణం చేతను వారి (అ) పై ఆంగ్లేయ ప్రభుత్వం సామంతులని ఆరోపణలు చేసిరి. అలాంటి వారిని ఉద్దేశిస్తూ వారు (అ) ఇట్లనిరి: "ఓ మూర్ఖులారా! నేను ఈ ప్రభుత్వానికి ఎలాంటి సామంతుడిని కాదు, వాస్తవమేమనగా, ఇస్లాం ధర్మముపైన, ఇస్లాం మతాచారాలపైన ఎలాంటి నిబంధనలు విధించని మరియు తమ ధర్మ వ్యాప్తి కొరకు మన ధర్మముపై ఖడ్గము నెత్తని ప్రభుత్వంతో ఖుర్ఆన్ బోధనల ప్రకారం మతపరమైన యుద్ధాలు చేయడం నిషేదం. ఎందుకనగా ఎదుటివారు కూడ మతపరమైన యుద్ధాలు చేయడం లేదు." (కిష్తియే నూహ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 19, పుట 75, అనుబంధము పుట 69)

మరల వారిట్లనిరి: " ఇస్లాం ధర్మ శాస్త్రములో ఉన్నటు వంటి స్పష్టమైన విషయమేమనగా, ముసల్మానులు శాంతి, సామరస్యములతో , సుఖ: సంతోషాలతో జీవితం గడుపుచూ, ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను, వెసులుబాటుల నుండి ప్రయోజనం పొందుతూ, వారి ఉపకారములను అనుభవిస్తూ, నిజానికి సత్యమును, మార్గదర్శనమును వ్యాపింప జేసుకొనుటలో సంపూర్ణ సహాయ సహకారములను అందించు నట్టి శుభప్రదమైన ప్రభుత్వ ఆధీనంలో ఉండి ఆ ప్రభుత్వానికే వ్యతిరేకముగా తిరుగుబాటు చేయడం, జీహాద్ చేయడం వంటివి నిషేదితం. ఈ విషయంను ముసల్మానులందరు ఏకీభవించారు."

(మజ్మూఅ ఇష్తిఆరాత్ సంపుటి 1, పుట 66)

హజ్రత్ సయ్యద్ అహ్మద్ బరేల్వీ రహ్మతుల్లాహ్ అలైహి 13వ శతాబ్దపు సంఘసంస్కర్త అభిమతం కూడ ఇదే. మౌలానా ముహమ్మద్ జాఫర్ తానిసరి (మౌలానా ముహమ్మద్ జాఫర్ తానిసరిని గూర్చి మౌలాన ముహమ్మద్ అలీ జలంధ్రీ గారు ఈ విధముగా వ్రాసారు. భారత దేశ చరిత్ర మరియు రాజకీయాలలో మౌలానా జాఫర్ తానిసరి పెద్ద అనుభవజ్ఞులు కారు, మౌలాన ఫజల్ హఖ్ ఖైర్ ఆబాది పేరును గాని, స్వతంత్రమును గూర్చి వారు చేసిన సేవలను గూర్చిన ఎలాంటి పరిజ్ఞానం వారికి లేదు. ఆజాద్ దిన పత్రిక ఏప్రిల్ 17, 1950) అహ్మది జీవిత చరిత్ర రచయిత ఇట్లు వ్రాసిరి: ఒక వ్యక్తి వారితో మీరు ఇస్లాం వ్యతిరేకులైన, ఈ దేశ పాలకులైన ఆంగ్లేయులతో యుద్ధం చేసి భారత దేశంను ఎందుకు తమ ఆధీనంలోకి తీసుకోలేక పోవుచున్నారు?. అని ప్రశ్నించెను.

అందుకు వారు ఇలా సమాధానమిచ్చిరి: "ఆంగ్లేయ ప్రభుత్వం వాస్తవానికి ఇస్లాం వ్యతిరేక ప్రభుత్వమే అయినను అది ముసల్మానులపై ఎలాంటి దౌర్జన్యము, దురాగాతం చేయడం లేదు. అంతేగాకా ముసల్మానులను వారి విధిగావించబడిన మత పరమైన ప్రార్థనల నుండి గాని నివారించడం లేదు. మనం వారి ప్రభుత్వంతో బహిరంగముగా ఉపన్యాసాలు చేస్తుంటాము. మరియు మత మార్పిడులు చేస్తుంటాము, అయినా కూడ ఈ ప్రభుత్వం ఏనాడు అడ్డుకోలేదు, అడ్డు చెప్పలేదు. .... మన ముఖ్య కార్యము దేవుని ఏకత్వమును ప్రచారం చేయడం, సయ్యదుల్ ముర్సలీన్ సల్లల్లాహు అలైహి వసల్లం సాంప్రదాయాలను కాపాడుకోవడం. కావున ఈ కర్తవ్యాన్ని మనం ఎలాంటి ఆటంకములు, అడ్డంకులు లేకుండా నిర్వహిస్తున్నాము. అలాంటప్పుడు మనం ఈ ఆంగ్లేయ ప్రభుత్వంపై ఏ కారణంతో జీహాద్ చేయవలెను?. ఇస్లాం సిద్ధాంతాలకు భిన్నముగా మనం ఇరుపక్షాల వారి రక్తంను ఏ విధముగా ప్రవహింప జేయగలము?. ఈ సమాధానమును విన్న తరువాత ఆ వ్యక్తి మౌనంను పాటించెను. జీహాద్ యొక్క ముఖ్యోద్దేశంను అర్థం చేసుకొనెను."

(సవానే అహ్మది, కలాం పుట 71).

అదే విధముగా పుట 139లో ఈ విధముగా వ్రాసెను: " ఆంగ్లేయ ప్రభుత్వంతో సయ్యద్ గారు ఏనాడు యుద్ధం చేయాలని ఆలోచించ లేదు. వారు ఈ స్వేచ్ఛయుత వాతవరణంను తమ పరిపాలనగా భావించేవారు. "

అదే విధముగా వారి ప్రియ శిష్యులు, హజ్రత్ మౌలాన ముహమ్మద్ ఇస్మాయిల్ షహీద్ (రహ్మ)ను వారు కలకత్తాలో ఉన్న రోజులలో ఒకసారి ఉపన్యాసం చేస్తుండగా ఆంగ్లేయ ప్రభుత్వంపై జీహాద్ చేయడం సమంజసమా? కాదా? అని ప్రశ్నించడం జరిగింది. అందుకు వారు " ఇలాంటి నిస్వార్థ అసూయ రహిత ఆంగ్లేయ ప్రభుత్వంపై చేయునట్టి ఏ జీహాద్ కూడ సమంజసం కాదు." అని సమాధాన మిచ్చిరి.

(సవానే అహ్మది, కలాం పుట 57).

అదే విధముగా కీ॥శే॥సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ గారు తమ రచన అయినట్టి "రిసాల బఘావతే హింద్"లో 1857వ సం॥లో చేసిన తిరుగుబాటు జీహాద్ కాదని, ఆంగ్లేయ ప్రభుత్వానికి వ్యతిరేకముగా జీహాద్ చేయుటకు ముసల్మానులు కూడ శాస్త్ర బద్ధముగా సిద్ధముగా లేరని వారు ఆధారాలతో నిరూపించారు.

అదే విధముగా మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ 1876లో " అల్ ఇక్తసాద్ ఫి మసాయిలిల్ జీహాద్" అను ఒక సంచికను రచించెను. ఆపై ముసల్మాను ఉలమాల అభిప్రాయమును సేకరించుటకు వారు లాహోర్ నుండి అజీమా బాద్ మరియు పాట్నా వరకు ప్రయాణం చేసి ఇస్లామీయ వర్గాలకు చెందిన గొప్ప గొప్ప ధార్మిక పండితులకు ఈ సంచికలోని ఒక్కొక్క పదాన్ని వినిపించి అందుకు అనుగుణముగా వారి అభిప్రాయాలను సేకరించెను. ఈ సంచికలో వారు ఆధారాలను పొందుపర్చుతూ ఈ విధముగా లిఖించిరి.

" ఈ ఆధారాలతో స్పష్టముగా తెలియునదేమనగా, భారతదేశంలో క్రైస్తవ ప్రభుత్వం కొనసాగుచున్నప్పటికి ఇస్లాం రాజ్యం సుభిక్షముగా ఉన్నది. కావున అరబ్ లేదా అరబేతర రాజులకుగాని, సూడాన్ మహ్ది లేదా ఈరాన్ రాజ్యానికి చెందిన హజ్రత్ సుల్తాన్‌కు గాని, అమీరే ఖరాసాన్‌కు గాని ఈ ప్రభుత్వంపై మతపరమైన యుద్ధాలు చేయుటకు గాని లేదా దాడులు చేయుటకు గాని ఎలాంటి అర్హత లేదు." (అల్ ఇఖ్తసాద్, పుట 16)

మరల ఇట్లు వ్రాసెను: " భారత దేశంలో ఉన్నటు వంటి ముసల్మానులకు ఆంగ్లేయ ప్రభుత్వానికి వ్యతిరేకముగా తిరుగుబాటు చేయడం నిషేదం" (ఇషాఅతే సనా సంపుటి 6, పుట 187, నెం॥10)

మరల ఇట్లు వ్రాసెను: " సహజమైన ఈ శాంతి, స్వతంత్రములు చక్కటి పాలన వ్యవస్థ కలిగియున్న ఈ ఆంగ్లేయ ప్రభుత్వమును భారతదేశములోని అహెలే హదీస్ వర్గీయులు సుసంపన్నమైన ప్రభుత్వంగా భావిస్తుంది. ఇస్లామీయ ప్రభుత్వ ప్రజానికంగా జీవిచడం కన్న ఈ ప్రభుత్వ ప్రజానికంగా జీవించడంనే ఉత్తమముగా భావిస్తుంది. వారు ఎక్కడున్నను, ఎక్కడికి వెళ్ళినను ( అరబ్ గాని, రోమ్ గాని, మరేదైన దేశంలో గాని ) అక్కడి ప్రభుత్వ ప్రజానికంగా లేదా అధికారులుగా ఉండుటకు ఇష్టపడడం లేదు. "

(ఇషాఅత్ సనా సంపుటి 6, సంఖ్య 10, పుట 293).

" ఆంగ్లేయ ప్రభుత్వాన్ని వ్యతిరేకించడం ముసల్మానుల కొరకు నిషేదించడమైనది " అనే ఈ అభిమతాన్నే భూపాల్‌కు చెందిన నవాబ్ మౌల్వీ ముహమ్మద్ సిద్దీఖ్ హసన్ ఖాన్, దిల్లికి చెందిన మౌల్వీ నజీర్ హుస్సేన్ ముహద్దిస్, మౌల్వీ రషీద్ అహ్మద్ గంఘోయి, మౌల్వీ అష్రఫ్ అలీ తాన్వే, మౌల్వీ అబ్దుల్ అజీజ్, మౌల్వీ ముహమ్మద్ ముఫ్తి లుధియాన్వి కల్గియుండేవారు. (చూడండి నుస్రతుల్ అబ్రార్, కూర్పు మౌల్వీ ముఫ్తి లుధియాన్వి 1306 హిజ్రి.)

జమీందార్ దిన పత్రిక సంపాదకులు మౌలానా జఫర్ అలీ ఖాన్ కూడ భారతదేశాన్ని ఇస్లామీయ దేశముగా వర్ణిస్తూ ఇట్లు వ్రాసిరి.:

“జమీందార్ నిర్వాహకులు, పాఠకులు బ్రిటీష్ ప్రభుత్వాన్ని దేవుని ఛాయగా భావిస్తున్నామని, వారు కల్పిస్తున్నటు వంటి గొప్ప గొప్ప వసతలు, కీర్తించబడు న్యాయబద్ధతకు, మా నిండు హృదయంతో, మనస్పూర్తిగా ఈ ప్రభుత్వాన్ని మా శ్రేయోభిలాషిగా భావిస్తూ, తమ చక్రవర్తి నొదటి నుండి కారునట్టి ఒక్కొక్క చెమట చుక్కకు బదులుగా మా శరీరం నుండి రక్తంను ప్రవహింప జేయుటకు సిద్ధముగా ఉ న్నామని, ఇదే పరిస్థితిభారతదేశంలో ఉన్నటు వంటి ముసల్మానులందరిది అని విన్నవించుకొంటున్నాము.” (జమీందార్ దిన పత్రిక, నవంబర్ 9,1911).

మరల వారిట్లు వ్రాసిరి: “ ఇంత గొప్ప ప్రభుత్వం పట్ల ముసల్మానులు ఎన్నడు కూడ చెడు అభిప్రాయమును కల్గిఉండరని, ఒకవేళ ఏ దుర్మార్గ ముసల్మానుడైన ఇట్టి ప్రభుత్వం పట్ల హద్దులు మీరి ప్రవర్తించుటకు సాహసించినచో ఆ ముసల్మానుడు ముసల్మానుడే కాదని మేము గొంతెత్తి చాటెదము.” (జమీందార్ నవంబర్ 11, 1911).

అదే విధముగా అల్లామా అస్సయిదుల్ అల్‌హాయిరి ముజ్‌తహి దల్ అస్రి బ్రిటీష్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెల్పుచూ ఇట్లు వ్రాసెను: “ న్యాయబద్దతను, మత స్వాతంత్ర స్వేచ్ఛను చట్టముగా రూపొందించ బడిన ఒక గొప్ప సామ్రాజ్యంలో జీవనం కొనసాగిస్తున్నందుకు మేము చాలా గర్విస్తున్నాము. ఈ ప్రభుత్వానికి ఉదాహరణ, ప్రతీక మరెక్కడ లభించదు. మీరు ఇస్లాం ప్రచారం చేసుకొనుటకు, ఇస్లాం ధర్మమును వ్యాపింపజేసుకొనుటకు నిర్భయముగా, నిరాటకంగా, పూర్తి స్వేచ్ఛతో మైదానాలలో, ప్రాంతాలలో బహిరంగముగా ఏ విధముగా ప్రసంగాలు, ఉపన్యాసాలు చేయగల్గుతున్నారు. ఈ శుభప్రదమైన కాలంలో మనకు ఏ విధముగా అన్ని రకాల సామాగ్రి అందుబాటులోకి వస్తున్నాయి. గత ప్రభుత్వాలలో ఇలా ఎన్నడు లభించలేదు. గడిచిన ముస్లిమేతర పాలనలో ముసల్మానుల పరిస్థితి ఎంత దీనంగా ఉండేదనగా చివరికి తమ మస్జిద్‌లలో అజాన్ ఇచ్చుటకు కూడ అనుమతి ఉండేది కాదు. ఇతర విషయాలను గూర్చి ఇక్కడ ఎందుకు?. ధర్మ బద్ధమైన వాటిని తినకుండా అడ్డుకునేవారు. క్రమతప్ప కుండా వాస్తవాలు తెలుసుకునే వారే కాదు... అందుకే నేను మీకు తెల్పునదేమనగా ప్రతి షియా ఈ ఉపకారానికి బదులుగా, (మత స్వాతంత్రపు పేరుతో మనకు ఉన్నటు వంటి స్వేచ్ఛ) నిండుమనస్సుతో బ్రిటీష్ ప్రభుత్వం పట్ల విధేయతను, ఉపకారంను, కృతజ్ఞతను చూపించాలి. ఇందుకు వారిని ధర్మ శాస్త్రము కూడ ఏ విధముగాను అడ్డుకోవడం లేదు. ఎందుకనగా ఇస్లాం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నౌషిర్‌వాన్ ఆదిల్ పాలన జరిగిన ఘటణలను గొప్పతనంగా, గర్వముగా ప్రస్తావించేవారు.” ప్రసంగం తహరీఫే ఖుర్‌ఆన్ మాస పత్రిక ఏప్రిల్ 1923, పుట 67-68, (ప్రకాశకులు యంగ్‌మెన్ సొసైటి, ఖ్వాజుగాన్, నర్వోవాల్ లాహోర్).

అదే విధముగా శంషుల్ ఉలమా మౌలాన నజీర్ అహ్మద్ దిల్లి గారు అక్టోబర్ 5, 1988లో కోటౌన్ హాల్ దిల్లిలో ఇచ్చిన ప్రసంగంలో ఆంగ్లేయ ప్రభుత్వంను గూర్చి ఇలా ఉపన్యసించారు: “ఈ ప్రభుత్వం కఠినముగా ఒత్తిడిగా వ్యవహరిస్తున్నదా?. తౌబహ్, తౌబహ్ తల్లి దండ్రుల కంటే ఎక్కువ ప్రేమగా పరిపాలిస్తుంది.”(మౌలాన మౌల్వీ హాఫిజ్ నజీర్ దిల్లి ప్రసంగాల సమ్మేళనం, పుట 9, ప్రచురణ 1890).

మరల ఇట్లనిరి: “ ఆంగ్లేయ పాలనలో మనకు లభించిన విలాస వంతమైన జీవితంను మరే జాతికి తన పాలనలో సమకూర్చే సామర్థ్యం లేదు.” (మౌలాన మౌల్వీ హాఫిజ్ నజీర్ దిల్లి ప్రసంగాల సమ్మేళనం, పుట 26, ప్రచురణ 1890).

మరల గౌరనీయులైన డా॥ సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ బహాదుర్ ముసల్మానులను ఉద్దేశించి ఉపన్యసిస్తూ ఆంగ్లేయ ప్రభుత్వంను గూర్చి ఈ విధముగా కీర్తించెను: “ప్రజానికం యొక్క సాధక బాధల అవగాహన కల్గియున్న ధర్మబద్దుడైన చక్రవర్తి ఉండడం వాస్తవానికి అల్లాహ్ తాలా తన దాసులను కరుణిస్తున్నాడని అర్థం. నిస్సందేహంగా ప్రజానికం మొత్తం ఆ ధర్మపాలకుడైన రాజుపట్ల కృతజ్ఞతభావంను కల్గియున్నారు. భారతీయ వాసులమైన మేము మహారాణి విక్టోరియా గారి భారత, ఇంగ్లాండ్ సామ్రాజ్యపు ప్రజానీకమని తెలియజేస్తున్నాము. జాతి, మతము అనే భేద భావములు లేకుండా న్యాయబద్ధముగా, ధర్మ బద్ధముగా, నిష్పక్షపాతంగా మమ్ము పరిపాలిస్తున్న ప్రభుత్వానికి మేము ఎంతో ఋణపడి యున్నాము. ఈ కృతజ్ఞత భావం మాకు మా పవిత్ర మైన ధర్మ బోధనల వలన కల్గుతుంది. ఈ ప్రభుత్వానికి ఋణపడి ఉ ండడం, కృతజ్ఞతగా వ్యవహరించడం మా కర్తవ్యంగా భావిస్తున్నాము.”

(మజ్మూఆ లెక్చర్ హాయే ఆనరెబుల్ డాక్టర్ సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ బహాదుర్ హిలాలి ప్రెస్ సాడోర డిసంబర్ 1892, పుట 15).

మరల 10మే 1886లో ఆలీఘడ్‌లో ఉపన్యసిస్తూ ఆంగ్లేయ ప్రభుత్వం మనకు లాభదాయకం అని తెల్పుచూ ఇట్లనిరి: “నేను చేయు ఉపదేశమేమనగా, ప్రభుత్వం పట్ల మీ వైఖరి స్పష్టముగా ఉండాలి, నిష్కల్మశ హృదయంతో మెలుగవలెను. అన్ని విధాలుగా ప్రభుత్వంపై నమ్మకంను ఏర్పర్చుకొనుము.” (మజ్మూఆ లెక్చర్ హాయే ఆనరెబుల్ డాక్టర్ సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ బహాదుర్ హిలాలి ప్రెస్ సాడోర డిసంబర్ 1892, పుట 239).

కావున ఇక్కడ తెలియునదేమనగా ఏ జీహాద్ భావనలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆంగ్లేయ ప్రభుత్వం పట్ల కల్గియున్నారో ఆ భావనలనే గొప్ప గొప్ప పండితులు కూడ కల్గి యున్నారు. పైన పేర్కొనబడిన వాక్యానములు గాకుండా ముస్లిం రాజకీయ వేత్తలు, మత ప్రబోధకులు అహ్మదీయేతరుడైన వ్యక్తి ( మలక్ ముహమ్మద్ జాఅఫర్ ఖాన్ న్యాయవాది) అభిప్రాయాన్ని ఇక్కడ ప్రస్తావించడం అసందర్భము కాదని భావిస్తున్నాను. మలిక్‌గారు ఈ విధముగా వ్రాసారు: “ మిర్జా సాహెబ్ గారి కాలంలో వారి ప్రఖ్యాత శత్రువులు ఉదా॥ మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ, పీర్ మహర్ అలీషా గోల్డవి, మౌల్వీ సనా ఉల్లాహ్‌సాహెబ్, మరియు సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్‌లు మిర్జా విధేయులుగా ఉన్నట్లే వీరు కూడ విధేయులుగా ఉండేవారు. ఈ కారణం చేతనే ఆ కాలంలో మిర్జా సాహెబ్‌కు


**అహ్మదియ్య జమాఅత్ సభ్యులందరికి**
**126వ జల్సా సాలాన ఖాదియాన్**
**“ శుభాకాంక్షాలు ”**

**దుఆలు కోరు వారు:**

**షేఖ్ సుల్తాన్, ఖాయిద్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య, తూర్పు గోదావరి, (ఆంధ్రప్రదేశ్).**

**అహ్మదియ్య జమాఅత్ సభ్యులందరికి**
**126వ జల్సా సాలాన ఖాదియాన్**
**“ శుభాకాంక్షాలు ”**

**దుఆలు కోరు వారు:**

**ఆని సుధీర్ కుమార్ అహ్మది మరియు కుటుంబసభ్యులు, జమాఅత్ అహ్మదియ్య, నర్సాపూర్, (ఆంధ్రప్రదేశ్).**

వ్యతిరేకముగా వ్రాసిన రచనలలో మిర్జా సాహెబ్ తమ బోధనలలో బానిసత్వం పట్ల ప్రీతిని ప్రదర్శించమని బోధించినట్లు " వారు ఎక్కడ ప్రస్తావించలేదు. (అహ్మదియ్య తహ్రీక్, పుట 243, ప్రచురణ సింద్ సాగర్ అకాడమి లాహోర్).

సంక్షిప్తముగా తెలుపదలచినచో మిర్జా సాహెబ్ గారు ఆంగ్లేయ ప్రభుత్వాన్ని కొనియాడడం, ప్రభుత్వం పట్ల విధేయతను ప్రదర్శించడం వాస్తవానికి కొన్ని కారణాల వలన జరిగింది. అవి:

1) ఈ ప్రభుత్వం పంజాబ్‌లో ఉన్నటువంటి ముస్లింలకు సిక్కుల దౌర్జన్యపూరిత పాలన నుండి విముక్తిని కల్గించింది. 2) ఈ ప్రభుత్వంలో దేశంలో శాంతిని నెలకొల్పింది. 3) ఈ ప్రభుత్వం దేశంలో అందరికి సమానమైన స్వతంత్రము నిచ్చింది.

**జీహాద్ "అనగా ఖడ్గముతో చేయు యుద్ధం"ను నిషేదించుటకు గల మరొక కారణం:**

మరల హుజూర్ (అ) ఖడ్గముతో చేయు యుద్ధంను నిషేదించుటకు గల కారణాన్ని తెల్పుచూ ఈ విషయాన్ని చాలా స్పష్టముగా వివరించారు. నేటి కాలంలో మనం నివసిస్తున్న ఈ దేశంలో జీహాద్ అనగా ఖడ్గపు యుద్ధాలను ఎందుకు నిషేదించబడినవనగా జీహాద్‌కు కావలసిన నిబంధనలు కనిపించడంలేదు. ఈ విషయాన్నే హుజూర్ (అ) తమ రచన హఖీఖతుల్ మహ్ది‌లో ఈ విధముగా తెల్పినారు. " فرفعت هٰذه السنّة برفع اسبابها فى هٰذه الايّام" అనగా ఖడ్గము చేయు జీహాద్‌కు కావలసిన షరతులు పూర్తికానందున నేటి కాలంలో ఖడ్గపు జీహాద్‌ను రద్దు చేయబడుతుంది.

' మరల వారు (అ) ఇట్లనిరి.

وامرنا ان نعدّ للكافرين يعدون لنا ولا نرفع الحسام قبل قتل بالحسام

(హఖీఖతుల్ మహ్ది రూహాని ఖజాయిన్ 14, పుట 454).

నేడు మనం అవిశ్వాసులకు వ్యతిరేకముగా వారు మనలను ఎదుర్కొనుటకు అనుసరిస్తున్న విధానాన్నే మనం కూడ అవిశ్వాసులతో అదే విధముగా అనుసరించాలని మనలను ఆదేశించడమైనది. వారు మనపై ఖడ్గము ఉపయోగించనంత వరకు మనం కూడ వారిపై ఖడ్గమును ఉపయోగించకూడదు.

మరల వారిట్లనిరి. "

وَلَاشَكَّ اَنَّ وُجُوْهَ الْجِهَادِ مَعْدُوْمَةٌ فِي هٰذَا الزَّمَنِ وَ هٰذِهِ الْبِلَادِ

(తోఫహ్ గోల్డవియా, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 82)

జీహాద్‌కు కావలసిన అవసరాలు, షరతులు నేటి కాలంలో ఈ నగరాలలో ఆపాదించబడవు అనుటలో ఎలాంటి సందేహం లేదు. ఈ విషయాన్నే మౌల్వీ నవాబ్ సిద్దీఖ్ హసన్ ఖాన్ గారు, తర్జుమానే వహాబియా పుట 20లో ఈ విధముగా పేర్కొన్నారు. "ధర్మశాస్త్ర నిబంధనలకు విరుద్ధముగా, ఎలాంటి కారణాలు లేకుండా, ఇమాం ఆదేశాలు లేకుండా జీహాద్ చేయడం సరికాదు. "

మరల మౌల్వీ జఫర్ అలీ ఖాన్ గారు ఇట్లు వ్రాసిరి:" ఇస్లాం ఏ సందర్భములో జీహాద్‌కు అనుమతినిచ్చినను ప్రత్యేక కారణాల వలనే ఇచ్చినది. జీహాద్ అనేది దేశం మొత్తానికి ఒకే తాటిక్రిందికి తీసుకవచ్చు యుద్ధం కాదు...... జీహాద్ కొరకు అమీర్ ఉండడం తప్పనిసరి. ఇస్లామీయ ప్రభుత్వం ఉండడం తప్పనిసరి. శత్రువుల ఆగాడాలు, దుశ్చర్యలు ముందుగా కొనసాగడం నిబంధన.

(జమీందార్ జూన్ 14, 1926)

మరల మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ ఇట్లు పేర్కొనెను: " శాస్త్రబద్ధమైన జీహాద్ కొరకు కావలసిన ఒక పెద్ద నిబంధన ఏమిటనగా, ముసల్మానులకు ఒక ఇమాం లేదా ఖలీఫా తప్పకుండా ఉండాలి. ..... ముసల్మానులలో ఐక్యత, సామూహికత చాలా ముఖ్యం, వారికి ఇస్లాం వైభవము కనుమరుగు అవుతుందనే భయం ఉండకూడదు, వారిలో ఇస్లామే విజయము సాధించును, ఆధిక్యతను పొందును అనే భావాలు నిండి ఉండాలి."

(అల్ ఇఖ్తసాది ఫి మసాయిల్ అల్ జీహాద్ పుట 31)

మరల వారు ఇట్లు వ్రాసిరి: " నేటి కాలంలో శాస్త్రబద్ధమైన జీహాద్‌కు ఎలాంటి అవకాశం లేదు. ఎందుకనగా నేడు ముసల్మానులందరికి ఒకే ఇమాంగాని, ఇమాం లక్షణాలు, గుణగణాలు కల్గిన వక్తి గాని లేదు. పైగా శత్రువులపై మనం విజయం సాధించెదము అనే నమ్మకం కల్గిన ముసల్మానుల ఆధిక్యత కూడ లేదు."

(అల్ ఇఖ్తసాది ఫి మసాయిల్ అల్ జీహాద్ పుట 42)

మరల ఖ్వాజా హసన్ నిజామి దిల్లిగారు ఈ విధముగా వ్రాసిరి: "జీహాద్ విధానంను గూర్చి మన దేశంలో చిన్న పిల్లల నుండి పెద్ద వారి వరకు కూడ అందరికి తెలుసును. అవిశ్వాసులు మత పరమైన అంశాలలో ఆటంకాలు కల్గిసున్నప్పుడు ధర్మబద్ధుడైన ఇమాం వద్ద యుద్ధానికి సంబంధించిన ఆయుధాలు, సామాగ్రి ఉండి యుద్ధం కొరకు ఫత్వా జారి చేసినప్పుడు ప్రతి ముసల్మానుడిపై జీహాద్ విదిగావింప బడుతుంది. కాని ఆంగ్లేయులు మన మతపరమైన అంశాలలో జోక్యం చేసుకోవడం లేదు, మరే విధముగా కూడ వారు మనపై దౌర్జన్యమును తలపించు విధముగా వ్యవహరించడం లేదు. మన వద్ద జీహాద్‌కు కావాలసిన యుద్ధ సామాగ్రి లేదు. ఇలాంటి పరిస్థితులలో ఎవరైన జీహాద్‌కు పిలుపునిచ్చినచో మేము వారి పిలుపును ఎట్టి పరిస్థితులలో స్వీకరించము. మా ప్రాణాలను మేము నాశనం చేసుకోము."

(షేక్ సనోషి సంచిక, పుట 17, కూర్పు ఖ్వాజా హసన్ నిజామి).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించక ముందు ఒక విధముగా చెప్పదలచినచో వారు (అ) జననం కంటే ముందే జీహాద్‌కు కావాలసిన నిబంధనలు వర్తించాయి. ఆ సమయంలో హజ్రత్ సయ్యద్ అహ్మద్ బరేల్వీ 13 శతాబ్దపు సంఘసంస్కర్త సిక్కులకు వ్యతిరేకముగా జీహాద్ కొరకు పిలుపునివ్వడం జరిగింది. అందుకు గల కారణాలను మౌల్వీ మసూవూద్ అహ్మద్ నద్వీ ఈ విధముగా వ్రాసిరి: " ఆ కాలంలో పంజాబ్ రాష్ట్రములో సిక్కు రాజుల పరిపాలన కొనసాగుతుంది. ముసల్మాను మహిళల గౌరవమర్యాదలకు ఎలాంటి రక్షణ లేకుండెను. ముసల్మానుల రక్తం చిందించుట సబబుగానే

**అహ్మదియ్యా జమాఅత్ సభ్యులందరికి**
**126వ జల్సా సాలాన ఖాదియాన్**
**" శుభాకాంక్షాలు "**
**దుఆలు కోరు వారు:**
**ముహమ్మద్ ఫహీముద్దీన్ గారు. ముభల్లిఘ్ ఇంచార్జ్**
**ఖమ్మం, నల్గొండ. ( తెలంగాణ).**

**అహ్మదియ్యా జమాఅత్ సభ్యులందరికి**
**126వ జల్సా సాలాన ఖాదియాన్**
**" శుభాకాంక్షాలు "**
**దుఆలు కోరు వారు:**
**షేఖ్ హుస్సేన్ గారు,**
**జిల్లా అధ్యక్షులు, ఖమ్మం, (తెలంగాణ).**

భావించేవారు, ఆవును బలి ఇవ్వకుండా అడ్డుకునేవారు, మస్జిద్‌లను స్వారి గుర్రపు శాలలుగా ఉపయోగించుకునేవారు, మొత్తానికి ఒక విధముగా చూసినచో దౌర్జన్యాల ఒక వరదలా కనిపించసాగెను. 5 నదుల వరద ముసల్మానులందరిని ప్రవహింపజేసుకుంటూ వెళుచున్నట్లుగా పరిస్థితి ఉండెను. కన్నులు ఈ దుర్మార్గములను చూస్తున్న ప్పటికి శక్తిసామర్థ్యములు మాత్రం బలహీనతను చూపసాగినవి."

(భారతదేశపు మొదటి తహ్‌రీక్, పుట 37)

మరల వీరు సయ్యద్ సాహెబ్‌గారు అమరులవుటకు, ఈ జీహాద్ అపజయం పొందుటకు గల కారణాలు ఇలా తెల్పిరి: " మన దురదృష్టమును ఏ పదాలలో లిఖించాలి. గుండెల్లో గునపం గుచ్చు కొంటుంది, కన్నుల వెంట రక్తం ప్రవహిస్తుంది. ముల్లాల ఫత్వాలు, సరిహద్దు తగాదల ద్రోహం గుర్తుకు వచ్చిన ప్రతిసారి........ మూర్ఖపు ముల్లాలు జీహాద్ చేయువారిని వహాబీలని ప్రకటించారు. ముసల్మానుల సంస్కరణ, ప్రయోజనాలు, సహాయ, సహకారాలు మొ॥ అందించుటకు ముందుకు వచ్చిన ఆ మహాత్ముడు, వారి అనుచరులు చివరికి ప్రస్థానపు ఇబ్బంధులను ఎదుర్కొవలసి వచ్చింది. వారి ప్రాణాలకు వారే శత్రువులైనారు. అన్నంలో విషం కలిపారు. పెషావర్‌లో విజయం సాధించారు, కాని పెషావర్ నాయకుల ద్రోహం వలన సయ్యద్ గారి నిర్ణయిత ప్రణాళిక నాశనం చేసి, వారి ప్రత్యేక అనుచరుల బృందంను హతమార్చడం ప్రారంభించారు. ఎంతటి దుష్పరిణామాలను ఎదుర్కొన వలసి వచ్చిందనగా ఆ మహాత్ముడు పెషావర్‌ను వదిలి కాఘాన్ అనే లోయను అంటిపెట్టుకొని ఉన్న రాజ్ దవారి అనే లోయకు ప్రస్థానం చేయడం జరిగింది...... చివరికి వారు బాలాకోట్‌లో వీరమరణం పొందినారు. " (హిందుస్తాన్ కి పహెలి తారీఖ్ పుట 47).

(వారు తమ జీహాద్‌తో పంజాబ్‌లో ఉన్నటువంటి ముసల్మానులకు సిక్కుల దౌర్జన్యపూరిత, ధుర్మార్గపు పూరిత పాలనల నుండి మోక్షాన్ని కల్పించి, వారికి మత స్వాతంత్రమును కల్పించాలని చూసారు. కాని వారి కోరిక సిక్కుల పాలన అంతమై ఆంగ్లేయ ప్రభుత్వం రావడం ద్వారా పూర్తిఅయింది. ఈ విషయాన్ని మౌలాన ముహమ్మద్ జాఫర్ థానిసరి గారు ఈ విధముగా వ్రాసారు: " సయ్యద్ సాహెబ్ గారికి ఆంగ్లేయ ప్రభుత్వంతో జీహాద్ చేయాలనే కోరికి ఎన్నడు లేకుండెను. వారు ఈ ప్రభుత్వం కల్పించిన స్వాతంత్ర్యమును తమ వ్యక్తి గత స్వాతంత్ర్యముగా భావించేవారు. ")

(సవానే అహ్మది కలా , పుట 139).

ఈ కారణం చేతనే మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ ఈ విధముగా లిఖించెను: " సోదరులారా! నేడు ఖడ్గముతో పనిలేదు. నేటి కాలంలో ఖడ్గముకు బదులుగా కలంతో యుద్ధం చేయాలి. ఇకపై ముసల్మానులకు జీహాద్ చేయు అవకాశం ఎందుకు వచ్చును?. ఒకవైపు ముసల్మానులే పరస్పరం కొట్టుకుంటున్నారు. ఒక ముసల్మాను మరొక ముసల్మానుడికి ప్రాణ శత్రువుగా తయారైనాడు. షియా సున్ని వారిని, సున్నీలు షియా వారిని, అహలే హదీస్ వారు అహలే సున్నత్ వారిని ఇలా చూసినచో మొత్తానికి ఒక వర్గము వారు మరొక వర్గాన్ని శత్రువులుగా చూస్తుంది." ( ఇషాఅత్ సనా సంపుటి 6, సంఖ్య 12, పుట 365).

కావున హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని గారు శాస్త్ర బద్ధమైన జీహాద్ షరతులు వర్తించనందున ఇస్లామీయ ధర్మ శాస్త్రమును అనుసరించి ఖడ్గపు జీహాద్‌ను రద్దుచేశారు.

ఖడ్గపు జీహాద్‌ను రద్దుచేయుటకు గల మూడవ కారణాన్ని వారు (అ) ఈ విధముగా తెల్పినారు: " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించు కాలమును గూర్చి ఈ విధముగా తెల్పిరి. మతపరమైన స్వాతంత్రము, మతము కొరకు యుద్ధాలు, పోరాటాలు లేని కాలంలో వారు అవతరించెదరు. కావున హుజూర్ (అ) గవర్నమెంట్ అంగ్రేజి అవుర్ జీహాద్ అనే పుస్తకములో ఈ విధముగా తెలిపిరి:

"మసీహ్ మౌవూద్‌ను వైభవమును గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నోటి నుండి యజహుల్ హర్బ్ అనే పదం వెలువడి 13వందల సంవత్సరాలు అవుతుంది. ఈ పదం యొక్క అర్థమేమనగా, మసీహ్ మౌవూద్ అవతరించి యుద్ధాలను రద్దు చేయును. ఈ విషయము వైపే ఈ పవిత్ర ఖుర్ఆన్ సూక్తి సూచిస్తుంది. హత్తా తజహుల్ హర్బ్అవ్‌జారహా అనగా మసీహ్ మౌవూద్ అవతరించు వరకు యుద్ధాలు చేయుము."

(గవర్నమెంట్ అంగ్రేజీ అవుర్ జీహాద్ , రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 8).

మరల వారిట్లనిరి: " నేటి కాలంలో ఏ వ్యక్తి కూడ ఒక ముసల్మానుడిని తన ఇస్లాం ధర్మమము కారణంగా హతమార్చనప్పుడు ఏ ఆదేశానుసారం ఈ అమాయక ప్రజానికంతో జీహాద్ చేయగలము" (గవర్నమెంట్ అంగ్రేజీ అవుర్ జీహాద్ , రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 13).

ఒక విధముగా వారు (అ) జీహాద్‌ను రద్దు చేయు ఫత్వాను జారిచేయడం అనునది ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాను సారమే అని తెలుస్తుంది. అంతేగాని వారు (అ) స్వయముగా తమ వపు నుండి రద్దుచేయలేదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానికి అర్థమేమనగా, మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలంలో మత స్వాతంత్రము పూర్తి స్థాయిలో లభించినప్పుడు జీహాద్ చేయవలసిన అవసరం లేకుండును.

ఈ పుస్తకాన్ని ప్రచురించిన కొన్ని రోజుల తరువాత హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ధార్మిక యుద్ధంను రద్దు చేసిన విషయాన్ని పద్యరూపంలో వ్రాయడం జరిగింది. ఆ పద్యంలోని కొన్ని ప్రారంభపు పంక్తులు ఇక్కడ వ్రాయడం జరుగుతుంది.

ఓ మిత్రులారా! ఇకపై జీహాద్ ఆలోచనలను వదిలివేయుము.
ధర్మము కొరకు పోరాడడం, జీహాద్ చేయడం రద్దు చేయబడింది.
ఇస్లాం ధర్మపు ఇమాం అయినా మసీహ్ అవతరించాడు.
ధర్మము కొరకు చేయు అన్ని రకాల పోరాటాలకు ఇకపై ముగింపు.
మీరు ఎందుకు యజహుల్ హర్బ్ సందేశంను మర్చిపోతున్నారు.

**అహ్మదియ్యా జమాఅత్ సభ్యులందరికి**
**126వ జల్సా సాలాన ఖాదియాన్**
**" శుభాకాంక్షాలు "**

**దుఆలు కోరు వారు:**

**షేఖ్ బాబూ జి, ఖాయిద్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్యా, కృష్ణా జిల్లా, (ఆంధ్ర ప్రదేశ్).**

**అహ్మదియ్యా జమాఅత్ సభ్యులందరికి**
**126వ జల్సా సాలాన ఖాదియాన్**
**" శుభాకాంక్షాలు "**

**దుఆలు కోరు వారు:**

**ముహమ్మద్ అక్బర్ గారు, ముఅల్లిమ్. తల్లిదండ్రులు: క్రీ॥శే॥ ముహమ్మద్ హుస్సేన్, రసూలుభీ గార్లు, కుటుంబసభ్యులు, జమాఅత్ అహ్మదియ్యా కాట్రపల్లి, (తెలంగాణ).**

ఈ ఆదేశం లేదా? ఒక్కసారి బుఖారిని తెరచిచూడుము.
ఇరులోకాల నాయకులు ముహమ్మద్ ముస్తఫా (స)ఇలా తెల్పినారు.
ఈసా మసీహ్ యుద్ధాలను రద్దు చేయును.

(గవర్నమెంట్ అంగ్రేజీ అవుర్ జీహాద్ , రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 77-80).

ఈ పద్యములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీహాద్‌ను రద్దు చేయు ఫత్వాను జారిచేస్తూ అందుకు కారణమైన మూడు కారణాలను పైన తెల్పినవాటిని ఈ పద్యములో ఎంతో స్పష్టముగా వివరించడం జరిగింది. (తోహ్ఫా గోల్డివియా, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 77-80)

### జీహాద్ రకాలు:

మరల వారు అలైహిస్సలాం జీహాద్ అంటే కేవలం ఖడ్గముతో చేయు యుద్ధము ఒక్కటే కాదని, జీహాద్ అర్ధంలో చాలా భావాలు ఉన్నాయని, పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలను అవిశ్వాసుల వరకు చేరవేయడం, మత ప్రచారం చేయడం, సన్మార్గమును సూచించు ఉపన్యాసాలు, ప్రసంగాలు చేయడం మొ॥నవి అన్ని జీహాద్ అది కూడ గొప్ప జీహాద్ అని అనబడుతుందని కూడ ఎంతో వివరణాత్మకంగా తెలిపారు. ఈ క్రమంలోనే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఫలా తుతిఉల్ కాఫిరీనా వ జాహిదు హుం బిహి జిహాదన్ కబీర (ఫుర్ఖాన్: 53) అని తెల్పినాడు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఈ సూక్తిని విశ్లేషిస్తూ ఈ విధముగా తెల్పినారు. " ఈ సూక్తిలో ఖడ్గముతో చేయు జీహాద్‌ను గూర్చి చెప్పలేదు. నిస్సందేశముగా జీహాదే కబీర్ అనగా సత్యమును స్థిరపర్చుటకై దైవ మార్గములో అన్ని రకాల ఇబ్బందులను , కష్టాలను అనుభవించటనే జీహాద్ అంటారు."

(మసఅల ఖిలాఫత్ వ జజీరతుల్ అరబ్పుట 109)

మరల మౌల్వీ జఫర్ అలీ ఖాన్ గారు ఈ సూక్తిని విశ్లేషిస్తూ ఈ విధముగా వ్రాసారు: "ఈ సూక్తిలో జాహిదు హుం అని తెల్పినందున దీని అర్థం అవిశ్వాసులకు ఉపన్యాసాలు, ప్రసంగాల ద్వారా ఇస్లాం ధర్మమును గూర్చి ప్రచారం చేయడం, వారికి నచ్చజెప్పడం. ఇమాం ఫఖరొద్దీన్ రాజి గారు తమ విశ్లేషణలో ఈ అంశాన్నే చర్చించారు. "

(జమీందార్ జూన్ 25, 1931)

మరల హైదర్ జమాన్‌సిద్దీకీ గారు ఈ విధముగా వ్రాసారు: "అదే విధముగా దౌర్జన్యపరుడైన రాజు ముందు సత్యమును గూర్చి ప్రచారం చేయడం కూడ జీహాద్ అని హదీస్‌పుస్తకాలలో గలదు. అదేమనగా " ఇన్న మిన్ అఅజమిల్ జిహాది కలిమతు హఖ్ఖిన్ ఇంద సుల్తానిన్ జాఇరిన్" (అబూదావూద్ మరియు తిర్మిజీలలో ఈ కథనము గలదు). కావున ఇస్లాం ధర్మ బోధనలను వ్యాపింపజేయుటకు, ధార్మిక మదర్సాలను నిర్వహించుటకు, ధర్మ పటిష్టత కొరకు చేయునట్టి ప్రతి కార్యము వాస్తవానికి జీహాద్ అనబడుతుంది."

(ఇస్లాంకా నజరియా జిహాద్, కితాబ్ మంజిల్ లాహోర్, పుట 128-130).

మరల హదీస్‌లలో ఈ విధముగా గలదు. ఆㄷ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ యుద్ధం నుండి తిరిగి వస్తున్న సమయంలో ఇలా తెల్పిరి. " రజఅనా మినల్ జిహాదిల్ అస్ఘరి ఇలల్ జిహాదిల్ అక్‌బరి" (బైహఖి) ఒక విధముగా హుజూర్ (స) ఖడ్గము చేయు యుద్ధమును చిన్న జీహాద్ అని, వ్యక్తిగత సంస్కరణను జీహాదే అక్‌బర్ అని నిర్ధారించిరి. ఈ కారణం చేతనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖడ్గముతో యుద్ధం చేయు షరతులు కనిపించనందున ఈ విధముగా తెల్పినారు:

"చూడండి. నేను ఒక ఆదేశంతో మీ వద్దకు వచ్చాను. ఆదేమనగా ఇకపై ఖడ్గముతో చేయబడు జీహాద్ రద్దు చేయబడుతుంది. కాని తమను తాము సంస్కరించుకొను జీహాద్ మాత్రం కొనసాగుతుంది. ఈ విషయాన్ని నేను నా వైపు నుండి గాకుండా దైవనిర్ణయానుసారం మీకు తెల్పుచున్నాను. సహి బుఖారిలో ఉన్నటువంటి ఈ హదీస్‌ను గూర్చి ఒక్కసారి ఆలోచించుము. అందులో మసీహ్ మౌవూద్ విశిష్టతను గూర్చి యజహుల్ హర్బ్ అని పేర్కొనడం జరిగింది. అనగా మసీహ్ అవతరించినప్పుడు ధార్మిక యుద్ధాలు అంతరించిపోవును."

(గవర్నమెంట్ అంగ్రేజీ అవుర్ జీహాద్ , రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 15).

### తాత్కాలిక రద్దు ప్రకటణ:

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర ఖుర్‌ఆన్ మరియు అహాదీస్‌లలో ఉన్నటువంటి భవిష్యవాణులను అనుసరించి శాశ్వతముగా ఖడ్గపు జీహాద్‌ను రద్దు చేయలేదు. కేవలం వారి (అ) కాలంలో ఖడ్గపు జీహాద్‌కు కావలసిన షరతులు వర్తించనందున వారి (అ) కాలం వరకు లేదా ఆయా షరతులు వర్తించని కాలం వరకే ఖడ్గపు జీహాద్‌ను రద్దుచేశారు. కాని జీహాద్ అక్బర్ మరియు జీహాదే కబీర్‌లను కొనసాగించాలని వారు (అ) తమ రచనలలో పదే పదే ప్రస్తావించుతూ వచ్చారు. ఈ క్రమంలోనే వారు (అ) ఇట్లనిరి:

"నేటి కాలంలో జీహాద్ ఆధ్యాత్మిక రూపంను అవహించింది. కావున నేటి కాలంలో చేయు జీహాద్ ఏమిటనగా, ఇస్లాం బోధనలను ఎలుగెత్తి చాటాలి. వ్యతిరేకుల ఆరోపణలకు సమాధానాలు ఇవ్వాలి. పటిష్టమైన ఇస్లాం ధర్మము యొక్క విశిష్టతలను ప్రపంచములో వ్యాపింపజేయాలి. ఆㄷ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యమును ప్రపంచానికి తెలియజేయాలి. **అల్లాహ్ తాలా ప్రపంచములో మరొక స్థితిని ఏర్పాటు చేయనంత వరకు** వీటినే జీహాద్ అందురు."

(మీర్ నాసిర్ నవాబ్ సాహెబ్ గారికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్రాసిన లేఖ, రిసాల దరూదు షరీఫ్ పుట 113).

" **అల్లాహ్ తాలా ప్రపంచములో మరొక స్థితిని ఏర్పాటు చేయనంత వరకు"** అను పదాలు మరియు "ఈసా మసీహ్ యుద్ధాలను రద్దు చేయును. " అను పంక్తి ఖడ్గముతో జీహాద్ చేయుటను రద్దు చేయు వారి (అ) ఫత్వా కేవలం ఖడ్గముతో జీహాద్ చేయు షరతులు వర్తించినంత వరకు మాత్రమేనని ఎంతో స్పష్టముగా తెలియజేయు


**అహ్మదియ్యా జమాఅత్ సభ్యులందరికి**
**126వ జల్సా సాలాన ఖాదియాన్**
**" శుభాకాంక్షాలు "**
**దుఆలు కోరు వారు:**
**షేఖ్ మునవ్వర్ మస్తాన్, ఉప ముబల్లిఘ్ ఇంచార్జ్**
**జిల్లా: పశ్చిమ గోదావరి, (ఆంధ్ర ప్రదేశ్).**

**అహ్మదియ్యా జమాఅత్ సభ్యులందరికి**
**126వ జల్సా సాలాన ఖాదియాన్**
**" శుభాకాంక్షాలు "**
**దుఆలు కోరు వారు:**
**ముహమ్మద్ మహబూబ్ అలీ,**
**జిల్లా అధ్యక్షులు, తూర్పు గోదావరి (ఆంధ్రప్రదేశ్).**

చున్నవి. అదే విధముగా ఫాద్రి ఇమాదొద్దిన్ జీహాద్ విషయంలో చేసిన ఆరోపణలకు సమాధానమిస్తూ ఇలా తెల్పిరి: " ఆ ఆరోపణ చేయువాడు ఇస్లామీయ జీహాద్‌ను గూర్చి చర్చిస్తూ ఖుర్ఆన్ ఎలాంటి షరతును వర్తింప జేయకుండా ఒక్కసారిగా జీహాద్‌కు అనుమతి నిచ్చినది అని ఆరోపణ చేసెను. ఒకవేళ ఎవరైన ఆలోచించేవారు ఉన్నచో ఇంతకు మించిన పెద్ద అబద్ధము మరొకటి ఉండునా?. కావున ఇక్కడ తెలుసుకోవలసిన విషయమేమనగా, ఖుర్ఆన్ షరీఫ్ అర్థం లేకుండా జీహాద్ చేయమని ఆదేశించలేదు. అల్లాహ్ తాలా దాసులను అల్లాహ్‌ను విశ్వసించకుండా అడ్డుపడు వారితో, దేవుని ఆదేశాలను అమలు పర్చకుండా, అతనిని ఆరాధించకుండా నిలవరించు వారితో, ఏ కారణం లేకుండా ముసల్మానులతో యుద్ధం చేయు వారితో, విశ్వసించు వారిని ఏ కారణం లేకుండా వారి వారి గృహాల నుండి, గ్రామాల నుండి వెళ్ళ గొట్టువారితో, ప్రజానికాన్ని బలవంతముగా వారి వారి మతములో చేర్చుకొనువారితో, ఇస్లాం ధర్మమును నామరూపాలు లేకుండా చేయువారితో, ప్రజలు ఇస్లాంను స్వీకరించకుండా అడ్డుకొనువారితో మాత్రమే జీహాద్ చేయమని ఆదేశించింది. వీరందరు దేవుని ఆగ్రహానికి బలిఅయ్యేవారు. **" వ వజఅ అలల్ మోమినీన అన్ యుహారిబూ హుం ఇన్‌లం యన్‌తహూ** " అనగా విశ్వాసులతో యుద్ధం చేయువారితో, యుద్ధం నుండి తప్పుకొనని వారితో యుద్ధం చేయుటకు అనుమతి గలదు." (నూరుల్ హఖ్, భాగం 1, రూహాని ఖజాయిన్ సంపుటి 8, పుట 62).

ఖడ్గముతో యుద్ధం చేయు షరతులు వర్తించి నప్పుడు , ఆ సమయంలో ఖడ్గముతో యుద్ధం చేయడం విశ్వాసులపై విధి అని వారి (అ) ఈ రచన ద్వారా ఎంతో స్పష్టముగా తెలియుచున్నది.

ఇస్లాం మనోవాంచనలతో చేయు పోరాటంను తమను తాము సంస్కరించుకొనుటను జీహాదే అక్బర్ అని, ఇతరులకు ఇస్లాంను గూర్చి ప్రచారం చేయడంను వారికి ఉపన్యాసాల ద్వారా ప్రసంగాల ద్వారా నచ్చజెప్పుటను జీహాదే కబీర్ అని నామకరణం చేస్తూ, వాటిని తప్పని సరిగా సదా కొనసాగించాలని ఆదేశించింది. ఆపై ఖడ్గముతో చేయు జీహాద్‌ను జీహాదే అస్గర్ అని, ఇది తాత్కాలికమేనని, అందుకు కొన్ని నిబంధనలు, షరతులను విధించింది. కావున వాటి షరతులు వర్తించిన ప్రతి చోట ఖడ్గముతో యుద్ధం చేయుటకు అనుమతి గలదు. ఎక్కడైతే షరతులు వర్తించవో అక్కడ ఖడ్గపు యుద్ధం చేయకూడదని ఆదేశించింది. కావున మసీహ్ మౌవూద్ అవతరించిన సమయంలో భారతదేశంలో ఖడ్గపు యుద్ధానికి కావలసిన షరతులు వర్తించనందున అందుకే వారు (అ) జీహాద్‌కు వ్యతిరేకముగా ఫత్వా జారిచేయడం జరిగింది. పైన ఆధారాలతో నిరూపించినట్లుగా ఇతర గొప్ప గొప్ప ధార్మిక పండితులు కూడ తమ తమ రచనలు, ఆచరణల ద్వారా వారి (అ) నిర్ణయానికి బలం చేకూర్చారు. కాని 1947లో భారతదేశ విభజన తరువాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. తూర్పు పంజాబ్‌లో ఉన్నటు వంటి ముసల్మానులను అంతమొందించుటకు ఒక ప్రణాళిక ప్రకారం ముసల్మానులపై దాడులు చేశారు.... కావున శత్రువులు స్వయముగా ముందుగా దాడికి దిగినచో, అది కూడ ముసల్మానులను నామ రూపాలు లేకుండా చేయాలని సంకల్పముతో దాడులు చేయుచున్నచో, ముసల్మానుల ధర్మాన్ని పూర్తిగా నాశనం చేయాలని చూస్తున్నచో అలాంటి దుష్టులకు వ్యతిరేకముగా వారి దాడులను ఎదుర్కొనుటకు చేయు యుద్ధం ఇస్లామీయ శాస్త్రము ప్రకారంగా జీహాద్ అనబడుతుంది.

ఇస్లాం చేసిన యుద్ధాలను మూడు రకాలుగా విభజించ వచ్చును :

(1) ప్రత్యర్థి దాడులను ఎదుర్కొవడం కొరకు. అనగా తమను తాము రక్షించుకోవడం కోసం చేయు యుద్ధాలు.

(2) శిక్షించడం కోసం. అనగా రక్తపాతంను సృష్టించి ఏ కారణం లేకుండా హతమార్చినందున వారిని శిక్షించడం కోసం వారితో యుద్ధం చేయడం.

(3) స్వాతంత్రమును ఏర్పాటు చేయడం కోసం. అనగా ఇస్లాంను స్వీకరించినందుకు, ముసల్మా నులను హతమార్చే వారు. కావున దుష్టుల బలాన్ని తగ్గించడం కోసం యుద్ధాలు చేసేవారు.

ఈ మూడు విధానాలలో చేసిన యుద్ధాలకు నిఘంటవు యొక్క అర్థం ప్రకారం జీహాద్ అని నామకరణం చేయవచ్చును. కాని ఒక వ్యక్తిని బలవంతముగా, హత్య చేయుదునని భయభ్రాంతులకు గురి చేసి ఇస్లాంలో చేర్చుకోవడంను లేదా దేశాలపై ఆధిక్యతను చాటుకోవడం కోసం లేదా విశాల సామ్రాజ్యంను స్థాపించడం కోసం క్రూరమైన దాడులు చేయడంను ఇస్లాం ఎంతో కఠినంగా వ్యతిరేకిస్తుంది.

( సమాప్తం)

**బదర్ వార పత్రికను స్వయముగా చదువండి, మీ మిత్రులతో కూడ చదివించండి.**

సయ్యద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 2004 సం॥ ప్రత్యేక సంచికను ప్రచురించు సమయంలో తమ సందేశమును పంపుచూ ఇలా తెల్పిరి:-

"బదర్ నిర్వాహకులు, పాఠకులు ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా, ఈ బదర్ వార పత్రికను జమాఅత్ సభ్యుల ఆధ్యాత్మిక సంస్కరణ మరియు ప్రగతి కోసం జారి చేయబడినది. మన పూర్వీకులు క్లిష్టపరిస్థితులలో కూడ తమవంతు గా ప్రయత్నం చేస్తూ ఈ వార పత్రికను కొనసాగిస్తూ వచ్చారు. వారి స్వచ్ఛమైన సంకల్ప సిద్ధి, దుఆల వలనే నేడు ఈ పత్రిక మన వరకు చేరుకుంది. కావున అహ్మదీయులు అధిక సంఖ్యలో ఈ పత్రికను చదువుటకు ప్రయత్నించవలెను. దీని నుండి ప్రయోజనం పొందుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా భారతదేశ అహ్మదీయులందరికి ప్రత్యేకించి, ప్రపంచ అహ్మదీయులందరికి సాధరముగా ఈ పత్రికను చదువు భాగ్యము ప్రసాదిస్తూ, దీని శుభములను పొందుటకు అర్హులను చేయుగాకా! (ఆమీన్). "

హుజూర్ అన్వర్ గారి ఈ ఆదేశము మేరకు భారత దేశ అహ్మదీయ సభ్యులందరితో చేయు విన్నపం ఏమనగా, ప్రతి అహ్మదీయుడు ఈ వార పత్రికను తప్పక చదువుటకు ప్రయత్నించాలి. ఇందులో కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు హుజూర్ అన్వర్ జుమా ప్రసంగములు ప్రచురించబడుతాయి. అంతేగాకా ఈ వార పత్రిక హింది, బెంగాళి, తెలుగు, మలయాలం, తమిళం, కన్నడం వంటి భాషలలో కూడ ప్రచురించబడుతుంది. కావున ఈ పత్రికను మీరు స్వయముగా చదువుచు, మీ మిత్రులతో కూడ చదువించగలరని మా ప్రార్థన.

ఇట్లు

Tel: +91-1872-224757 Mobile. : +91 94170-20616 e-mail:managerbadrqnd@gmail.com

**MANAGER**

NAWAB AHMAD

# జీహాద్ వాస్తవికత పవిత్ర ఖుర్ఆన్ సూక్తుల ఆధారముగా:

వ్యాసకర్త: నసీర్ అహ్మద్ ఆరీఫ్, మురబ్బి సిల్‌సిలా, నజారత్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజీయ, ఖాదియాన్.

ఇస్లాం ఒక సంపూర్ణ ధర్మము. పవిత్ర ఖుర్ఆన్ ఒక సంపూర్ణ జీవనాధార గ్రంథము. మానవుడు జీవనమును కొనసాగించుటకు సంపూర్ణముగా మార్గదర్శనమును చూపుతుంది. జీవితానికి కావలసిన విధి విధాలను నేర్పుతుంది. మానవుని జీవిత లక్ష్యము వైపు దిశానిర్దేశం చేస్తుంది. ఆధ్యాత్మిక, ప్రాపంచిక పరమైన కర్మల మంచిచెడులను బోధిస్తుంది. ఆయా కర్మలలో ఒక భాగమైన జీహాద్‌ను గూర్చి పవిత్ర ఖుర్ఆన్ బోధనల ఆధారముగా నేను మీ ముందు సంక్షిప్తముగా నా ఈ వ్యాసంను ప్రవేశపెట్టుటకు ప్రయత్నించెదను.

ఇక్కడ గుర్తుంచుకోవలసిన ముఖ్య విషయమేమనగా జీహాద్ అనే పదం జహద అనే పదం నుండి పుట్టుకొచ్చినది. ఇది అరబి మూల పదాలలో ఒకటి. దీని అర్థం కష్టమును భరించుట, పట్టుదలను కల్గియుండుట. కావున ఈ కోణంలో చూసినచో జీహాద్ అనే పదానికి "ఏదేని పనిలో పూర్తిగా ప్రయత్నించడం, ఎలాంటి లోపం లేకుండా చూసుకోవడం." అర్థం వచ్చును. (తాజుల్ ఉరూస్).

సాధారణ భాషలో జీహాద్ అనగా ధర్మ యుద్ధం చేయడం, ధర్మ వ్యతిరేకులను హతమార్చడం అని అర్థాన్ని తీసుకుంటారు. కాని వాస్తవానికి ఈ అర్థం సరైనది కాదు. నిఘంటువు దృష్ట్యా జీహాద్‌కు సరైన అర్థం వంచన లేకుండా శ్రమించడం, సమర్థవంతముగా సాధించడం.

మనము పవిత్ర ఖుర్ఆన్ మరియు అహాదీస్‌లను అధ్యాయణం చేసినప్పుడు నాలుగు రకాల జీహాద్ ఉన్నట్లు మనకు తెలుస్తుంది. వాటిని క్రింద ప్రస్తావించడం జరుగుతుంది. పవిత్ర ఖుర్ఆన్ సూక్తుల ఆధారముగా ఈ భవదీయుడు సంక్షిప్తముగా వాటిని మీకు పరిచయం చేయును.

1) మనస్సుతో పోరాడటం: అనగా మనస్సుకు చెడు కల్గించు వాటన్నింటికి వ్యతిరేకముగా పోరాడడం. మరియు అన్ని దుష్కార్యముల నుండి తమ మనస్సును రక్షించుకోవడం.

2) పవిత్ర ఖుర్ఆన్ కోసం పోరాడటం : అనగా పవిత్ర ఖుర్ఆన్ సూచించిన మార్గల ద్వారా ఇస్లాం మతప్రచారం చేయడం. మరియు పవిత్ర ఖుర్ఆన్ యొక్క స్వచ్ఛమైన, అందమైన, శాంతియుత బోధనలను ప్రపంచములో వ్యాపింపజేయడం.

3) సంపదతో కూడిన పోరాటం: అనగా దైవ మార్గంలో సంపదను ఖర్చు చేయడం, ధార్మిక అవసరాలను పూర్తిచేయడం కోసం ఉత్సాహంతో తన ధనంను అంకితం చేయడం.

4) ఖడ్గపు పోరాటం : అనగా ప్రత్యర్థుల దాడులను ఎదుర్కొనుటకు యుద్ధాలు చేయడం.

### మనస్సుతో పోరాడటం:

అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు తెలిపెను.

" వల్లజీన జహదూ ఫీనా ల నహదియన్నహుం సుబులనా " (అన్‌కబూత్: 70). అనగా మమ్ము కలుసుకొనుటకు ప్రయత్నించు వారికి మేము వారికి మా మార్గము వైపు నడుచుటకు తగిన మార్గదర్శనము తప్పక చేయుదుము.

దీని అర్థమేమనగా, అల్లాహ్‌పై తమ అభిమానంను ఉన్నత శిఖర స్థాయికి చేర్చువారు, దేవుని ప్రీతిని పొందుటకు అన్ని విధాలుగా ప్రయత్నించు వారికి అల్లాహ్ తాలా సాఫల్యమును, తన సామీప్యంను అందించును. వారి ప్రయత్నాలను ఎన్నడు వృదా కానివ్వడు. పైగా వారి ఈ ప్రయత్నం వలన ప్రాపంచిక కార్యకలాపాలలో కూడ సఫలీకృతు లవుతారు. దేవుని ప్రీతిని పొందు మార్గాలు కూడ వారిపై తెరుచు కుంటాయి. సత్కార్యములలో అభివృద్ధి చెందుతూ ఉన్నత మరియు అత్యుత్తమ స్థానాలను కూడ పొందుతారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక యుద్ధం నుండి తిరిగి వస్తూ "మనం చిన్న జీహాద్ నుండి పెద్ద జీహాద్ వైపుకు వెళ్ళుచున్నాము. పెద్ద జీహాద్ అనగా దాసుడు తన మనోవాంచనలకు వ్యతిరేకముగా పోరాడడం అని " తెల్పిరి. (కన్జులే ఆమాల్, కితాబ్ జీహాద్ ఫిల్ జీహాదిల్ అక్బర్ మినల్ ఆమాల్).

ఈ హదీస్ ద్వారా తెలియునదేమనగా మనస్సుతో పోరాటం చేయు జీహాద్‌నే పెద్ద జీహాద్‌గా పేర్కొనడం జరిగింది. కావున ఎవరైతే అల్లాహ్ తాలా ప్రేమను సామీప్యతను పొందుటకు ప్రయత్నం చేస్తుంటారో వారిపై సత్కార్యముల మార్గములు తెరుచుకుంటాయి. కాని అందుకు గల నిబంధన ఏమిటనగా, వారు దేవుడు సూచించిన ప్రామాణికాలపై పూర్తిగా అనుసరించుటకు ప్రయత్నించవలెను. ఎలాంటి ఆపదలకు భయపడకూడదు. ఆపదల సమయంలో నిరాశ చెందకూడదు. పైగా ధైర్యంతో ముందుకు సాగుతూ పోవాలి. నేడు అహ్మదియ్య జమాఅత్ కూడ ఈ జీహాద్‌లో శాయశక్తుల ముందుకు వెళ్ళుటకు ప్రయత్నిస్తుంది. అన్ని అంశాలలో అనగా సత్కార్యములకు చెందినవైనను, ఆపదలకు చెందినవైనను ఎల్లప్పుడు స్థిరత్వముతో ముందుకు సాగుతూనే పోతుంది. ఫలితముగా దేవుని ప్రేమాభిమానాల, సామిప్యతల దృశ్యాలను తిలకించుచున్నది. ఒకవేళ శత్రువులు జమాఅత్ యొక్క ఒక మార్గమును మూసివేసినచో అల్లాహ్ తాలా జమాఅత్ కొరకు వందల మార్గాలను తెరుచున్నాడు. అహ్మదీయులు తమ సత్కార్యముల వలన దైవానుగ్రహపు మార్గములో ప్రతీరోజు ముందుకు సాగుతూనే ఉన్నారు. అన్ని రంగాలలో ఇతర ముసల్మానుల కంటే ముందు స్థానంలో ఉన్నారు. ఈ వాస్తవాన్ని అహ్మదీయేతరులు కూడ స్వీకరి స్తున్నారు.

1) షేక్ ముహమ్మద్ అక్రం ఎం.ఏ గారు ఈ విధముగా వ్రాసిరి:

"వీరి (ముసల్మానులకు) కి భిన్నముగా అహ్మదీయ జమాఅత్ సభ్యులకు అసాధారణమైన ధైర్యం, ఉత్సాహం, ఆత్మ విశ్వాసం, క్రమతత్వం అధికముగా ఉన్నాయి. ప్రపంచం మొత్తానికి ఉన్నటు వంటి ఆధ్యాత్మిక జబ్బుకు ఔషదం వారి వద్దనే ఉన్నదని భావిస్తారు. "

(మౌజే కౌసర్, పుట 192)

2) ఎక్బాల్ రహీం ముఫ్తిగారు ఈ విధముగా వ్రాసారు: " అహ్మదియ్య జమాఅత్‌లో అర్హులు, సమర్థులు, శ్రమించు లక్షణాలు గలవారు ఉన్నందున వాస్తవానికి ఇవే గొప్ప లక్షణాలు. వారు గత ఒక శతాబ్దం నుండి అన్ని రంగాలలో అన్ని విధాలైన విభేదాలు, తగాదాల నుండి తమను తాము కాపాడుకుంటూ తమ జమాఅత్ మరియు జమాఅత్ సభ్యుల సంస్కరణ, సఫలీకృతం కొరకు ఒక ప్రణాళిక బద్ధముగా పనిచుయుచున్నారు. "

(మష్రిక్ దిన ప్రతిక, ఫిబ్రవరి 24, 1991).

**ఖుర్ఆన్‌తో జీహాద్:**

అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెల్పినాడు. ఫలా తుతి ఉల్ కాఫిరీన వ జాహిదు హుం బిహి జిహాదన్ కబీర (ఫుర్ఖాన్: 53) అనగా నీవు అవిశ్వాసుల మాటలను నమ్మకుము. మరియు దీని (పవిత్ర ఖుర్ఆన్) ద్వారా వారితో పెద్ద జీహాద్‌ను చేయుము.

ఈ సూక్తి ద్వారా తెలియునదేమనగా, అల్లాహ్ తాలా విశ్వాసులతో మీరు అవిశ్వాసుల సలహాలను స్వీకరించకుండా ఖుర్ఆన్ కరీం ద్వారా జీహాద్‌ను చేయుమని సూచించెను. ఈ జీహాద్ ఇస్లాం ప్రచారానికి చెందిన జీహాద్. రెండవ సంఖ్య పరంగా పెద్ద జీహాద్. ఈ జీహాద్ ప్రతి ముసల్మానుపై విధిగావించ బడింది. కాని నేటి తరం ముసల్మానులు ఈ జీహాద్ నుండి చాలా దూరంగా ఉన్నారు. అహ్మదియ్య జమాఅత్‌పై అల్లాహ్ తాలా ఉపకారాలు ఎన్నో ఉన్నాయి. ఈ బాధ్యతను అనగా ఖుర్ఆన్‌తో జీహాద్ చేయు బాధ్యతను అల్లాహ్ తాలా అహ్మదియ్య జమాఅత్‌కు అప్పగించాడు. అహ్మదియ్య జమాఅత్ ఈ కర్తవ్యమును నిర్వహించుటలో అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఒక ప్రత్యేకతను కల్గి యున్నది. ఈ క్రమమంలోనే భూమండలంపై ఉన్నటువంటి అన్ని ప్రాంతాలకు విస్తరించి పవిత్ర ఖుర్ఆన్ బోధనలను పరిచయం చేస్తుంది. పవిత్ర ఖుర్ఆన్ శుభములను, అనుగ్రహాలను తెలియపర్చుతుంది. ఖుర్ఆన్ యొక్క స్వచ్ఛమైన, అందమైన, శాంతియుత బోధనలను గూర్చి తెలియపర్చుతూ ప్రజలను ఇస్లాంతో అనుసంధానం చేస్తుంది. ఈ వాస్తవాన్ని ఇతరులు కూడ అంగీకరించక తప్పడం లేదు.

1) మౌలాన జఫర్ అలీ ఖాన్ జమీందార్ దిన పత్రిక సంపాదకులు లాహోర్ గారు ఈ విధముగా వ్రాసారు:

"ఇంట్లో కూర్చోని అహ్మదీయులను దూషించడం చాలా తేలికైన పని. కాని ఈ ఒక్క జమాఅత్‌యే తమ ముభల్లిఘ్‌లను ఇంగ్లాండ్ మరియు సుదూర ప్రాంతాలలో ఉన్నటు వంటి ఐరోపా దేశాలకు ఖుర్ఆన్ బోధనలు నేర్పించుటకు పంపిస్తుందనే వాస్తవాన్ని ఎవరు తిరస్కరించరు. " (జమీందార్ డిసంబర్ 1926, లాహోర్)

2) అబ్దుల్ హఖ్ గారు, "ఇస్లాం ధార్మిక పండితులకు విన్నపం " అనే వ్యాసంలో ఇలా వ్రాసారు:

"ఖాదియానీయుల టెలివిజన్ పాకిస్తాన్‌లోని ప్రతి ఇంట్లోకి ప్రవేశించింది. ఖుర్ఆన్ మజీద్‌కి అనువాదం, విశ్లేషణలు, హదీస్ తరగతులు, పద్యాలు, స్తోత్రములు, అన్ని వర్గాలకు చెందిన ఖాదియానీయులు ప్రత్యేకించి అరబ్ వాసులకు వీటిని అందిస్తూ ఖాదియానీయులు మన యువతరాన్ని తమ ఆధీనంలోకి తీసు కొంటుంది." (అల్ ఏహ్‌తసామ్, వార పత్రిక, జనవరి 24, 1997).

3) మౌలాన మంజూర్ అహ్మద్ చిన్యూటి ఒక ఇంటర్వ్యూలో ఇలా తెలిపెను : " ఖాదియానీయులు రష్యన్ భాషలో ఖుర్ఆన్ అనువాదం చేసి రష్యా మొత్తం ఆ ప్రతులను పంచిపెట్టినారు.... సుమారు 100 భాషలలో ఖాదియానీయులు ఖుర్ఆన్ అనువాదంను ప్రచురించారు. ప్రపంచ మంతట ఈ ఖుర్ఆన్ ప్రతులను పంచిపెట్టడం జరుగుతుంది." (వజూదే కరాచి, వార పత్రిక, 2000. పుట 31)

4) ఖాజి ముహమ్మద్ అస్లం సైఫ్ ఫిరోపూరి " ధార్మిక సంస్థలకు చింతన క్షణాలు" అనే పేరున ఒక వ్యాసం వ్రాసారు. అందులో వారిట్లు వ్రాసారు: " ఖాదియానీయుల బడ్జెట్ కోట్లల్లో ఉంటుంది. ప్రచారం పేరుతో వారు ప్రపంచం మొత్తం తమ ప్రణాళికను అమలు పరుస్తున్నారు. వారి ముబల్లిఘ్‌లు సుదూర ప్రాంత దేశాలలో మట్టిని జల్లెడ పడుచున్నారు. భార్య పిల్లలు, కుటుంబం నుంచి దూరముగా ఉంటూ శక్తి తప్ప మరణం లేదు అనే విధాముగా ఆఫ్రికాలోని మంటలు మండే ఎడారులలో, యూరప్‌లోని చల్లని మంచు ఫలకాల మధ్య మరియు ఆస్ట్రేలియా, కెనడా, అమెరికాలో ఖాదియానీయులు ఖాదియాని మత ప్రచారం కొరకు కాళ్ళు అరిగిపోవునట్లు తిరుగు చున్నారు. (అహెలే హదీస్ వార పత్రిక లాహోర్, సెప్టెంబర్ 11, 1992, పుట 11-12)

ఇది ఒక గొప్ప వైభవోపేతమైన జీహాద్. దీనిని నేడు అహ్మదియ్య జమాఅత్ నిర్వహిస్తున్నది. దీని ప్రస్తావనను అహ్మదీయేతరులు ఎంతో ఆవేద భరితముగా ప్రస్తావిస్తుంటారు. కాని వారికి నేడు ఈ జీహాద్‌ను కొనసాగించు అదృష్టం కలుగడం లేదు. అందుకే అనవసరంగా అహ్మదీయులు జీహాద్‌కు అనుకూలంగా లేరని అహ్మదీయులపై ఆరోపణలు చేస్తుంటారు. ఖుర్ఆన్ మజీద్ ద్వారా జీహాద్ చేయు అహ్మదీ యులందరికి అల్లాహ్ తాలా అన్ని రంగాలలో విజయాన్ని చేకూర్చుతూ, సహాయ సహకారములను అందిస్తున్నాడు. తీవ్ర వ్యతిరేకతల మధ్య కూడ వారు ప్రపంచంలోని సుదూర దేశాలలో ఈ జీహాద్‌ను కొనసాగిస్తున్నారు. ఫలితముగా మన ప్రియతమ నాయకుడు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించునట్టి జాతులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దరూద్ మరియు సలాంలు పంపుచున్నారు.

**సంపధతో జీహాద్:**

ధార్మిక ప్రచారం కొరకు దైవ మార్గములో ఖర్చు చేయుటను కూడ జీహాద్‌గానే పేర్కొనడం జరిగింది. ఈ విషయాన్ని అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెల్పినాడు.

వజాహిదూ బిఅమ్‌వాలికుం వ అన్‌ఫుసికుం ఫి సబీలిల్లాహి (తౌబహ్: 41) అనువాదం: దైవ మార్గంలో తమ ధనమును, ప్రాణాలను అంకితం చేస్తూ జీహాద్ చేయండి.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నేడు అహ్మదియ్య జమాఅత్ ఈ జీహాద్‌లో కూడ ఒక ప్రత్యేక స్థానంను చేరుకుంది. అహ్మదియ్య జమాఅత్‌పై ఉదయించే ప్రతిరోజు ఈ జీహాద్ ఫలితముగా లభించు శుభముల వలన జమాఅత్ ఒక క్రొత్త ప్రగతిని సాధిస్తుంది. నిస్సందేహముగా జమాఅత్ సభ్యులపై కష్టాలు, ఆపదల తూఫాన్‌లు వచ్చినను, వారు మాత్రం తమ ధన, ప్రాణ త్యాగాలతో ఒక దర్శమును స్థాపించుచున్నారు. జమాఅత్ సభ్యులు చేయుచున్న ఈ ఆర్థిక త్యాగాలను చూసి అహ్మదీయేతరులు ఆశ్చర్యపోతున్నారు. ఈ క్రమంలో కొంత మంది అభిప్రాయాలను ఇక్కడ ప్రస్తావించెదను.

1) హాఫిజ్ అబ్దుల్ వహీద్ గారు తమ సంపాదకీయంలో ఈ విధముగా వ్రాస్తున్నారు. " ఒక అంచానా ప్రకారం ప్రపంచములో ఉన్నటు వంటి ప్రతి అహ్మదీయుడు తన మాసపు సంపాదనలో నుండి 10వంతు ఎంతో సంతోషంగా తమ మత ప్రచారం కొరకు ఖర్చు చేస్తున్నారు. ఇవియే గాకుండా కొన్ని అత్యవసర పనులకు కూడ ఖర్చు చేస్తుంటారు. ఆ ధనము వలనే నేడు ఒక శాశ్వత టీ.వి మరియు రేడియో స్టేషన్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. వాటి ద్వారా 24 గంటల పాటు ఖాదియానీ మత ప్రచారం జరుగుతూనే ఉంటుంది."

(అల్ ఎఅతసామ్ సంపాదకీయం, ఫిబ్రవరి 11, 2000)

2) అబ్దుర్రహీం అష్రఫ్ గారు ఇట్లు వ్రాసిరి: " వారి (అనగా అహ్మదియ్య జమాఅత్ సభ్యుల) ఇతర దేశాలలో ఉన్నటు వంటి జమాఅత్‌లు, సభ్యులు కోట్ల రూపాయల విలువచేసే ఆస్తులను సదర్ అంజుమన్ అహ్మదియ్య రబ్వా మరియు సదర్ అంజుమన్ అహ్మదియ్య ఖాదియాన్ పేరున అంకితం చేశారు." (అల్ మునీర్, వార పత్రిక, మార్చ్ 2, 1956).

3) మౌల్వీ మంజూర్ అహ్మద్ చిన్యూటి తన ఒక ఇంటర్వ్యూలో ఈ విధముగా తెలిపెను. " ప్రతి ఖాదియానీయుడు తన సంపాదనలో నుండి 10 వ వంతు భాగాన్ని తమ మతాన్ని వ్యాపింపజేసుకోవడం కోసం, అభివృద్ధి చేసుకోవడం కోసం ఖాదియానీ జమాఅత్‌కు చెల్లిస్తాడు. వేల మంది తమ ఆస్తులలో 10వ భాగాన్ని కూడ అంకితం చేశారు.... ఒక గంటకు 5 లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ ఖాదియాన్ జమాఅత్ ఒక టీ.వి చానల్‌ను నడుపుతుంది. అలా 24 గంటలు ఆ చానల్ నడుస్తూనే ఉంటుంది. మన వద్ద మాత్రం ఈ సౌకర్యాలు ఏమి లేవు."

(వజూదే కరాచి వార పత్రిక నవంబర్28, 2000)

నేడు అల్లాహ్ తాలా అహ్మదియ్య జమాఅత్‌కు ఎంతో వినమ్రత గల సభ్యులను అనుగ్రహించాడు. అందుకే వారు తమ త్యాగాల ద్వారా ఈ ఉదాహరణలను నెలకొల్పుతున్నారు. ప్రతి రోజు ఒక క్రొత్త ఉత్సాహంతో ఆర్థిక త్యాగం చేయువారి పేర్లను చరిత్ర పొందుపర్చుతుంది. ఈ వినమ్రికులు కేవలం అల్లాహ్ తాలా ఆదేశాను సారంగా నడుచు కుంటూ అల్లాహ్ తాలా అనుగ్రహముగా భావిస్తూ ఈ ఆర్థిక జీహాద్‌ను కొనసాగిస్తున్నారు. ఏ వ్యక్తి కూడ జమాఅత్‌పైన ఉపకారం చేస్తున్నాను అనే భావనతో ఈ త్యాగాన్ని చేయడం లేదు. కేవలం అల్లాహ్ తాలా సందేశం ప్రపంచ మంతయు చేరాలనునదే వారి ఉద్దేశం. నిస్సందేహముగా అహ్మదియ్య వ్యతిరేకులు అహ్మదియ్య జమాఅత్‌ను నామరూపాలు లేకుండా చేయుటకు అన్ని రకాల ప్రయత్నాలు చేశారు. వారి ఆస్తులను నాశనం చేశారు. వారి సంపదను దోచుకున్నారు. అయినా కూడ జమాఅత్ అన్ని ఇబ్బందులను, ఆపదలను ఎదుర్కొంటూ స్థిరత్వముగానే ఉంది. అంతేగాకా తమ ఆర్థిక త్యాగ ప్రామాణికాలను తగ్గనివ్వలేదు. ఈ ఆర్థిక త్యాగాల వలనే ఇస్లాం బోధనలు నేడు ప్రపంచ నలు మూలలకు చేరుతున్నాయి. నేడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ప్రపంచంలో ఉన్నటువంటి 212 దేశాలలో అహ్మదియ్య జమాఅత్ లా ఇలాహా ఇల్లల్లహ్ ముహమ్మద్ రసూలుల్లాహ్ పతాకాన్ని పాతింది. ఈ పరంపర ఇంకా కొనసాగుతూనే ఉంది.

**ఖడ్గపు జీహాద్:**

జీహాద్ యొక్క ఈ నాలుగవ రకం పోరాటంను ఖడ్గపు జీహాద్‌గా పిలుస్తారు. అనగా ఆత్మరక్షణ కొరకు చేయు యుద్ధం. శత్రువు ధర్మమును నాశనం చేయుటకు ధర్మముపై దాడి చేసినప్పుడు ఆ సమయంలో శత్రువుతో పోరాడడంను ఖడ్గపు జీహాద్ అంటారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ జీహాద్‌ను జీహాదే అస్ఘర్ అని పేర్కొన్నారు.

అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెల్పినాడు.

اُذِنَ لِلَّذِیْنَ یُقٰتَلُوْنَ بِاَنَّهُمْ ظُلِمُوْا ؕ وَاِنَّ اللّٰهَ عَلٰی نَصْرِهِمْ لَقَدِیْرُ ۙ۝ الَّذِیْنَ اُخْرِجُوْا مِنْ دِیَارِهِمْ بِغَیْرِ حَقٍّ اِلَّاۤ اَنْ یَّقُوْلُوْا رَبُّنَا اللّٰهُ ؕ وَلَوْلَا دَفْعُ اللّٰهِ النَّاسَ بَعْضَهُمْ بِبَعْضٍ لَّهُدِّمَتْ صَوَامِعُ وَبِیَعٌ وَّصَلَوٰتٌ وَّمَسٰجِدُ یُذْكَرُ فِیْهَا اسْمُ اللّٰهِ كَثِیْرًا ؕ وَلَیَنْصُرَنَّ اللّٰهُ مَنْ یَّنْصُرُهٗ ؕ اِنَّ اللّٰهَ لَقَوِیٌّ عَزِیْزٌ ۝ (الحج:40،41)

అనగా: "యుద్ధమునకు గురి చేయబడుచున్న వారికి (యుద్ధమునకు) అనుమతించబడుచున్నది. ఎందుకనగా వారికి అన్యాయము చేయబడెను. నిశ్చయముగా అల్లాహ్ వారి సహాయ మునకు పూర్తి అధికారము గలవాడు.ం వారు కేవలం అల్లాహ్ మా ప్రభువని అన్నందులకు వారిని వారి గృహాల నుండి అన్యాయముగా వెళ్ళగొట్టిరి. వారిలో కొందరిని ఇతర కొందరితో అల్లాహ్ వైపు నుండి డీకొట్టునట్లు చేయకుండినచో సన్యాస గృహములు, చర్చీలు, యూదుల ఆరాధన మందిరములు, మస్జిద్‌లు తరుచుగా అల్లాహ్ నామమును స్తుతించునవి నాశనము చేయబడి యుండేవి. నిశ్చయముగా అల్లాహ్ అతనికి సహాయము చేయువానికి తప్పక సహాయము చేయును. నిశ్చయముగా అల్లాహ్ గొప్ప బలవంతుడు, సర్వశక్తిమంతుడు.

(అల్ హజ్: 40-41)

నిశ్చయముగా ఇస్లాం శాంతియుత ధర్మమే. దూకుడు తత్వానికి, దాడులకు ఏ మాత్రం అనుమతించదు. కేవలం ఆత్మరక్షణ కొరకు మాత్రమే ఎదురు దాడులకు అనుమతించును. అందులో కూడ శత్రువులు ముసల్మానులపై ముందుగా దాడిచేయడం నిబంధన. ఇది కేవలం వాగ్దానమే కాదు. ముసల్మానులు ఈ విధముగానే ఆచరించి చూపించారు. ఎన్నడు ముందుగా యుద్ధాలు గాని, దాడులు గాని చేయలేదు. ఎన్నడు కూడ ముసల్మానులు తమ వైపు నుండి యుద్ధమును ప్రకటించలేదు. పైన పేర్కొనబడిన పవిత్ర ఖుర్ఆన్ సూక్తిలో అల్లాహ్ తాలా ముసల్మానులకు కేవలం తమ ఆత్మ రక్షణకోసం మాత్రమే యుద్ధాలు చేయుటకు అనుమతినిచ్చెను. అందుకే ముసల్మానులు కేవలం తమ ఆత్మరక్షణ కొరకే యుద్ధాలు చేశారు. కొంత మంది ధార్మిక పండితులు ఈ ఆత్మరక్షణ యుద్ధాలకు కూడ కొన్ని నిబంధనలు విధించడం జరిగింది. ఈ నిబంధనలు పూర్తిగాని యెడల జీహాద్‌కు అనుమతి లభించదు.

(1) మౌలాన జఫర్ అలీ ఖాన్ ఇలా పేర్కొన్నారు: (1) అమీర్ ఉండాలి. (2) ఇస్లామీయ విధానంపై నడుచు ప్రభుత్వం ఉండాలి. (3) శత్రువులే ముందుగా దాడులకు దిగాలి. (జమీందార్, జూన్ 14, 1934)

(2) మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ ఇలా పేర్కొన్నారు: (1) ముసల్మానులకు వర్తమాన ఇమాం లేదా ఖలీఫా ఉండాలి. (2) ముసల్మానుల సామ్రాజ్యం ఎంత బలంగా ఉండాలనగా వారికి ఇస్లాం వైభవం క్షీణిస్తుందనే భయం గాని ఆందోళన గాని ఉండకూడదు.

(అల్ ఇఖ్తిసాద్ ఫి మసాఇలిల్ జీహాద్ పుట 51-52)

(3) మౌల్వీ నజీర్ హుస్సేన్ దిల్లి ఇలా పేర్కొనిరి: జీహాద్‌కు ఎన్నో షరతులు గలవు. అవన్నియు పూర్తిగానంత వరకు జీహాద్‌కు అనుమతి లభించదు. (ఫతావా నజీరియా సంపుటి 3, కితాబ్ అల్ అమారత్ వల్ జీహాద్ పుట 282)

ఉలమాల ఈ రచనల ద్వారా తెలియునదేమనగా, వారి దృష్టిలో ఖడ్గపు జీహాద్ చేయుటకు 5 షరతులు పూర్తి గావడం తప్పనిసరి. వాటిలో ఏ ఒక్క షరతు పూర్తి గాకున్నను ఆ యుద్ధం జీహాద్ అనబడదు. ఆ షరతులు ఈ విధముగా గలవు:

(1) వర్తమాన ఇమాం ఉండాలి. (2) ఇస్లామీయ విధానంపై నడుచు ప్రభుత్వం కావాలి. (3) ఎదురు దాడి చేయుటకు కావలసిన ఆయుధాలు కావాలి. (4) తమ కంటూ ఒక దేశం గాని ఒక ప్రాంతము గాని ఉండాలి. (5) శత్రువులే ముందుగా దాడికి దిగాలి.

నేడు జీహాద్ అనే పేరును నినాదిస్తున్న ముసల్మానులు మరియు వారి ఉలమాలు కేవలం అమాయక ప్రజలను హతమార్చుతున్నారు. లేదా హతులవుటకు కారకులవుచున్నారు. వారు చేస్తున్న జీహాద్‌లకు పవిత్ర ఖుర్ఆన్ తెల్పిన ఈ ఇస్లామీయ జీహాద్‌లకు ఏ మాత్రం కూడ దూరపు పోలికలు లేవు. ఒకవేళ వారు చేయునది ఖుర్ఆన్ బోధనల

ప్రకారము జీహాదే అయినచో అల్లాహ్ తాలా తప్పకుండా వారికి సహాయ సహకారములను అందించేవాడు. వారికి విజయాన్ని చేకూర్చేవాడు. కాని వారికి అన్ని చోట్ల పరాజయం లభిస్తుంది. చివరికి వారు నిరాశ నిస్పృహలకు గురికావడం చరిత్ర సాక్ష్యం.

ఇకపై ఇక్కడ అర్థం చేసుకోవలసిన మరొక విషయమేమనగా, ఇంతటి శాంతియుత ఇస్లామీయ బోధనలు ఉన్నప్పటికి ముసల్మానులలో ఈ తప్పుడు భావాలు గల జీహాద్ ఎక్కడి నుండి పుట్టుకొచ్చింది?. అందుకు సమాధానమేమనగా ఇది కూడ ఇస్లామీయ శత్రువుల కుట్రలోనే ఒక భాగం. ఇస్లాం అభివృద్ధి చెందడంను శత్రువులు చూసి తట్టుకోలేక పోయారు. ఆధారాలతో ఇస్లాం ధర్మాన్ని ఎదుర్కొవడానికి వారి వద్ద సామర్థ్యం లేదు. మరోవైపు వారు ఇస్లాంను నాశనం చేయాలని, తలవంపులు చేకూర్చాలని ప్రయత్నించారు. అందుకే వారు ఇస్లాంలో చేరి తరువాత కాలంలో తప్పుడు సిద్ధాంతాలను తెరపైకి తీసుకవచ్చారు. అలా ఇస్లాంలో అనేక తప్పుడు సిద్ధాంతాలను చేర్చినారు. ముసల్మానులు వారికి మరియు వారు చేర్చినటువంటి తప్పుడు సిద్ధాంతాలకు బలైపోయారు. ఆ తప్పుడు సిద్ధాంతాలను దూరం చేయుటకే నేటి కాలంలో అల్లాహ్ తాలా హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాన్ గారిని మసీహ్ మౌవూద్ మరియు మహ్దీ మౌవూద్‌గా ఖాదియాన్‌లో అవతరింపజేశాడు. ఈ క్రమంలోనే వారు జీహాద్ యొక్క వాస్తవికతను ప్రజలకు తెల్పుచూ వారిలో ఉన్నటువంటి తప్పుడు సిద్ధాంతాలను దూరం చేసిరి. అంతేగాకుండా జీహాద్‌ను రద్దు చేస్తున్నట్లు కూడ ప్రకటించారు. ఈ రద్దును వారు తమ వైపు నుండి ఏ మాత్రం ప్రకటించలేదు. కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణుల ప్రకారం మసీహ్ మౌవూద్ మరియు ఇమాం మహ్దీ కాలంలో మతపరమైన యుద్ధాలు రద్దు చేయబడును. అందుకే యజ ఉల్ హర్బ్ అని అనగా యుద్ధాలను రద్దుచేయును తెలిపెను. (బుఖారి కితాబుల్ అన్బియా, బాబ్‌నుజూలే ఈసా ఇబ్నే మరియం).

కావున అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ గా ప్రకటణ చేసిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం ఖడ్గపు యుద్ధానికి కావలసిన షరతులు లేనందున మతపరమైన యుద్ధాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. వారిట్లు తెల్పిరి:

ఓ మిత్రులారా! ఇకపై జీహాద్ ఆలోచనలను వదిలివేయుము.
ధర్మము కొరకు పోరాడడం, జీహాద్ చేయడం రద్దు చేయబడింది.
మీరు ఎందుకు యజహుల్ హర్బ్ సందేశంను మర్చిపోతున్నారు.
ఈ ఆదేశం లేదా? ఒక్కసారి బుఖారిని తెరచిచూడుము.

(తోహ్‌ఫా గోల్డ్రివియా, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 77-78)

మరల వారిట్లు తెల్పిరి: నేటి కాలంలో ఈ దేశంలో జీహాద్‌కు కావాలసిన షరతులు తొలిగించబడ్డాయనే విషయంలో ఎలాంటి సంశయం లేదు..... శాంతి భద్రలతో ఉన్న కాలంలో జీహాద్ అమలు కాదు. (రూహాని ఖజాయిన్ సంపుటి 17, తోహఫ గోల్డ్రివియా పుట 82, అరబి నుండి అనువాదం)

మరల వారు (అ) ఇట్లనిరి: " విశ్వాసులతో యుద్ధం చేయు వారితో, యుద్ధం నుండి వైదొలగని వారితో యుద్ధం చేయడం సమ్మతమే" (రుహాని ఖజాయిన్ సంపుటి 8, నూరుల్ హఖ్ భాగం 1, పుట 62).

నిస్సందేశముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖడ్గపు జీహాద్‌ను రద్దు చేయడం జరిగింది. కాని వెంటనే జీహాద్‌కు కావలసిన షరతులు వర్తించినప్పుడు జీహాద్ చేయుటకు అనుమతి గలదు అని కూడ తెల్పిరి. వారు ఈ విషయాన్ని ఎంతో స్పష్టముగా తెల్పినారు: " శత్రువులు మనకు వ్యతిరేకముగా ఏ విధముగానైతే యుద్ధానికి సిద్ధమవుతున్నారో మన (ముసల్మానులకు)కు కూడ అదే విధముగా యుద్ధానికి సిద్ధమవుటకు అనుమతించబడింది."
(హఖీఖతుల్ మహ్దీ, రూహాని ఖజాయిన్ సంపుటి 14, పుఃట 454).

కావున ప్రియ పాఠకులారా! ఖుర్‌ఆన్ పారాయణం ద్వారా మనకు తెలియు విషయమేమనగా, మానవుడు తన మనస్సుతో చేసుకొను పోరాటంను అనగా పాపముల నుండి, చెడుల నుండి, దుర్మార్గముల నుండి తమను తాము కాపాడుకొంటూ సత్కార్యములను ఆచరిస్తూ, ఫలితముగా లభించిన ఆధ్యాత్మిక ప్రగతితో తనను తాను పవిత్రుడిని చేసుకొని ఆచరణాత్మక మానవుడిగా నిలిచిపోవుటయే జీహాద్-ఏ- అక్బర్. ఇది అన్నింటికన్న గొప్ప జీహాద్. దీని తరువాతయే రెండవ స్థాయికి చెందిన జీహాద్ చేయమని ఆదేశించడమైనది. అనగా పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క బోధనలను ఇతరుల వరకు చేర్చడం. ప్రేమతో, అప్యాయతతో, ఆధారాలతో ఈ ధార్మిక బోధనలను ఆధారం చేసుకొని ప్రజలను వివేక వంతులుగా తీర్చిదిద్దాలి. ఇక మూడవ రకమైన జీహాద్. ఇది కేవలం కొన్ని తప్పని పరిస్థితులలో మాత్రమే చేయబడు తుంది. దీనిని జీహాదే అస్ఘర్ అని అంటారు. ఈ జీహాద్ కేవలం మతపరమైన దౌర్జన్యాలు అనగా వ్యక్తులను దైవారాధన చేసుకోకుండా అడ్డుకోవడం వంటివి జరిగినప్పుడు మాత్రమే ఇందుకు అనుమతి గలదు. ఈ జీహాద్ చేసినప్పుడు తప్పకుండా అల్లాహ్ సహాయ సహకారములు లభిస్తాయి. నాలుగవ జీహాద్ దైవ మార్గంలో, ధార్మిక ప్రయోజనాల దృష్ట్యా ఖర్చుచేయబడు ధనంను జీహాద్ బిల్ మాల్ అని అంటారు. ఇందులో కూడ ఉత్సాహభరితంగా పాల్గొనాలి.

అల్లాహ్ తాలా దయ వలన నేడు అహ్మదియ్య జమాఅత్ ఏ విధమైన జీహాద్‌లో కూడ వెనుకబడి లేదు. ఎంతగా ముందు ఉన్నదనగా ఎవరు కూడ ఈ జమాఅత్ మట్టిని తాకలేనంతగా ముందుగలదు. అది మనస్సు సంస్కరణ జీహాదే గాని, ఖుర్‌ఆన్ బోధనల ప్రచార జీహాదే గాని, ఆర్థిక త్యాగాల జీహాదే గాని, శత్రువుల ఆరోపణలను దూరం చేయునట్టి జీహాదే గాని. అన్ని జీహాద్‌లలో శత్రువులు ఆంటకాలు ఏర్పర్చినను విజయపతాకమును ఎగరవేస్తూ శత్రువులను కూడ ఆశ్చర్యపర్చుతూ ఈ జమాఅత్ ముందుకు సాగుతూనే ఉంది.

అల్లాహ్ తాలా అహ్మదియ్య జమాఅత్‌ను ఇక ముందుకూడ అన్ని రకాల జీహాద్‌లలో గతంలో కన్న ఎక్కువగా విజయపతాకాన్ని ఎగరవేయు అవకాశంను అనుగ్రహించుగాకా! (ఆమీన్).

**దుఆ వాక్యము.**

**ఇహపరలోకములో క్షేమమును యాచించు దుఆ**

وَاكْتُبْ لَنَا فِي هٰذِهِ الدُّنْيَا حَسَنَةً وَّفِي الْآخِرَةِ إِنَّا هُدْنَا إِلَيْكَ

మా కొరకు ప్రపంచములో కూడ, పరలోకములో కూడ పుణ్యమును వ్రాయుము. నిశ్చయముగా మేము నీ వద్దకు (క్షమాపణ కోరుచు) వచ్చిన వారము. (అల్ ఆరాఫ్:157)

**దుఆ ఆశించువారు : సేట్ ముహ మ్మద్ బషీర్ అహ్మద్ గారు మరియు కుటుంబ సభ్యులు, హైద్రా బా ద్.**

**ఇమామ్ వాక్యము.**

**"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"**
**(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)**

**దుఆ ఆశించువారు : *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీహాదే కబీర్ (అనగా పవిత్ర ఖుర్ఆన్ బోధనల ధ్వారా దైవ ప్రాణులకు దైవం సందేశంను అందించడం) రూపంలో.

بسم الله الرحمن الرحیم

**అనువాదం :** అల్లాహ్‌వైపు ఆహ్వానించు, సత్కార్యములు చేయువానికంటే ఉత్తముడు ఎవడు కలడు ? మరియు నేను విధేయులలోని వాడనని అనును. మంచి, చెడు సమానము కాలేవు. నీవు చెడుకు ఉన్నత ప్రవర్తనతో సమాధానమునిమ్ము. తద్వారా ఆ వ్యక్తికి, మీ మధ్య గల శత్రుత్వం మాయమై స్నేహితునిగా మారును.

(బాధింపబడిననూ) ఈ విధమైన ప్రవర్తన సహన శీలురకు, దైవ కారుణ్యాన్ని పొందిన వారికే ఇది సాధ్యమగును.

(హామీమ్ సజ్దాహ్ 34-36)

అనగా ! నేడు ప్రతీ ఒక్కరిని ఆహ్వానించుటయే మన కార్యము. కావున సత్ స్వభావము కలవారే మోక్షమును పొందుదును.

అల్లాహ్ తాలా ప్రవక్తలను ప్రపంచములో దైవ ఏకత్వ స్థాపనకే అవతరింపజేయును. వారందరూ ప్రజలను ఒకే ఆరాధకునివైపు ఆహ్వానించి మీ దైవం ఒకే దైవమని, ఆయననే ఆరాధించి, ఆయన శక్తులను విశ్వసించమని బోధిస్తారు. మన యజమాని, మార్గదర్శి హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా (స.అ.స) ఏ స్ఫూర్తి, అంకితభావం, చిత్తశుద్ధితో అల్లాహ్ వైపు ఆహ్వాన మహోన్నత కార్యాన్ని నిర్వర్తించినారు. హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా (స.అ.స) సత్యప్రేమి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) ఈ మహోన్నత లక్ష్యాన్ని పూరించుటకే అవతరించిరి. వారు కూడా తమ యజమాని (స) వలె అల్లాహ్ వైపు ఆహ్వాన కార్యాన్ని అద్భుతంగా నెరవేర్చినారు. ఈ కార్యములలోనే తమ జీవితపు చరమాంకం వరకు నిమగ్నమైయున్నారు. తమ రచనల ఉపన్యాసాల, ఉపదేశాల ద్వారా సత్య దైవ విజ్ఞానపు నదిని ప్రవహింపచేసి దైవ ప్రాణులను బహుదైవారాధన, పాపము నుండి విముక్తుల్ని చేసి, సత్య విశ్వాస నిధిని ఇచ్చినారు. మరియు దైవాజ్ఞతో ఈ కార్యాన్ని పరిపూర్ణంగా నిర్వర్తించు మహోన్నతమైన జమాత్‌ను స్థాపించిరి. అల్లాహ్‌వైపు ఆహ్వానించుటయే దీని ముఖ్య విధి.

వారి అవతరణ సమయంలో ప్రపంచము "జహరల్ ఫసాది ఫిల్‌బర్రి వల్ బహర్" అను దృశ్యమును చూపుతున్నది. ఇస్లాం నావ నడి సముద్రములో చిక్కుకుని నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నది. ఈ పరిస్థితుల్లో ఇస్లాం దీన స్థితిని గూర్చి వారి ఆవేదనను ఈ క్రింది పద్యముతో అర్థము చేసుకోవచ్చును.

ఆ ఆవేదన, కలతలే వారిని ఇస్లాం విజయానికై రాత్రులలో అల్లాహ్ ఆస్థానములో మోకరిల్లుటకు ప్రేరేపించెను.

అనగా ! నేను ముహమ్మద్ (స.అ.స) ధర్మ దీన స్థితిని చూడలేను. ఓ నా పరిపాలకుడా నన్ను విజయుడ్ని, సఫలీకృతుడిని చేయుము. ఈ ఆవేదనావస్థలోనే వారు అల్లాహ్‌తో దుఆలు చేయుచూ ప్రచారపు మహోన్నత కార్యాన్ని ప్రారంభించి జీవిత చరమాంకం వరకు కొనసాగించిరి. ఈ ప్రపంచానికి ఆశావహ జీవితాన్ని తెలుపుతూ ఇట్లు సెలవిచ్చిరి : "ఖుదా తాలా ప్రపంచాన్ని ఈ యుగములో అంధకారములో చూచి, సోమరితనం, అవిశ్వాసం, బహుదైవారాధనలో మునిగి యుండుటను గమనించి, విశ్వాసము, సత్యము, దైవభీతి, ఉన్నత ప్రవర్తన అంతమగుటను గమనించి నన్ను పంపెను. ఆయన మరలా ప్రపంచములో విజ్ఞాన, ఆచరణ, నైతిక, విశ్వాస సత్యాన్ని స్థాపించుటకై నన్ను అవతరింపజేసెను".

మరలా ఇట్లు తెలిపిరి : "అల్లాహ్ తాలా భూమిపై వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న యూరప్ లేదా ఆసియా పవిత్ర స్వభావము గల ఆత్మలన్నిటిని ఏకత్వ వాదంవైపు పిలిచి తన దాసులను ఒకే ధర్మముపై ఏకం చేయదలిచాడు".

కావున వారు (అ) దైవాజ్ఞతో మార్గభ్రష్టులందరినీ ఏకత్వ ఆస్థానమువైపు ఆహ్వానించిరి. ఈ విషయాన్నే తమరు ఇట్లు తెలిపిరి : "నా సానుభూతికి ముఖ్యోద్దేశం ఏమనగా - నేను ఒక బంగారు గని పొందినాను. నాకు వజ్రముల నిధి జాడ తెలిసినది. అదృష్టవశాత్తు ఆ నిధిలో నాకు ఒక ప్రకాశపు, అమూల్యమైన వైఢూర్యము లభించింది. అది ఎంతటి అమూల్యమైనదనగా దానిని నా ఈ ప్రపంచ సహోదరులందరికీ పంచిననూ ప్రపంచములో నేడు ఎవరి వద్దనైతే అత్యధిక బంగారము కలదో వానికంటే కూడా వీరు ధనికులగుదురు. ఆ వైఢూర్యము ఏమిటి ? సత్యదైవం. ఇంత గొప్ప నిధిని పొందిన నేను నా సహోదరులను దీని నుండి దూరముంచుట భావ్యమేనా ? వీరి అంధకారము, విపత్కర పరిస్థితిపై నా ప్రాణం ఆవేదన చెందుతున్నది. ఆకాశ ధనముతో వీరి ఇల్లు నిండాలని నేను ఆకాంక్షిస్తున్నాను. మరియు సత్యము, విశ్వసనీయత ఆభరణాలతో వీరి ఒడులు పూరింపబడాలని తలుస్తున్నాను. ప్రతీ ప్రాణి తన తోటి ప్రాణుల పట్ల సానుభూతిని కలిగియుండును. కావున అల్లాహ్ వైపు ఆహ్వానించువారు ప్రాణుల పట్ల అత్యధికమైన సానుభూతిని కనబర్చుట సాధరణమే. అందుకే నేను మానవులను అత్యధికంగా ప్రేమిస్తున్నాను" (అర్బయీన్ నెం.1)

ఇంకనూ ఇట్లు తెలిపిరి :

"తనకంటూ ఒక దైవం కలడని తెలుసుకోని మానవుడు ఎంతటి దురదృష్టవంతుడు. ఆయనే సర్వాధికారి. మన ఖుదాయే మన స్వర్గము. మన అత్యున్నత అనుభూతులన్నీ ఆయనలోనే కలవు. ఎందుకనగా మేము ఆయనను దర్శించినాము. ప్రతీ సౌందర్యాన్ని ఆయనలోనే పొందినాము. ఈ ధనాన్ని సంపాదించుటకు జీవితాన్నే వెచ్చించవలసి వస్తున్నది. ఈ మాణిక్యము కొనదగినదే. అయితే తనను తానే కోల్పోవలసి వచ్చును. ఓ దీనులారా ! మీరీ చెలిమెను చేరండి. అది మీ దాహాన్ని తీరుస్తుంది. ఇది జీవనపు చెలిమా ? మిమ్ము రక్షిస్తుంది. నేనేం చేయను. ఈ శుభవార్తను ఎట్లు మీ హృదయాలలో నిలపను ?

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉప దేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)*

| ఇమామ్ వాఖ్యము. | **"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు"** **(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు : *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

ప్రజలు వినుటకు ఏ ఢంకా మోగించి ఇదిగో ఈయనే మీ దేవుడని తెలుపను ? వీరి చెవులు వినుటకు ఏ మందుతో వైద్యము చేయను ? " (రూహానీ ఖజాయిన్ సంపుటి 19, కిష్తీనూహ్ పుట 21, 22).

హుజూర్ (అ.స) ఇస్లాంలోకి వైభవంగా ఆహ్వానిస్తూ ఇట్లు తెలిపిరి :- "నా చేతిలో ఒక జ్యోతి కలదు. నా వద్దకు వచ్చు వ్యక్తి తప్పక ఆ జ్యోతి నుండి లాభాన్ని పొందును. ఎవరైతే సందేహం, సంశయంతో దూరంగా వెళతారో వారు అంధకారంలో పడవేయ బడతారు. నేను ఈ కాలపు ఆశ్రయ స్థానాన్ని. నన్ను చేరువారు దొంగల, దోపిడీ దారుల, క్రూర మృగాలతో రక్షింపబడతారు. కానీ నా ఆశ్రయం నుండి దూరముండువారికి ప్రతీచోట మరణం పొంచి ఉంది. వారి శవాలకు కూడా రక్షణ లేదు" (రూహానీ ఖజాయిన్ సంపుటి 3, ఫతహ్ ఇస్లామ్ పుట 34)

అనగా ! స్వచ్ఛత, సత్యముతో నావైపు వచ్చుటలోనే మీకు రక్షణ కలదు. అన్ని వైపులా క్రూరమృగాలే కలవు. నేను మాత్రమే ఆశ్రయ స్థానాన్ని.

పాఠకులారా ! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స)కు అల్లాహ్ వైపు ఆహ్వాన కార్య ప్రయాసను అంచనా వేయుట సాధ్యము కాదు. వారి ప్రతి అణువులోనూ ప్రచారము ఉత్సాహము కలదు. ఇది వారి ప్రతి అక్షర, జీవిత ప్రతి అణువులోను కన్పించును.

వారి (అ) పెద్ద కుమారుడు మీర్జా సుల్తాన్ అహ్మద్ ఇట్లు పేర్కొనిరి : "హజ్రత్ (అ)కు బహు దైవారాధనకు వ్యతిరేకంగా గల ఉత్సాహాన్ని ఒకవైపు మరియు ప్రపంచమంతటి ఉత్సాహాన్ని ఒకవైపు ఉంచి తూకము వేసినచో హజ్రత్ (అ.స) గారి ఉత్సాహమే హెచ్చుగా ఉండును.(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 1, పుట 114, 115)

మరోచోట ఆవేదనతో హుజూర్ (అ) ఇలా తెలిపిరి : "మా వశమునున్నచో అల్లాహ్ సత్య ధర్మాన్ని వ్యాపింపజేయుటకై ఫకీరుల వలె ప్రతీ ఇల్లు తిరిగి ప్రపంచంలో వ్యాపించిన, వినాశనకర బహు దైవారాధన, అవిశ్వాసం నుండి ప్రజలను రక్షించెదము. అల్లాహ్ తాలా నాకు ఆంగ్ల భాషనే నేర్పినచో నేను స్వయంగా వెళ్ళి ప్రచారం చేస్తూ దానిలోనే జీవితాంతం నిమగ్నమగుదును"

(మల్ఫుజాత్ సంపుటి 3, పుట 291, 292)

నా ఉపన్యాసపు ప్రారంభంలో పఠించిన ఆయత్ వెలుగులో సయ్యద్‌నా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) పవిత్ర జీవితాన్ని పరిశీలించినచో వారు జాతి, ధర్మం, తెగల తారతమ్యం లేకుండా ప్రతీ ధర్మ వాసులకు సర్వ జాతులకు ప్రచారం చేసి సత్ సందేశాన్ని స్పష్టంగా చేరవేసినారని తెలుస్తుంది. మరియు వారు అత్యంత ప్రేమాభిమానంతో వివేక విజ్ఞానంతో సహనము ఓర్పుతో ప్రతి విరోధికి సమాధానమునిచ్చారు. కావున సందర్భోచితముగా వారి పవిత్ర జీవితం ఆధారంగా అల్లాహ్ వైపు ఆహ్వాన కార్యముల సంఘటనలను ప్రవేశపెట్టెదను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) 1891లో లుధియానాలో ఉండగా అక్కడ తీవ్రమైన వ్యతిరేకత ఉండేది. ఈ విపత్కర పరిస్థితుల్లోనూ దైవదూతలు సత్ స్వభావులను దైవ నియమితుని జమాత్‌లోకి తీసుకొస్తుండిరి. ఆ సమయములో అహ్మదియేతరులు మౌల్వీ గులామ్ నబీ సాహెబ్ అను ప్రముఖ పండితున్ని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స)తో చర్చించుటకై పోటీగా నిలిపిరి. మౌల్వీ సాహెబ్ లోపలికి వెళ్ళి "తవఫ్ఫా" భాగంపై చర్చిస్తుండగానే వారి ఆలోచనలో అద్భుతమైన మార్పు వచ్చింది. శత్రువు ప్రాణ మిత్రుడైనాడు. కాని బయట వేలమంది ఇక మీర్జా పట్టుబడ్డాడని "తౌబాహ్" చేయవలసినదేనని సంతోషముతో నిరీక్షిస్తున్నారు. కానీ మౌల్వీ సాహెబ్ బయటకు ఇలా తన సందేశాన్ని పంపిరి : "నేను సత్యాన్ని గ్రహించినాను. మీతో నాకు సంబంధము లేదు. ఒకవేళ మీరు రక్షింపబడాలన్నచో ఈ ఇమామ్‌ను విశ్వసించి విధేయులు కండి .... ఈ గులామ్ నబీ (ప్రవక్త విధేయుడు) వీరిని ఎట్లు వదలగలడు ? వీరే మసీహ్ మౌవూద్ మరియు ఇమామ్ మెహ్దీ" (తజ్కీరతుల్ మహ్దీ మొఅల్లిఫ్ పీర్ సిరాజుల్ హక్ నోమానీ (ర) పుట 138, 139)

హజ్రత్ యాకూబ్ ఆలీ సాహెబ్ ఇర్ఫానీ (ర) తన పుస్తకం హయాత్ అహ్మద్‌లో ఇట్లు పేర్కొనిరి : "హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స), లాలా మలావామిల్‌ల సంభాషణ, సమావేశాలలో ఇస్లాం ప్రచారమే ముఖ్య ఎజెండాగా ఉండేది. వారు (అ) తన మొట్టమొదటి పరిచయంలోనే ఇస్లాం ప్రచారాన్ని ప్రారంభించిరి. లాలా మలావామిల్ ఇలా తెలిపిరి : ముసల్మానులు ఇషా నమాజ్‌కు ముందు ఎవరికైనా ఇస్లాం ప్రచారం చేయుట విధియేమోనని నేను భావించాను. ఎందుకనగా మీర్జా సాహెబ్ నమాజ్‌కు ముందు ఈ విధిని తప్పనిసరిగా చేసేవారు". (హయాత్ అహ్మద్ అజ్‌యాకూబ్ అలీ ఇర్ఫానీ (ర) సంపుటి 1, భాగం 2, పుట 149).

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) పత్రికలలో వ్యాసాల ప్రచురణ, పద్య రచనల, ఉత్తరాల, ప్రకటనల ద్వారా మరియు 80కి పైగా పుస్తక రచనల ద్వారా అల్లాహ్ వైపు ఆహ్వాన అద్భుత కార్యాన్ని నిర్వర్తించినారు.

హజ్రత్ ముఫ్తీ ముహమ్మద్ సాదిక్ సాహెబ్ (ర.జి) ఇలా తెలిపిరి. "వేసవి కాలంలో ఒకసారి హజ్రత్ (అ) సాహెబ్ గారి గదిలో కొందరు యువకులు ఉండగా కీ॥శే॥ మౌల్వీ అబ్దుల్ కరీం సాహెబ్ (ర.జి) గదిలో చాలా వేడిగా ఉంది. ఫ్యాన్ పెట్టాలని విన్నవించారు. అప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) ఇలా తెలిపిరి : ఫ్యాన్ పెట్టించవచ్చు. కానీ చల్లని గాలి వల్ల నిద్రలోకి జారుకున్నచో ఈ వ్యాసం ఎలా పూర్తవుతుంది.

అనగా ! కష్టనష్టాలలోనూ, సుఖ: దుఖాలలోనూ ఇస్లాం ఆహ్వాన కార్యము ఆగరాదు.

పాఠకులారా ! ప్రపంచమంతా ఇస్లాం ప్రచారం చేయాలని, ఈ దేశంలోనూ ఏకత్వ వాద ప్రచురణ జరగాలని హజ్రత్ మసీహ్

**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

దుఆ ఆశించువారు

**SUFI AHMAD**

**Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)**

మౌవూద్ (అ.స) హృదయపూర్వకంగా కాంక్షించారు. హ్రజత్ ముఫ్తీ ముహమ్మద్ సాదిక్ సాహెబ్ (ర.జి) ఇలా పేర్కొన్నారు : ఒకమారు హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ.స)తో ఒక గదిలో ఉండగా హుజూర్ ఒక పుస్తక రచనలో నిమగ్నమై ఉన్నారు. అప్పుడు ఒక వ్యక్తి గట్టిగా తలుపును తట్టినాడు. వారు (అ) నాతో ఎవరో, ఎందుకు వచ్చారో కనుక్కోమన్నారు. నేను తలుపు తెరవగానే తలుపు తట్టువారు మోల్వీ సయ్యద్ అహసన్ అమ్రోహి పంపినారని, తాను ఈ రోజు ఒక అహ్మదియ్యేతర మోల్వీని వాదనలో ఓడించానను శుభవార్తను హుజూర్‌కు అందించుటకు పంపినారని తెలిపిరి. హ్రజత్ ముఫ్తీ సాహెబ్ ఈ విషయాన్ని హుజూర్‌కు విన్నవించగా వారు నవ్వుతు ఇలా అన్నారు. వారి తలుపు తట్టు విధానం, విజయ ప్రకటనతో యూరప్ అంతా ముసల్మాను అయినదా అని నేను భావించితిని.

అమెరికాలో వారి హయాంలోనే అలెగ్జాండర్ రసెల్ వెబ్ సాహెబ్ మొట్టమొదట ఇస్లాం స్వీకరించిరి. అనంతరం ఇస్లాం శత్రువు అలెగ్జాండర్ డూయి, అతని సంస్థ వినాశన సంకేతం నవ ప్రపంచానికి వీరిని సుపరిచితులను చేసింది. హుజూర్ రచనల ఆంగ్ల అనువాదం రియ్యూయు ఆఫ్ రిలీజియన్ ద్వారా వారి జీవితములోనే తూర్పు, పడమర దేశాలకు అందినాయి. వీటి పట్ల ప్రపంచ మేధావులు, వివేకవంతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. రష్యా సంస్కర్త కోంట్ టాల్‌స్టాయ్ 29 జూన్, 1903లో ఒక పుస్తకం వ్రాసిరి. అందులో వీరి వ్యాసాలలో అద్భుతమైన సత్యాధారిత ఆలోచనలు వ్యక్తం చేయబడ్డాయి అని అంగీకరించిరి.

1893లో సయ్యద్‌నా హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ.స) దైవ వాణి సహాయంతో స్పష్టమైన అరబీలో "అత్తబ్లీఘ్" అను ఉత్తరం వ్రాసిరి. దీని ద్వారా భారతదేశము, అరబ్, ఇరాన్, టర్కీ, మిసర్ మరియు ఇతర దేశాల గురువత్వము, పీఠాధిపతులు, తపస్వీలకు, సూఫీలకు, మతాధిపతులకు సత్ సందేశాన్ని పంపినారు. అత్తబ్లీఘ్‌ను గూర్చి ఒక అరబ్ పండితులు ఇలా అన్నారు. దీనిని చదివి పొందిన అనుభూతి వల్ల తలక్రిందులుగానే ఖాదియాన్ రావాలనుకున్నాను. ప్రముఖ పండితుడు సయ్యద్ ముహమ్మద్ షామీ దీనిని చదవగానే ఇలా అన్నారు. అల్లాహ్ ప్రమాణము ఇటువంటి వాక్యములు అరబ్ వారు వ్రాయలేరు. వారు తుదకు దీని ప్రభావంతోనే బైఅత్ చేసినారు.

వారు (అ) అల్లాహ్ వద్దకు హృదయభారం, ఆవేదనతో పిలుచుట వల్ల పవిత్ర ఆత్మలు వారి వద్దకు లాక్కు రాబడ్డాయి. చెట్టు తన ఫలాలతో గుర్తించబడుతుంది. ప్రచార ప్రయత్నం వల్ల వారికి అల్లాహ్ తాలా ఈ ముఖ్య విధిని నిర్వర్తించుటకై తమ సర్వస్వాన్ని త్యాగం చేస్తూ తుదకు ప్రాణ త్యాగానికి సైతం వెనుకాడని త్యాగధనులను ప్రసాదించినాడు. కాబూల్ భూమిపై హ్రజత్ సాహెబ్జాదాహ్ అబ్దుల్ లతీఫ్ (ర.జి) గారి గొప్ప సహనం, వీరత్వంతో తన రక్తాన్నిచ్చి విశ్వసనీయతను ప్రదర్శించినారు.

హ్రజత్ హాఫీజ్ మోల్వీ నూరుద్దీన్ భేర్వీ (ర.జి) హుజూర్ (అ) గారు ఇలా వ్రాసిరి. "మీరు అనుమతించినచో నేను ఉద్యోగానికి రాజీనామా చేసి రాత్రింబవళ్ళు మీ సేవలోనే ఉంటాను. లేదా మీరాజ్ఞాపించినచో ఈ బంధాన్ని తెంచుకుని ప్రజలను సత్య ధర్మంవైపు ఆహ్వానించుటకు ప్రపంచంలో తిరుగుతూ ఆ మార్గములోనే నా ప్రాణాన్ని సైతం ఇచ్చెదను. (ఫతహ్ ఇస్లాం పేజీ నెం.36)

అల్లాహ్ తాలా అనుగ్రహాలను ప్రస్తావిస్తూ హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ.స) ఇలా తెలిపిరి. "నేను చిరు విత్తనములా నాటబడినాను. తర్వాత వేల కాళ్ళ క్రింద నలుపబడ్డాను. జడిగాల్పులు, తుఫానులు వచ్చినాయి. ఒక వరదలా నా ఈ చిరు విత్తనాన్ని నాశనం చేయుటకు వచ్చినను ఈ ఆపదలన్నిటి నుండి నేను రక్షింపబడతానని ఎవరు భావిస్తారు. అల్లాహ్ దయ వలన ఈ విత్తనం వృధా కాలేదు. పెరిగి పెద్దదై నేడు ఒక మహా వృక్షమైనది. దీని క్రింద లక్షలమంది సేద తీరుతున్నారు.

అల్లాహ్ దయవల్ల నేడు 212 దేశాలలో ఈ వృక్షపు శాఖలు విస్తరించినాయి.

అనగా ! ప్రజలారా ఇక ఈ తోటలోనే సుఖము, సౌఖ్యము కలదు. యుద్ధభూమిలోని సైనికులవలే త్వరగా వచ్చు సమయం ఇది.

సయ్యద్‌నా హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ.స)కు అల్లాహ్ వైపు ఆహ్వాన రంగములో లభించిన విజయాన్ని ప్రస్తావిస్తూ సయ్యద్‌నా ముస్లిహ్ మౌవూద్ (ర.జి) దావతుల్ అమీర్ అను తన పుస్తకం 256 పుటలో ఇలా పేర్కొన్నారు.

"తుదకు అల్లాహ్ తాలా అన్నదే జరిగింది. ఒంటరిగా ఒక వ్యక్తి తన ప్రాంగణంలో అటూఇటూ కదులుతూ దైవవాణులు వ్రాస్తూ ప్రపంచమంతా తనను స్వీకరించునని ప్రకటించినాడు. కానీ ఆ సమయములో ఆయన ఆ ప్రాంతం వారికే తెలియదు .... అల్లాహ్ తాలా సహాయ సహకారాలతో లేచిన మేఘాలవలే గర్జించి ఆకాశమంతా వ్యాపించి అవి భారతదేశం, ఆఫ్ఘనిస్తాన్, అరబ్, మిసర్, బుకారాలలోనూ కురిసాయి. తూర్పు ఆఫ్రికా, మారిషస్ దీవులు, దక్షిణాఫ్రికా, ఉత్తర అమెరికా దేశాలైన నైజీరియా, కోల్డ్ ఘోష్, సెరాల్యూన్‌లలోనూ కురిసాయి. అది ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మరియు జర్మనీ ఇంకా రష్యాకు చెందిన ప్రాంతాలను సైతం జలమయం చేసింది. అమెరికాలోనూ ఫలాలనిచ్చింది. నేడు మసీహ్ మౌవూద్ జమాత్ లేని ఖండమేదీ ప్రపంచంలో లేదు. మరియు ఏ ధర్మాన్ని కూడా వదలకుండా తన భాగాన్ని తీసుకున్నది. క్రైస్తవులు, హిందువులు, పారసీయులు, సిక్కులు, యూదులు సమస్త జాతుల వారు వారిని విశ్వసించినారు. ఇది అల్లాహ్ తాలా వాక్కు కానిచో ముందే ప్రకటించినట్లు ఎలా సాధ్యమయ్యింది ? యూరప్, అమెరికా ఇంతకుముందు ఇస్లాంను తినేవి. కానీ మసీహ్ మౌవూద్ (అ.స) ద్వారా ఇప్పుడు ఇస్లాం వీరిని తినుటకు విచిత్రము .... ఇతర వర్గాల చేతిలో అపజయంపై అపజయం చూస్తూన్న ఇస్లాం ఇప్పుడు మసీహ్ మౌవూద్ (అ.స) దుఆలతో శత్రువును ప్రతీ రంగములోనూ ఓడించి అభివృద్ధి చెందుతున్నది.

అనగా ! సత్యము వైపు ఆహ్వానించుటకు ఆకాశముపై ఒక ఉత్సాహము కలదు. మరియు సత్ స్వభావులపై దైవదూతల అవతరణ జరుగుతున్నది.

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు : SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

పాఠకులారా ! ఖుదా తాలా నుండి వచ్చువారిని తీవ్రముగా వ్యతిరేకించుట ప్రపంచ సాంప్రదాయము. వీరి (అ) తోనూ అలాగే జరిగింది. కానీ తన విధిని నిర్వర్తించుటలో ఎన్నడూ ఆగిపోలేదు. అలసిపోలేదు. వీరు అత్యంత కఠిన పరిస్థితులలోనూ అనితర సాధ్యమైన సహనము, స్థిరత్వాన్ని ప్రదర్శిస్తూ అల్లాహ్ వైపు ఆహ్వాన పవిత్ర కార్యాన్ని నెరవేర్చినారు.

వారు 27, ఏప్రిల్, 1908లో లాహోర్ విచ్చేసి ఉపదేశము, ఉపన్యాసాలను ప్రారంభించినారు. అనేక అడ్డంకులు ఉన్నప్పటికీ అయస్కాంతమువైపు ఇనుము ఆకర్షించబడినట్లు ప్రజలు లాక్కురాబడ్డారు. ఈ దృశ్యాన్ని మోల్వీలు సహించలేక పోయేవారు. హజ్రత్ మోల్వీ అబ్దుర్రహ్మాన్ ఖాజి (ర.జి) ఇలా పేర్కొన్నారు. "(మోల్వీలు) సహించలేనంతగా దూషించి మనసులు గాయపరిచేవారు. గత్యంతరం లేక హజ్రత్ గారికి కొందరు స్నేహితులు తమ బాధను వ్యక్తంచేయగా హుజూర్ గారు "గాలియా సున్‌కే దుఆ దో పాకే దుఖ్ ఆరామ్ దో" అని ఉపదేశించిరి".

"సహనము వహించుము వారి దూషణలను లక్ష్యపెట్టకుము. సహనానికి పుణ్యము కలదు. ముఖము త్రిప్పుకుని, చెవులు మూసుకుని విచ్చేయుము. హుజూర్ గారు ఈ ఉపదేశం శుభ ఫలితాలను తీయని ఫలాలను అందించినది. తీవ్ర వ్యతిరేకతలోనూ సత్ స్వభావము, పవిత్ర అంతరము గల మానవులు ఆ కాలంలో బైఅత్ చేసినారు. వారి పేర్లను మా పత్రికలో ప్రచురించుటకు స్థానమే లేకపోయింది'.
(సిరతుల్ మెహ్ది సంపుటి 2, తత్మా పుటలు 388, 389)

శ్రోతలారా ! అల్లాహ్‌వైపు ఆహ్వాన విశాల మైదానములో తీవ్ర ఆటంకాల, కఠిన వ్యతిరేకతలోనూ శత్రువుకు ప్రేమాభిమానాలతో మొదలుతూ ప్రతీ చెడుకు మంచితో సమాధానమునిచ్చుట వారి స్వభావంలో భాగమై ఉండెను. ఈ విషయాన్ని వారి వ్యతిరేకులు సైతం అంగీకరించారు. ఇక్కడ వ్యతిరేకుల కొన్ని విమర్శలను ప్రవేశపెట్టెను.

ఒక క్రైస్తవ రచయిత హెచ్.ఎ.వాల్టర్ ఇట్లు వ్రాసిరి :

"మీర్జా సాహెబ్ బేధాభిప్రాయ ప్రకటన, వ్యతిరేకుల తీవ్ర వ్యతిరేకత, పరిహాసంలో చూపిన సాహసం ఖచ్చితంగా ప్రసంశనీయము". (ఆంగ్ల రిసాలా అహ్మదియ్య మూమెంట్).

వారి మరణముపై ఆర్యుల పత్రిక ఎడిటర్ ఇట్లు వ్రాసిరి :

"వేల వ్యతిరేకతలలోనూ తడబడక మీర్జా సాహెబ్ తన తుది శ్వాస వరకు లక్ష్య సాధనలో నిమగ్నమైయున్నారు"

(రిసాలా లాహోర్ నూర్)

ఆర్యులను నిస్సందేహంగా సత్య ధర్మము వైపు ఆహ్వానించుటకు వారు తీవ్రంగా కృషి చేసినారు. ఆర్య సమాజాన్ని 1875 ముంబైలో స్వామి దయానంద సరస్వతి స్థాపించిరి. ఇతర వ్యతిరేకుల వలె వీరు ఇస్లాంను తీవ్రంగా వ్యతిరేకించి, హిందువులలో ముసల్మానుల పట్ల విద్వేషాన్ని రగిల్చి ప్రపంచమంతా ప్రాచుర్యం పొందదలచినారు.

ఆర్య సమాజానికి పోటీగా వారు (అ) ఖుర్‌ఆన్ మజీద్ స్పష్టమైన నిదర్శనాలను చూపి ఇస్లాం సేవా హక్కును నెరవేర్చినారు. సయ్యద్‌నా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) నిదర్శనాలు, సంకేతాలతో చర్చలు జరిపి బహుమాన సవాళ్ళతో ప్రచురణ, రచనతో "సుర్మ చష్మ ఆర్య" "నసీమ్ దావత్" మరియు "ఖాదియాన్ కే ఆర్య ఔర్ హమ్" ద్వారా ఆర్యులకు ప్రచారం చేసిరి.

వారి ఈ కృషిని గౌరవిస్తూ వకీల్ వార్తా పత్రిక ఎడిటర్ ఇట్లు వ్రాసిరి : "ఆర్య సమాజానికి పోటీగా వీరి రచనలతో ఒక విషయము స్పష్టమవుతున్నది ఏమనగా భవిష్యత్తులో మేము ఎంత దృఢ నివారణ చర్యలు చేపట్టినప్పటికీ ఈ రచనలను విస్మరించలేము".

పాఠకులారా ! 1862 ఇంగ్లాండ్ ప్రధాని లార్డ్ పామర్‌స్టన్ ఒకసారి ఇలా అన్నారు. "మనమంతా తమ లక్ష్యాలలో ఐక్యంగా ఉన్నామని నేను భావిస్తున్నాను. క్రైస్తవ ధర్మ ప్రచారాన్ని సాధ్యమైనంతగా భారతదేశంలో వ్యాపింపచేయుట మన కర్తవ్యమే కాక లాభము కూడా కలదు. (the missions of the church missionary society and the church of England, zenana missionary society in the Punjab and Sindh. By Robert Clerk, M.A. Page No. 234-235, London, 1904).).

ప్రధాని పై ప్రకటనతో ఆంగ్లేయులు భారతదేశానికి ఎందుకు వచ్చారో స్పష్టమవుతున్నది. ఈ పరిస్థితుల్లో క్రైస్తవ ధర్మంతో తీవ్రంగా పోటీపడి శిలువ ఖండన ప్రచార విధిని వారు (అ) నిర్వర్తించినారు. వారు 1846-67 మధ్య కాలంలో ఉద్యోగ నిమిత్తం సియాల్ కోట్‌లో ఉన్నారు. అక్కడ కూడా ఇస్లాం ప్రచారం పట్ల ఉత్సాహాన్ని కనబరిచిరి. ముఖ్యంగా స్కాబ్ మిషన్ పాస్టర్ బట్లర్‌తో తమరికి వాదనలు జరిగేవి.

వారు (అ.స) 20, మే 1891లో పాస్టర్‌కు పోటీగా ఒక ప్రకటనను విడుదల చేసిరి. "హజ్రత్ మసీహ్ బిన్ మర్యమ్ (అ.స) మరణించినాడని అల్లాహ్ తాలా నాకు తెలిపెను. అందుకు అనేక ఆధారాలు నా వద్ద కలవు. ఈ ప్రకటనతో పాస్టర్స్‌ను చర్చలకు ఆహ్వానించినారు. కానీ ఏ పాస్టర్ వారికి పోటీ రాలేదు.

అదేవిధంగా "అయినా కమాలాత్ ఇస్లాం" పుస్తకంలోని ఒక ఉత్తరములో విక్టోరియా రాణిని ఇస్లాంలోకి ఆహ్వానిస్తూ ఇట్లు వ్రాసిరి. ఓ భూ అధికారిణి "అస్లమీ తస్లిమీన్" అనగా ఓ రాణి ముసల్మాన్ అగుము. మీ రాజ్యము రక్షింపబడుతుంది. ఈ ఉత్తరం అందుకుని రాణి గారు తమరికి కృతజ్ఞతా ఉత్తరము వ్రాసిరి. మరియు హుజూర్‌ను తన రచనలన్నిటిని పంపవలసినదిగా కోరిరి. రాణి గారికి జీవితపు చివరి దశలో ఇస్లాం పట్ల ప్రత్యేక ప్రేమ కలిగింది. మరియు ఆమె హజ్రత్ ముహమ్మద్ (స.అ.స)ను చాలా గౌరవించేవారు.

వారి ఈ మహోన్నత కార్యముపై బహవల్‌పూర్ పూర్వ అధికారి హజ్రత్ ఖ్వాజా గులామ్ ఫరీద్ సాహెబ్ ఆఫ్ చాచడ్వా షరీఫ్ వీరిపై సంపూర్ణ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ ఇట్లు పేర్కొన్నారు. "వారు (అ) ఇస్లాం ధర్మ రక్షణకై ఎంతగా పోరాడారంటే విక్టోరియా రాణికి కూడా ఇస్లాం సందేశం పంపినారు. ఇస్లాం ఏకత్వ వాదాన్ని నిలుపుటకై వారు నిరంతరం కృషి చేసినారు"

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 1, పుట 476)

వారు క్రైస్తవులతో అమృత్‌సర్‌లో ఒక నిర్ణయాత్మక చర్చలు జరిపిరి. దాని సమాధానాన్ని ఇంగ్లాండ్‌లోనూ వినిపించిరి. 1894

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

**ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ**

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా ఉన్న జమాఅత్ సభ్యులందరిని అల్లాహ్ తాలా త్వరగా విడిపించు గాకా ! (ఆమీన్)
జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,
*"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"*

పాస్టర్ల విశ్వ సమ్మేళనములో లార్డ్ బిషప్ ఆఫ్ గ్లోస్టర్ రియూరెండ్ చార్లెస్ ఏలీకోట్ తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తూ ఇలా పేర్కొన్నారు. "ఈ నూతన ఇస్లాం వల్ల ముహమ్మద్ (స.అ.స) పూర్వ వైభవము వచ్చుచున్నది. అంతేకాదు ఈ నూతన ఇస్లాం తన విశిష్టతలో నష్ట నివారిణియే కాక ఇతరులను కూడా ముట్టడించే శక్తి కలిగి ఉన్నది. విచారమేమనగా మనలోనూ కొందరు దీనిపట్ల ఆకర్షితులవుతున్నారు."

అనగా యూరప్ వాసులు కూడా ఇటువైపు వస్తున్నారు, మృతులలోనూ సజీవుల వలె నాడి మళ్ళీ కొట్టుకుంటున్నది. వివేక వంతులు త్రిత్వానికి ఇక సెలవంటున్నారు. మరలా ఏకత్వ చెలిమికై ప్రాణమిస్తున్నారు.

పాఠకులారా ! వీరి ఆహ్వానం ఎవరికైతే ఇప్పటికి అందలేదో లేదా వేల నిదర్శనాలు చూచి కూడా ఈ అల్లాహ్ వైపు ఆహ్వానితుడిని విశ్వసించలేదో అట్టివారిని హెచ్చరిస్తూ వారు ఇట్లు సెలవిచ్చారు. "ఓ వివేకులారా ! నా కార్యాలతో నన్ను గుర్తించుము. ఖుదా తాలా బలపరుచూ వారితో బహిర్గతమగు కార్యాలు చిహ్నాలు నాతో బహిర్గతము కానిచో నన్ను స్వీకరించకుము. కానీ అటువంటివి బహిర్గతమైనచో బుద్ధి పూర్వకముగా తమను తాము నాశనం చేసుకొనకుము. అనుమానాలు వీడుము. సంశయాన్ని వదిలివేయుము. ఎందుకనగా ఒక పవిత్రుడిని దూషించుట వలన ఆకాశము ఎరుపెక్కుటను మీరు చూచుటలేదు. మరియు దైవదూతల కనుల నుండి రక్తము కారుట మీకు కనిపించుట లేదు. ఖుదా తాలా ఆవేశం, ఆగ్రహంతో కలదు. ఇది అర్థం చేసుకొను మేథస్సు ఎక్కడ ఉంది ? సందర్భాన్ని గుర్తించు కనులు ఎక్కడ కలవు ? ఆకాశముపై ఒక ఆజ్ఞ వ్రాయబడింది. మీరు దీని పట్ల అయిష్టంతో కలరా ? ఇలా ఎందుకు చేశావని గౌరవ ప్రభువుని ప్రశ్నింతురా ? ఓ అవివేక మానవుడా ! పిడుగు ముందు నిలుచుట నీకు మంచిది కాదు. వెనక్కి రమ్ము.

(సిరాజ్ మునీర్ పుట 6, 7)

అనగా ప్రజలారా ఇటురండి. ఇక్కడే దైవకాంతిని పొందెదరు. ఇదే మీకు సంతృప్తినిచ్చునని తెలిపినాను.

చివరిగా సయ్యద్‌నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్‌ఖామిస్ (అ.త) గారి ఒక ఉపదేశాన్ని ప్రవేశపెట్టి నా ఈ ఉపన్యాసాన్ని ముగిస్తాను. 10, మే, 2013 ఖుత్బాలో హుజూర్ అయ్యదుల్లాహు తాలా ఇలా తెలిపిరి. "ప్రపంచాన్ని ఏకత్వ వాదంపై నిలుపుటకు ఒకే ధర్మంపై ఏకం చేయుటకు ఏఏ అంశాలు దోహదం చేస్తాయో అందులో ఒకటి ప్రచారము మరియు అల్లాహ్ తాలా సందేశం చేరవేయుట. రెండవది మన ప్రవర్తనను ఉన్నత స్థాయికి చేర్చుట. మూడవది దుఆలతో అల్లాహ్ తాలా సహాయాన్ని కోరుట. నేడు తమను తాము హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) కు చెందిన వారను ప్రతి వ్యక్తి, ప్రతీ అహ్మది ఈ విధిని అర్థం చేసుకోవాలి. తద్వారానే ఏ లక్ష్యానికైతే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) పంపబడ్డారో దానిని అందుకోగలము" అల్లాహ్ తాలా మనలందరికి అల్లాహ్‌వైపు ఆహ్వాన మహత్తర కార్యాన్ని నిర్వర్తించు భాగ్యాన్ని ప్రసాదించుగాక! ఆమీన్ !




(17వ పేజీ తరువాత చదువుము)

అదే విధముగా కేవలం ఒకే జాతిని లేదా ఒకే మతాన్ని ప్రపంచ సమస్యలకు కారణముగా చిత్రీకరించడం కంటే మనం పరస్పరం ఇతరుల సాంప్రదాయాలు, సిద్ధాంతాల పట్ల సహనంను పాటిస్తూ, సమాజంలో ఉన్నటు వంటి వివిధ సంస్కృతులను, సామూహిక విలువలను గౌరవించుకోవాలని నేను ప్రార్థిస్తున్నాను.

మనం మానవత్వపు ఉన్నతమైన విలువలను కాపాడుకోవాలని, తమ వారసుల కొరకు ఒక ఉజ్వల భవితను నిర్మించుటలో ఒకరు మరొకరి విశిష్టతలు, ప్రాముఖ్యతలనుండి ప్రయోజనం పొందుతూ శాంతి స్థాపకులము కావాలని దుఆ చేయుచున్నాను. అలా కానిచో ఇందుకు భిన్నమైన పరిస్థితులు ఎదురు కావచ్చును. వాటిని తలచుకుంటేనే భయమేస్తుంది.


నేను నా ప్రసంగంలో ముందుగా అనుభవజ్ఞుల అభిప్రాయాలను తెల్పినాను. వారు పరమాణు యుద్ధాల వలన, ప్రపంచంలో ఆయుధాలు విక్రయించే పోటీలో వరుగెత్తుతున్న విధానల వలన కల్గు దుష్పరిణామాలను గూర్చి వారి వారి భయాందోళనలను తెల్పుతూ హెచ్చరించారు. ప్రపంచం చాలా వేగంగా ఒక భయంకరమైన వినాశనం వైపు అది కూడ మానవుడు తన జీవితంలో ఎన్నడు చూడని విధముగా, పరిస్థితులు విషమించిన తరువాత అదుపు చేసుకోలేనంత వేగంగా పరుగెత్తుచున్నదని బలపర్చుటకు ఈ ప్రసంగం మరియు వారి వ్యాసాలు గలవు.

ఒక అంచానా ప్రకారం పరమాణు యుద్ధాల ప్రభావం ప్రపంచంపై 90% వరకు ఉంటుందని తెలుపడం జరిగింది. ఒకవేళ పరమాణు యుద్ధం సంభవించినచో మనం కేవలం ఇప్పుడున్న సమాజ వినాశనానికే కారకులం కాకుండా మన తరువాత కూడ వినాశం, విస్ఫోటకాల ప్రభావంను శాశ్వతముగా వదిలి వెళ్ళిన వారమవుతాము. అందుకే మనం ఒక్క క్షణం ప్రశాంతంగా నిలబడి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. తమ నిర్ణయాలు, తీర్మాణాలలో సాధ్యమైనంత వరకు భయంకర ఫలితాలు వెలువడకుండా చూసుకోవాలి.

మనం ఏ సమస్యనైన అది ఒక దేశానికి సంబంధించిన దైనను, లేదా అంతర్జాతీయ స్థాయికి చెందినదైనను చిన్నదిగా భావించకూడదు. మనం ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దువారమే అయినను, వలసవాదుల సమస్యలను దూరం చేయువారమే అయినను, మరేదైన విపత్తుకర సమస్యను పరిష్కరించువారమే అయినను ఓర్పుతో, సహనంతో ఆ మన మధ్యలో విభేదాలు సృష్టిస్తున్న ఆటంకములను తొలిగించుటకు ప్రయత్నించాలి. మనం మన శక్తి సామర్థ్యాలన్నింటిని శాంతి స్థాపన కొరకు ఖర్చుచేయాలి. ప్రతి వివాదంను శాంతియుతముగా పరిష్కరి ంచుటకు ప్రయత్నించుకోవాలి. ఒకే చోట కూర్చొని, పరస్పరం సంప్రదింపులు జరుపుకొని సమస్యలకు పరిష్కారాలను వెతుక్కోవాలి. ఒకరు మరొకరి హక్కులను చెల్లించుకుంటూ, హక్కులను కాపాడు కుంటూ శాంతి స్థాపనను నిజం చేయాలి.

అల్లాహ్ తాలా మనందరికి ఇలా ప్రయత్నించు భాగ్యమును కల్పించు గాకా!, ఆమీన్.

ఈ పదాలతోనే నేను ఇక్కడికి వచ్చిన అతిథులందరికి కృతజ్ఞతలు తెలుపుతూ ముగిస్తున్నాను. అందరికి కృతజ్ఞతలు.



(1వ పేజి తరువాత చదువుము)

మరల జూన్ 11, 2013లో అదే పార్లమెంట్ భవనంలో రెండవ సారి ప్రసంగించారు. జూన్ 27, 2012న అమెరికాలోని కేప్టెన్ హిల్‌లో, మే 30, 2012లో మిల్ట్రి హెడ్క్వార్టర్ జర్మనిలో, డిసెంబర్ 4, 2012న యురోపియన్ పార్లమెంట్ (బెర్సలీజ్ బెల్జియం)లో, నవంబర్4, 2013లో న్యూజిలాండ్ పార్లమెంట్ భవనంలో, అక్టోబర్ 6, 2015లో హాలెండ్ యొక్క జాతీయ పార్లమెంట్ భవనంలో, అక్టోబర్ 17, 2016న కెనడియన్ పార్లమెంట్‌లో హుజూర్ గారు తమ అమూల్యమైన ప్రసంగాలు చేశారు. ప్రపంచములోని ఈ ప్రముఖ పార్లమెంట్ భవనాలలో ఇస్లాం బోధనల విశిష్టతలను గూర్చి ప్రసంగించడం ఎంతో ధైర్య సాహసాలతో కూడిన కర్తవ్యం. ఈ కర్తవ్యాన్ని కేవలం దేవుని ఉత్తరాధికారి మాత్రమే చేయగలరు.

హుజూర్ గారు కొన్ని రోజుల క్రితమే యూరప్ దేశాలలో (ఫ్రాన్స్, హాలేండ్, బెల్జియం లను) పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగానే హుజూర్ గారు అక్టోబర్ 8, 2019లో ఫ్రాన్స్‌లోని యునెస్కో భవనంలో ఇస్లామీయ బోధనలను గూర్చి, ప్రపంచములో విజ్ఞాన, సామాన్య శాస్త్రాల అభివృద్ధిలో ముస్లిములు చేసిన కృషిని గూర్చి ప్రసంగించారు. యునెస్కో అనగా అంతర్జాతీయ స్థాయిలో విద్యా, సాంస్కృతి, సాంప్రదాయాలు, సైన్స్ & టెక్నాలజీల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన సంస్థ. వీటితో పాటు ఈ సంస్థ ప్రెస్ & మీడియా స్వేచ్ఛ, పేదరిక నిర్మూలన, వారసత్వ పరిరక్షణ మొ॥లగు విశిష్ట భాధ్యతలను కూడ నిర్వహిస్తుంది.

దివి: అక్టోబర్ 22, 2019న హుజూర్ గారు జర్మని రాజధాని బెర్లిన్ లో " ఇస్లాం & యూరప్" అనే అంశంపై ప్రసంగించారు. ఈ కార్య క్రమములో అసెంబ్లీకి చెందిన 27 మంది సభ్యులు, విధేశి వ్యవహారల శాఖ ప్రతినిధులు, ప్రోఫేసర్లు, అమెరికా, ఫ్రాన్స్ రాయబారులు, రాజకీయ పార్టీల అధ్యక్షులు, వివిధ ప్రభుత్వాలకు చెందిన అధికారులు, వివిధ మతాలకు, చెర్చీలకు, సంస్థలకు చెందిన ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, ఇమ్యూనిటి ఇంటర్నేష్నల్‌కు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. హుజూర్ అన్వర్ హాలెండ్ చేరుకున్న శుభ సందర్భములో అక్కడి జాతీయ వార్త పత్రిక "ఒన్స్ అలెమేరే" సెప్టెంబర్ 25, 2019 బుదవారం నాటి దిన పత్రికలో

**"శాంతి ప్రధాత హాలెండ్‌కు ఆగమనం"**

అనే ఆకర్షణీయమైన శీర్షికతో కథనాన్ని ప్రచురించింది. ఆపై ఖలీఫతుల్ మసీహ్ ప్రపంచమంతట ఉన్నటు వంటి మానవజాతి పట్ల సానుభూతిని చూపిస్తూ, మానవజాతికి సేవలందిస్తున్నారు, శాంతి మరియు మత సామరస్యతలను పెంపొందించుటకు కృషి చేస్తున్నారు. ఖలీఫతుల్ మసీహ్ ఇతర దేశాల పార్లమెంట్ భవనాలలోనే కాకుండా డఛ్ పార్లమెంట్ భవనంలో కూడ ప్రసంగించారు అని ప్రచురించారు.

సమయ స్ఫూర్తిని, పరిస్థితుల అవసరాల దృష్ట్యా హుజూర్ గారికి శాంతి స్థాపన, మతసామర్యతల విషయంలో అల్లాహ్ తాలా అనుగ్రహంతో వారు చేస్తున్న కృషికి గొప్ప గొప్ప బిరుధులతో సత్కరించడం జరుగుతుంది. ఈ కారణం చేతనే మనం మన పత్రికలలో, పుస్తకాలలో, ఉపన్యాసాలలో, ప్రసంగాలలో వారిని " **శాంతికే ప్రపంచ దూత** " అని ప్రశంసించుకోవడం జరగుతుంది. అన్యులు కూడ హుజూర్‌ను నిర్మొహమాటంగానే శాంతిదూత అని, శాంతి సామరస్యతలను పెంపొదించుటలో ప్రపంచములోనే వీరిని మించిన మరొకరు లేరని కొనియాడుతుంటారు. గత సంవత్సరము హుజూర్ అమెరికా పర్యటనకు వెళ్ళినప్పుడు దివి: అక్టోబర్ 21, 2018న హుజూర్ అన్వర్ వాషింగ్‌టన్ నుండి హెవోస్టన్‌కు విమానంలో ప్రయాణించవలసి యుండెను. 12 గంటల 45 నిమిషాలకు హుజూర్ అన్వర్ విమానాశ్రయం చేరుకున్నారు. యునేటెడ్ ఎయిర్‌లైన్ సీనియర్ స్టాఫ్ హుజూర్ అన్వర్‌కు స్వాగతం పలికారు. హుజూర్ అన్వర్ ప్రత్యేక స్థావరంలో విశ్రాంతి తీసుకొని, 2 గంటలకు విమానంలోకి చేరుకున్నారు. 2గంటల 35 నిమిషాలకు యునేటైడ్ ఎయిర్ లైన్‌కు చెందిన విమానం యు.ఏ 484 వాషింగ్‌టన్ డుల్లేస్ విమానశ్రాయం నుండి హెవోస్టెన్ జార్జ్ బుష్ అంతర్జాతీయ విమానశ్రయం వైపు పరుగెత్తింది. విమానం ఆకాశంలోకి ఎగిరిన కొన్ని నిమిషాల తరువాత పైలెట్ కేబిన్ నుండి

"హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ మన విమానంలో ప్రయాణి స్తున్నారు. మనం వారికి స్వాగతం పలుచుకున్నాము...... హుజూర్ శాంతికి ఒక ప్రపంచ దూత. ప్రపంచంలో మత స్వాతంత్ర్యము, మత సామరస్యతలను నెలకొల్పి, శాంతి స్థాపన చేయుటకు చాలా కృషి చేయుచున్నారు".

అను ప్రకటణ వెలువడింది.

ప్రపంచములోని అనేక పార్లమెంట్ భవనాలలో హుజూర్ అన్వర్ ఇస్లాం యొక్క శాంతియుత బోధనలను పరిచయం చేస్తూ ప్రసంగించారు. వాటిలో కొన్నింటిని మీ ముందు సంక్షిప్తముగా ప్రస్తావించెదము.

దివి: 22 అక్టోబర్ 2008లో బ్రిటీష్ పార్లమెంట్ హుజూర్ అన్వర్ ప్రసంగించారు. ఉభయ సభల నుండి వచ్చినటు వంటి 30 మంది పార్లమెంట్ సభ్యులు, ప్రపంచ వ్యాప్తముగా ఉన్నటువంటి రాయబార కార్యాలయాల ప్రతినిధులు, వివిధ విజ్ఞాన రంగాలలో పనిచేయుచున్న శాస్త్రవేత్తలు, ప్రముఖ వ్యక్తులు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా గారి ప్రసంగంను ఆలకించుటకు పార్లమెంట్ భవనంలో ఏకమైనారు.

**ప్రసంగం:** హుజూర్ అన్వర్ ఇలా ప్రసంగించిరి. " ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శ జీవితంను, ఇస్లాం యొక్క అందమైన బోధనలను ప్రపంచానికి పరిచయం చేయడమే మా జీవిత ఏకైక లక్ష్యము, జీవిత ఉద్దేశం. ధర్మ బద్ధత నుండి ఒక్క అడుగు కూడ వెనుకకు వేయకుము, చివరికి నీ శత్రువు న్యాయము కోరి వచ్చినచో న్యాయమును చేయుము అనే ఇస్లాం బోధనలనే సమాజంలో శాంతి స్థాపన పునాధులు. ఈ బోధనలను అనుసరిస్తూనే ముసల్మానులు న్యాయబద్ధమైన అన్ని నిబంధనలను పూర్తి చేశారని ఇస్లాం ప్రారంభ చరిత్ర మనకు సాక్ష్యమునిస్తుంది. మక్కాపై విజయము సాదించిన తరువాత కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులను అతి ధారుణంగా హింసించిన మక్కా వాసులతో ఎలాంటి ప్రతీకారం తీర్చుకోలేదని, ఆ సమయంలో వారిని కేవలం క్షమించి వేయడమే గాకుండా వారి వారి మతాచారాలను అనుసరించే స్వేచ్ఛను కూడ వారికి కల్పించినట్లు చరిత్ర సాక్ష్యమునిస్తుంది.

దివి: 27, జూన్ 2012లో బుదవారం రోజున హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా అమెరికాలోని కాపిటెల్ హిల్‌లో ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి 110 మంది అతిథులు హజరైనారు. వారిలో పార్లమెంట్ సభ్యులు, స్వచ్ఛంద సంస్థలకు చెందిన అధికారులు వివిధ శాఖలకు చెందిన ప్రతినిధులు, రాయబారులు, వివిధ కార్యాలయాల సిబ్బంధి మొ॥వారు పాల్గొన్నారు. ఈ సందర్భమున హుజూర్ అన్వర్‌కు ఒక ప్రశంస పత్రమును కూడ అందించడం జరిగింది.


**అహ్మదియ్య జమాఅత్ సభ్యులందరికి**
**126వ జల్సా సాలాన ఖాదియాన్**
**" శుభాకాంక్షాలు "**

**దుఆలు కోరు వారు:**

**లుఖ్మాన్ అహ్మద్, ముఅల్లిమ్. తండ్రి క్రీ॥శే॥ షమీమ్ అహ్మద్ గారు, చింతకుంట, మహ్‌బూబ్ నగర్, (తెలంగాణ).**

**అహ్మదియ్య జమాఅత్ సభ్యులందరికి**
**126వ జల్సా సాలాన ఖాదియాన్**
**" శుభాకాంక్షాలు "**

**దుఆలు కోరు వారు:**

**రిజ్వాన్ అహ్మద్ సలీం, మేదనరావు పాలెం, పశ్చిమ గోదావరి, (ఆంధ్ర ప్రదేశ్).**

ప్రసంగం: హుజూర్ అన్వనర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా ప్రసంగించారు. "మానవులందరు జన్మతా దృష్ట్యా సమానులే అని పవిత్ర ఖుర్ఆన్ ఎంతో స్పష్టముగా తెలియజేస్తుంది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు కూడ తమ చివరి ప్రసంగంలో ఈ విషయాన్నే గుర్తుచేశారు. ఏ అరబేయుడికి, అరబేతరుడిపై , ఏ అరబేతరుడికి అరబేయుడిపై, ఏ తెల్లజాతి వాడికి నల్లజాతివాడిపై, ఏ నల్లజాతి వాడికి, ఏ తెల్లజాతి వాడిపై ఎలాంటి ప్రాధాన్యత లేదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని వారు (స) ముసల్మానులకు ఎంతో ప్రత్యేకముగా సూచించారు. కావున అన్ని జాతులు, అన్ని తెగలు సమానం అని ఇస్లాం బోధిస్తుంది. మానవులందరికి ఎలాంటి భేదభావాలు లేకుండా, తారతమ్యాలు చూపకుండా సమాన హక్కులను కల్పించాలని కూడ ఇస్లాం బోధనలు స్పష్టం చేస్తున్నాయి. నిబంధన రహితముగా అన్ని విషయాలలో అందరికి సమ న్యాయమును, సమానత్వమును కల్పించాలని కూడ బోధిస్తుంది. ఈ విషయంలో పవిత్ర ఖుర్ఆన్ మనకు ఒక నిర్ణయాత్మకమైన మార్గమును చూపింది. ఈ క్రమంలోనే మాఇదహ్ ఆధ్యాయపు 3వ సూక్తిలో " న్యాయమును, ధర్మమును సుస్థిర పర్చడం కొరకు విద్వేషం, విద్రోహంలో కూడ హద్దులు మీరిన వారితో కూడ న్యాయబద్ధముగా వ్యవహరించుము అని బోధించడం జరిగింది. సత్కార్యములవైపు, సద్గుణాల వైపు ఎవరైన, ఎప్పుడైన ఆహ్వానించినచో వెంటనే ఆహ్వానంను స్వీకరించుమని, ఒకవేళ ఎవరైన మిమ్ము అన్యాయము వైపు, చెడు లక్షణాల వైపు పిలిచినచో వారి పిలుపును తిరస్కరించుమని కూడ పవిత్ర ఖుర్ఆన్ ఆదేశిస్తుంది. మరల అన్నిసా అధ్యాయములోని 136వ సూక్తిలో ఈ విధముగా తెలుపడం జరిగింది. " ఒకవేళ మీకు మీ వ్యతిరేకముగానే లేదా మీ తల్లిదండ్రులకు వ్యతిరేకముగా లేదా మీ సమీప బంధువు మిత్రులకు వ్యతిరేకముగా సాక్ష్యమును ఇవ్వదలచి వచ్చినచో తప్పక ఇవ్వుము. తద్వారా నిజాయితి, న్యాయము రెండు కాపాడ బడుతాయి. శాంతి స్థాపనవైపు మన శ్రద్ధను మళ్ళించుటకు ఇస్లాం ప్రయత్నిస్తుంది. పూర్తి న్యాయబద్ధతకు మారు పేరే ఇస్లాం. ఇస్లాం ఎల్లప్పుడు నిజమైన సాక్ష్యమునివ్వాలని, ఇతరుల సంపదను మనం అసూయతో చూడకూడదని, అభివృద్ధి చెందిన దేశాలు తమ స్వప్రయోజనాలను విడిచి పెట్టి, అభివృద్ధి చెందుచున్న, పేద దేశాలకు సహాయ సహకారములు అందించాలని కూడ ఇస్లాం ధర్మము బోధిస్తుంది. ఒకవేళ వీటన్నింటిపై అమలు జరిపినచో నిజమైన శాంతి స్థాపన జరుగు తుందని భావించవచ్చును. "

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు దివి: 4 డిసెంబర్ 2012 మంగళ వారం రోజున, యురోపియన్ పార్లమెంట్‌లో ప్రసంగించారు. చట్ట అమలు ప్రకారంగా ఈ పార్లమెంట్ అన్నింటికన్న శక్తి వంతమైనదని కూడ పేర్కొంటారు.

ప్రసంగం: అహ్మదీయులమైన మేము ఒక జమాఅత్‌గా ఉన్నందున ప్రపంచ శ్రద్ధను శాంతి స్థాపన కోసం, హక్కుల పరిరక్షణ కోసం మళ్ళించడం కోసం క్రమం తప్పకుండా ప్రయత్నిస్తున్నాము. మా సామర్థ్యములు ఉన్నంత మేరకు మేము ప్రయత్నం చేస్తూనే ఉంటాము. అహ్మదియ్య ముస్లిం జమాఅత్ మార్గదర్శకుడిని అయినందున సమయం దొరికిన ప్రతి సారి ఇలాంటి అంశాలపై చర్చలు జరుపుతూ ఉంటాము. నేను ఎల్లప్పుడు శాంతి స్థాపన వైపు, సోధరభావంను నెలకొల్పుట వైపు అధిక శ్రద్ధను కనబర్చుతాను. నాలుకతో గాని, చేతులతో గాని ఇతరులకు ఎలాంటి హాని తలపెట్టనివారే స్వచ్ఛమైన ముసల్మానులని ఇస్లాం ప్రాథమిక బోధనలు చెప్పుచున్నాయి. ఈ అర్థంను ఇస్లాం స్థాపకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా తెల్పినారు. ఇలాంటి ప్రాథమిక, అందమైన బోధనలు విన్న తరువాత కూడ ఇస్లాంపై ఏమైన ఆరోపణలకు అవకాశం ఉందునా?. నిశ్చయముగా ఉండదు. క్రింది స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు ఒకవేళ మానవులందరు ఈ సువర్ణ అక్షరాలలో తెల్పబడిన ఆదేశాన్ని పాటించినచో ఎన్నడు కూడ ఈ మతపరమైన అల్లర్లు తలెత్తవు, ఎన్నడు కూడ రాజకీయ పరమైన సమస్యలు మనకు కనిపించవు. అంతేగాకా అత్యాశ, అధికారంపు వ్యామోహం ఎన్నడు మనస్సుకు తట్టదు. శాంతి స్థాపన కొరకు ఇస్లాం వద్ద మరొక సువర్ణ బోధన గలదు. అదేమనగా ఇతరుల హక్కులు హరించి వేయబడుచున్నచో మనం చూస్తూ మౌనంగా కూర్చొనకూడదు. ఏ విధముగానైతే మన హక్కును హరించినప్పుడు మౌనంగా ఉండలేమో అదే విధముగా ఇతరుల హక్కులు హరించి వేయబడుచున్నప్పుడు కూడ మౌనంగా కూర్చొనకూడదు. ఇతరులను శిక్షించవలసి వచ్చినచో వారు చేసిన తప్పుకు సరిపడునంతే శిక్షించవలెనని మరల ఇస్లాం బోధిస్తుంది. ఒకవేళ అతడిని క్షమించి వేసినచో అతనిలో మార్పు వస్తుందని గ్రహించినచో అతడిని క్షమించి వేయుటకు ప్రాధాన్యత నివ్వాలి. శిక్షించడానికి అసలు ఉద్దేశం వారిలో మార్పు రావడం, తనను తాను సంస్కరించుకోవడం. సుదీర్ఘ కాలం వరకు సమాజం ప్రశాంతముగా ఉండడం. కావున సరైన నిర్ణయాన్ని తీసుకోవాలి. ఎల్లప్పుడు ఖచ్చితమైన న్యాయబద్ధమైన ఆచరణలు ఆచరించాలని ఇస్లాం పదే పదే బోధిస్తుంది. ఏదేని విషయంలో నిర్ణయం తీసుకుంటున్నప్పుడు అనవసరంగా ఒక వర్గం వైపు మక్కువ చూపకూడదు. ఇస్లాం యొక్క మరొక అందమైన బోధన ఏమిటనగా, సమాజంలో శాంతి సామరస్యతలను నెల కొల్పుటకు ఒక మంచి సలహా ఏమినటగా, న్యాయముగా, ధర్మబద్ధముగా వ్యవహరించు విలువలపై కోపించుకోకూడదు. ఆ సమయంలో వచ్చిన కోపాన్ని అణిచివేసుకోవడం ఉత్తమం. స్వచ్ఛమైన ముసల్మానులందరు ఎల్లప్పుడు ఈ సిద్ధాంతాలను పాటించారని ఇస్లాం ప్రారంభపు చరిత్ర మనకు తెలియజేస్తుంది. ఎవరైతే ఈ విధానాలకు అనుగుణముగా నడుచుకోలేదో వారిపట్ల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అయిష్టతను ప్రదర్శించారని తెల్పుతుంది. ఇతరుల సంపద మరియు ఆధాయ మార్గాలను అసూయతో చూడకూడదని ఇస్లాం తెల్పుతుంది. ఇతరుల ధనంపై మనం ఈర్ష్య పడ కూడదు. ఎందుకనగా ఈ ఈర్ష్యకూడ మనశ్శాంతిని నాశనం చేసి వినాశనంకు కారకులను చేస్తుంది.

దివి: 4 నవంబర్ 2013న హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ న్యూజిలాండ్ పార్లమెంట్‌లో ప్రసంగించారు. గౌరవనీయులైన కవల్ జీత్ భక్షి పార్లమెంట్ సభ్యులు హుజూర్ అన్వర్ పార్లమెంట్‌కు చేరుకోగానే హుజూర్‌కు స్వాగతం పలికారు. హుజూర్ అన్వర్‌ను తమతో పాటు పార్లమెంట్ భవనంలోకి తీసుకెళ్ళారు. హుజూర్ అన్వర్ ప్రసంగం కొరకు పార్లమెంట్‌లోని అతి పెద్ద ప్రాంగణమైన క్రింది అంతస్థులో ఏర్పాటు చేశారు. హుజూర్ అన్వర్ తమ ప్రసంగంను ప్రారంభిస్తూ ఈ కాలంలో అత్యంత ప్రాముఖ్యమైన అంశం అనగా " ప్రపంచంలో శాంతి స్థాపన" పై నేను ప్రసంగించ దలచానని సభ్యులనుద్దేశించి తెల్పిరి. ఆ తరువాత హుజూర్ అన్వర్ ప్రపంచం ఎదుర్కొబోవుచున్న విపత్కర పరిస్థితులు , పరమాణు యుద్ధాల దుష్ప్రభావములను గూర్చి ప్రసంగిస్తూ ఇలా తెల్పిరి. " రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచములో శాంతిని, సామరస్యతలను నెలకొల్పుటకు, భవిష్యత్తులో యుద్ధాల నుండి దూరంగా ఉండుటకు అన్ని దేశాలు వారు కలసి ఒక సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది. దానిపేరే ప్రశ్చన్న దేశాల కూటమి. కాని అంతర్జాతీయ దేశాలు ఈ లక్ష్యసాధనలో పరాజీతులైనట్లు మనకు కనిపిస్తుంది. అంతేగాకా నేడు సంయుక్త దేశాల కూటమి కూడ తమ విలువలను, గౌరవాన్ని కోల్పోయినట్లు మనకు కనిపిస్తుంది. ఒకవేళ మనము న్యాయమును పాటించనిచో శాంతి స్థాపనకు ఎన్ని సంస్థలను ఏర్పాటు చేసినను అవి ఎలాంటి ప్రయోజనంను చేకూర్చలేవు. మన ప్రయత్నములన్ని విఫలమవుతూనే ఉంటాయి.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ దివి: 16 అక్టోబర్ 2016న కెనడియన్ పార్లమెంట్‌లో ప్రసంగం చేశారు. ఆ ప్రసంగంలో కూడ హుజూర్ అన్వర్ ఇస్లామీయ బోధనల అనుసారంగా ప్రపంచంలో శాంతిని ఎలా స్థాపించవచ్చునో వివరముగా తెల్పినారు. హుజూర్ గారి ప్రసంగం తరువాత పార్లమెంట్ సభ్యులు హుజూర్ గారిని సత్కరించారు.

చివరిగా అల్లాహ్ తాలా తో చేయు దుఆ ఏమిటనగా, ప్రపంచం అతి తొందరలో ఇస్లామీయా శాంతియుత బోధనల ఒడిలోకి చేరుగాకా!